ఆదివారం
సౌరభం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
కర్నూలు
: fb.com/vaartha Digital
Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
6-4-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 64 పేజీలు: 10+4 వెల: 8.00

యుఎస్‌లో 20వేల మంది
రెవెన్యూ ఉద్యోగుల కోత
మావోయిస్టులు జనజీవన
స్రవంతిలో కలవాలి: అమిత్‌షా
5లో

# బలమైన ఆర్థికశక్తిగా ఎపి



శనివారం ముప్పాళ్ల గ్రామంలో జరిగిన సభలో డ్వాక్రా మహిళలతో చంద్రబాబు

## 10నెలల్లోనే రాష్ట్రాన్ని గాడిలో పెట్టాం
## ఎస్సీల సంక్షేమం కోసం 27 పథకాలను అమలు చేశాం
## పి4తో పేదరికాన్ని తరిమికొడతాం
## ఎన్టీఆర్ జిల్లా ముప్పాళ్లలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో సిఎం చంద్రబాబు

**విజయవాడ.ఏప్రిల్5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాభివృద్ధికి ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలు చేస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. పేదరికమనే ఊసు రాని ఒక నిర్మాణాత్మక వ్యవస్థను స్థాపించాలనే లక్ష్యంతో ముందుకు అడుగులు వేస్తున్నామన్నారు. జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం పని చేస్తోందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్రాభివృద్ధికి ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలు చేస్తున్నామని తెలిపారు. ప్రతి అంశంలోను మన ప్రభుత్వం నూతనంగా ఆలోచిస్తోంది.మేధోమథనం చేస్తోంది,తరువాత కార్యచరణపెడతామన్నా విషయం గుర్తుంచుకోవాలి ఇవాళ్టి రోజుల్లో సెల్‌ఫోన్ అందరికీ అత్యవసర వస్తువుగా మారిందన్నారు. మహిళల కోసం డ్వాక్రా సంఘాలు తీసుకొచ్చామని గుర్తు చేశారు. మొట్టమొదట దీపం పథకం తీసుకొచ్చిన పార్టీ తెలుగుదేశమని చెప్పారు. ఎన్టీఆర్ జిల్లా ముప్పాళ్లలో ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. అంతకుముందు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి, చిత్రపటాలకు చంద్రబాబు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పీ4 కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలతో సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా ముప్పాళ్లలో వెంకట్రావమ్మ ఇంటికి ముఖ్యమంత్రి వెళ్లారు. వారి కుటుంబసభ్యుల వివరాలు తెలుసు కున్నారు. ఎస్సీ వర్గీకరణ జరగాలని 30 ఏళ్ల క్రితమే నిర్ణయించాం. అన్ని గ్రామాల్లో రోడ్లు బాగు చేశాం. ఇది మంచి మార్పు అని చంద్రబాబు తెలిపారు. వేదాద్రికంచల ఎత్తిపోతల పునరుద్ధరణ పనులకు రూ.15 కోట్లు ఇస్తామని చంద్రబాబు పేర్కొన్నారు. సుబాబుల్ పంటకు మద్దతుధర ఇచ్చే అంశం సమీక్షిస్తున్నామని చెప్పారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను లాభాల బాట పట్టిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా రైల్వే జోన్ సాధించామని గుర్తుచేశారు. పీ4 ద్వారా మరిన్ని మంచి కార్యక్ర మాలు చేపట్టనున్నట్లు చంద్రబాబు వెల్లడించారు. అమరావతి నిర్మాణం జరగాలి, పోలవరం కట్టాలి. సూపర్6 కూడా అమలు చేయాలి. కష్టమైనా ఇష్టంగా పనిచేస్తున్నా అన్ని పరిష్కరిస్తాం. ముప్పాళ్ళలో ఐదుగురు మార్గదర్శులు, 41 బంగారు కుటుంబాలు ఉన్నాయి. ఇంటికి కావాల్సిన అవసరాలు తీర్చే బాధ్యత నాదన్నారు. తలసరి ఆదాయం పెరగాలి 2047 నాటికి ప్రపంచంలోనే భారత్ అగ్రగామిగా ఉంటుంది. ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికీ తల్లికి వందనం అందజేస్తామని సీఎం చంద్రబాబు మాటిచ్చారు. జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో అట్టడుగు వర్గాల అభ్యు న్నతికి ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేస్తోంది. చిన్నతనంలోనే సమాజం లోని అసమానతలపై జగ్జీవన్ రామ్ పోరాడారు. ఆ రోజుల్లో పాఠశాలల్లో రెండు కుండల సిద్ధాంతం ఉంటే కుండలు బద్దలు కొట్టిన ధైర్యశాలి జగ్జీవన్ రామ్. దేశంలో తొలిసారిగా ఎన్టీఆర్ ఆధ్వర్యంలో జగ్గీవన్ రామ్ విగ్రహం హైదరాబాద్ లో ఏర్పాటు చేశాం. ఎస్సీలను ఆర్థికంగా పైకి తెచ్చాంఎస్సీల కోసం రూ. 8,400 కోట్లతో ఆర్థిక చేయూత పథకాలు తీసుకొచ్చాం. ఎన్టీఆర్ ప్రారం భించిన రెసిడెన్షియల్ స్కూళ్లలో ఎస్సీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నాం. 1997లో స్టడీ సెంటర్లు ఏర్పాటుచేశాం. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 190రెసిడెన్షియల్ స్కూళ్లలో లక్షా 18వేల మంది విద్యార్థులు ఉన్నారు. రెసిడెన్షియల్ హాస్టళ్లలో లక్షమంది ఉన్నారు. నూటికి నూరు శాతం ఎస్సీ, బీసీ పిల్లలను రెసిడెన్షియల్ స్కూళ్లలో చదివించే బాధ్యత తీసుకుంటాం.

**పీ4తో చరిత్ర తిరగరాస్తాం:** పేదరికం నిర్మూలనే లక్ష్యంగా పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. పీ4 విధానం ద్వారా సమాజంలో ఆర్థికంగా అగ్రస్థానంలో ఉన్న 10 శాతం మంది...అట్టడుగున ఉన్న 20 శాతం మందికి చేయూతను ఇవ్వడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల కుటుంబాలను ఎంపిక చేశాం. ఒకప్పుడు నేనిచ్చిన జన్మభూమి పిలుపుకు స్పందించి ప్రపంచంలోని తెలుగువారు కదిలివచ్చారు. గత పాలకులు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో భ్రష్టుపట్టించారు. రాష్ట్రాన్ని రాబందుల్లా దోచుకున్నారు. రూ.10 లక్షల కోట్ల అప్పులు మన నెత్తిపై వేశారు. ఎన్నో ఇబ్బందులు ఉన్నాయి. అయినప్పటికీ ప్రజాసేవే పమావధిగా ముందుకు వెళ్తున్నాను. నేను నిత్యం సమాజాన్ని అధ్యయనం చేస్తూ ఉంటాను. ఏదయినా 20, 30 ఏళ్ల ముందే >>2



# ప్రధాని మోడీకి మిత్రవిభూషణ్

## ఆదేశ అత్యున్నత పురస్కారం అందచేసిన అధ్యక్షుడు దిసనాయకే

**కొలంబో, ఏప్రిల్ 5:** శ్రీలంక అత్యున్నత పురస్కారం మిత్రవిభూషణ్ పురస్కారాన్ని ప్రధానిమోడీ అందుకున్నారు. బ్యాంకాక్‌లోజరిగిన బిమ్‌స్టెక్ సదస్సు నుంచి నేరుగా శ్రీలంక పర్యటనకు వెళ్లిన ప్రధానికి అక్కడి ఎయిర్‌పోర్టులోసాదర స్వాగతం లభించింది. ఆ దేశ అధ్యక్షుడు అనురకుమార దిస్స నాయక ఒక ప్రత్యేకకార్యక్రమంలోప్రధానిమోడీని అత్యున్నత పురస్కారంతో సత్కరించారు. ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతంచేయడంలో మోడీ కీలకపాత్రపోషించారని శ్రీలంకఅ ధ్యక్షుడు దిసనాయకే చెప్పారు. శ్రీలంకలో అత్యున్నత పౌరపురస్కారం అయిన మిత్రవిభూషణ్ అవార్డును 2008లో ప్రారంభించారు. ఆనాటి అధ్యక్షుడు మహీంద రాజపక్ష అవార్డును నెలకొల్పారు. గతంలోమాల్దీవుల అధ్యక్షుడు మౌమూన్ అబ్దుల్ గయూమ్, పాలస్తీనా అధినేత యాసర్ అరాఫత్‌లు ఈపురస్కారం అందుకున్నారు. లంక అధ్యక్షుడు దిసనాయకే తనకు మిత్రవిభూషణ్ అందచేయడం గౌరవంగా భావిస్తున్నామన్నారు. ఇది 140 కోట్లమంది భారతీయులకు కూడా గర్వకారణమన్నారు. కొలంబోలోని ప్రెసి డెన్షియల్ సెక్రటేరియట్‌లో జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును ప్రధానం >>2

# మరో మూడు రోజులు వర్షాలు

**విజయవాడ,ఏప్రిల్5,ప్రభాతవార్తప్రతినిధి:** దక్షిణ అండమాన్ పరిసర ప్రాంతాలలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ఈరోజు ఆగ్నేయ బంగాళాఖాతం పరిసర ప్రాంతాలలో ఉంది. సగటు సముద్ర మట్టానికి 3.1 కి.మీ ఎత్తులో విస్తరించి ఉంది. ఉత్తరదక్షిణ ద్రోణి ఉత్తర మధ్య మహారాష్ట్ర నుండి ఉత్తర తమిళనాడు వరకు అంతర్గత కర్ణాటక మీదుగా సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో ఉంది. ఆంధ్రప్రదేశ్, యానాంలో దిగువ ట్రోపో ఆవరణములో ఆగ్నేయ, నైరుతి గాలులు వీస్తున్నాయి. దీని వలన రాగల మూడు రోజులు తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 3040 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది . దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్, రాయలసీమల్లోను మూడు రోజులపాటు ఇదే పరిస్థితి ఉంటుంది.కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాంలో గరిష్ట ఉష్ణోగ్రతలు రాగాల నాలుగు రోజుల్లో క్రమంగా 2 నుండి 4 డిగ్రీల >>2

# పి4కి అనూహ్య స్పందన
# లిఫ్ట్ ఇరిగేషన్‌కు రూ.10 కోట్ల వితరణ

## కాకుమాను మండలంలో 5,315 ఎకరాల కోసం లిఫ్ట్ నిర్మాణానికి ముందుకు వచ్చిన దాత

**విజయవాడ, ఏప్రిల్5,ప్రభాతవార్తప్రతినిధి:** అట్టడుగున ఉన్న పేదల అభ్యున్నతికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తలపెట్టిన పీ4 కార్యక్రమానికి అనూహ్య స్పందన వస్తోంది. ముఖ్యమంత్రి పిలుపు మేరకు పేదలకు చేయూతను అందించేలా పీ4 కార్యక్రమంలో భాగస్వాములు అయ్యేందుకు సంపన్నవర్గాలు ముందుకొస్తున్నాయి. ఇప్పటికే పలువురు పారిశ్రామిక వేత్తలు మార్గదర్శకులుగా ఉండి బంగారు కుటుంబాలకు సాయంగా నిలుస్తున్నారు. ఈక్రమంలో ఏకంగా సొంత నిధులతో ఒక లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మించి ఇవ్వడానికి గుంటూరు జిల్లాలో ఒక పారిశ్రామిక వేత్త ముందుకు వచ్చారు. గుంటూరు జిల్లా కాకమాను మండలంలో రైతులు సాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొమ్మమూరు కెనాల్ ద్వారా నీటి సౌకర్యం ఉన్నా.. చివరి భూములకు నీరు అందడం లేదు. ఇక్కడ లిఫ్ట్ నిర్మిస్తే ఈ ప్రాంత రైతుల కష్టాలు తీరతాయి. దీంతో ఈ సమస్యను పరిష్కరించడానికి పి4పై సిఎం ఇచ్చిన పిలుపును అందుకుని ప్రసాద్ సీడ్స్ అధినేత ప్రసాద్ ముందుకు వచ్చారు. తమ సొంతూరులో రైతులు సాగునీటి ఎద్దడిని ఎదుర్కోవడం ప్రముఖ విత్తన తయారీ సంస్థ ప్రసాద్ సీడ్స్ యాజమాన్యాన్ని కదిలించింది. సమస్య పరిష్కారం కోసం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మించేందుకు ప్రభుత్వంతో భాగస్వాములు అవుతామని ఈ మేరకు ప్రసాద్ సీడ్స్ చైర్మన్ కారుమంచి ప్రసాద్ ముఖ్యమంత్రిని కలిసి వివరించారు. కొమ్మమూరు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం నిర్మాణానికి రూ.10 కోట్లు వితరణ ఇస్తామని చెప్పారు. తద్వారా తమ సొంతూరు కాకుమాను గ్రామంతో పాటు ఆ చుట్టుపక్కల గ్రామాల్లో సాగు నీటి సమస్య పరిష్కారం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రసాద్ వితరణ ఎంతోమందికి స్ఫూర్తి కారుమంచి ప్రసాద్ సూచించిన విధంగా కొమ్మమూరు ప్రాంతంలో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకు డీపీఆర్ సిద్ధం చేసి, త్వరగా అనుమతులు ఇవ్వాలని జలవనరుల శాఖ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. అధికారులు సమన్వయం చేసుకుంటూ ప్రసాద్ అందించే ఆర్థిక సాయం ద్వారా లిఫ్ట్ నిర్మాణం చేపట్టాలని సూచించారు. సొంత గ్రామంలో రైతులకు మేలు చేసేందుకు పెద్దమనసుతో ప్రసాద్ ముందుకు రావడాన్ని ముఖ్యమంత్రి అభినందించారు. తాను ఏ ఆలోచనతో అయితే పి4 విధానాన్ని ప్రకటించానో. దాన్ని అర్థం చేసుకుని వివిధ వర్గాల ప్రజలు ముందుకు >>2



లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణానికి రూ. 10 కోట్ల వితరణ ఇస్తామని సీఎం చంద్రబాబుకు అంగీకార పత్రం అందిస్తున్న ప్రసాద్ సీడ్స్ చైర్మన్ ప్రసాద్

# సిఐడి విచారణకు సీనియర్ అధికారి

**విజయవాడ ఏప్రిల్ 5 ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ ఎంపీ ప్రస్తుత శాసనసభ ఉపసభాపతి రఘురామకృష్ణరాజును వైకాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వహయాంలో సీఐడీ కార్యాలయంలో చిత్రహింసలకు గురి చేసిన కేసులో నాటి గుంటూరు జిల్లా ఉన్నతాదికారిగా పనిచేసిన సీనియర్ ఐఏఎస్ అధికారిని దర్యాప్తు అధికారులు విచారించనున్నారు. తాజాగా మౌఖిక సమాచారం ఇవ్వగా నోటీసు ఇస్తే వస్తానని ఆ అధికారి చెప్పినట్లు తెలిసింది. ఈ మేరకు దర్యాప్తు అధికారులు తాఖీదు పంపనున్నారు. తనపై కస్టోడియల్ టార్చర్ జరిగిందని రఘురామకృష్ణరాజు గతేడాది నగరంపాలెం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు దర్యాప్తు చేస్తున్న సంగతి తెలిసిందే. ఆ కేసులో నాటి గుంటూరు జిల్లా ఉన్నతాధికారిని విచారించాలని గతంలో ఆయన మీడియా ముఖంగా కోరారు. నా అరెస్టు కన్నా ముందే ఆ ఉన్నతాదికారి గుండె వైద్యులను సిద్ధంగా ఉంచాలంటూ అప్పటి జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతికి సమాచారమిచ్చారు. ఆయన ఎవరి రిఫరెన్స్ మేరకు అలా చేశారో పిలిచి >>2

# మహిళా పారిశ్రామికవేత్తల అభివృద్ధే లక్ష్యం

## రానున్న మూడేళ్లలో లక్షమందికిపైగా అభివృద్ధి
## వర్క్‌షాపును ప్రారంభించిన మంత్రి నారాయణ



శనివారం విజయవాడలో మెప్మా వెబ్‌సైట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి నారాయణ, తదితరులు

**విజయవాడ,ఏప్రిల్5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఈ ఆర్థిక సంవత్స రంలో 30వేల మందికి పైగా మహిళా పారిశ్రామికవేత్తలను అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామాత్యులు పొంగూరు నారాయణ అన్నారు.రానున్న మూడేళ్లలో లక్ష మందికి పైగా మహిళా పారిశ్రామికవేత్తలను అభివృద్ధి చేస్తామన్నారు. విజయవాడ లోని ఓ ప్రైవేటు కన్వేన్షన్ లో మహిళా వ్యాపారాభివృద్ధి కార్యాచరణ ప్రణాళికపై ఒక రోజు వర్క్ షాపును మంత్రి నారాయణ శనివారం ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని పుంష్కరించుకుని బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ ముందుగా వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఏర్పాటు చేసుకున్న అన్ని కార్యక్రమాల్లో వంద శాతం ప్రగతి సాధించినందుకు సిబ్బందికి మంత్రి అభినందనలు తెలిపారు. ఈ ఏడాది మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో ఒక్క రోజులో అత్యధిక ఎస్ హెచ్ జీ ఉత్ప త్తులు ఆన్లైన్ ద్వారా అమ్మి గిన్నిస్ రికార్డు, మూడు వరల్డ్ రికార్డు యూనియన్ ద్వారా ప్రపంచ రికార్డులు సాధించినందుకు ప్రతి ఒక్కరికీ మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. కేవలం మూడు నెలల్లోనే ఎస్ హెచ్ జీ ప్రొఫైలింగ్‌ను పూర్తిచేసి పట్టణాల్లోని సంఘాల సమగ్ర సమాచారం ఆన్లైన్ చేయడం అభినందనీయమన్నారు. ఈ ఏడాది కనీసం 80వేల సంఘాలకు రూ. 8వేల కోట్ల రుణాలను బ్యాంకు లింకేజీ ద్వారా పట్టణ పేద కుటుంబాలకు అందించాలని మెప్మా సిబ్బందికి మంత్రి పొంగూరు నారాయణ ఆదేశించారు. అలాగే కేంద్ర ప్రభుత్వ ప్రాయో జిత పథకాల ద్వారా లక్ష మందికి లబ్ధినందించాలన్నారు. స్వయం సహాయక సంఘ మహిళల 20వేల ఉత్పత్తులను ఈకామర్స్‌లో అన్బోర్డ్ చేసి ఈ ఏడాది రూ. 10వేల కోట్ల విలువైన విక్రయాలు జరపాలని లక్ష్యాన్ని నిర్దేశి స్తున్నట్లు పేర్కొన్నారు. మెప్మాలో ఖాళీలను త్వరలో పూర్తి చేస్తామన్నారు. మెప్మా సిబ్బందికి ముఖ్యమంత్రి హెచ్‌ఆర్ పాలసీని ఇచ్చారన్నారు. >>2

# కృష్ణా కరకట్ట రోడ్డు నాలుగు వరసలుగా అభివృద్ధి

## - సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఏప్రిల్5,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా కరకట్ట రోడ్డును నాలుగు వరసలుగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రకాశం బ్యారేజీ దిగువన కొండవీడు వాగు నుంచి రాయపూడి వరకు ఈ రహదారి విస్తరణకు అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీఎల్) ప్రతిపాదనకు ఆయన మొగ్గ చూపడంతో ఈ ప్రాజెక్టుపై పూర్తి స్పష్టత వచ్చింది. కృష్ణానది వరదను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో కరకట్ట రోడ్డు దుర్భేద్యంగా ఉండేలా ఇరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మించాలన్న ప్రతిపాదనకు కూడా సీఎం అంగీకారం తెలిపారు. దీనికి సంబంధించి మున్సిపల్ మంత్రి నారాయణ, జలవనరులశాఖ ఉన్నతాధికారులు చర్చించి,తుది నిర్ణయం తీసుకోవాలని >>2



# అట్టడుగు వర్గాల అభివృద్ధే ఎన్డీయే లక్ష్యం

## రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు, ఎంపి పురందేశ్వరి

**విజయవాడ, ఏప్రిల్ 5 ప్రభాతవార్త ప్రతినిధి:** బాబు జగ్జీవన్ రామ్ చూపిన మార్గంలో అట్టడుగు వర్గాలను వృద్ధిలోకి తెచ్చేలా ఎన్డీయే ప్రభుత్వం పని చేస్తోందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు ఎంపీ పురందేశ్వరి అన్నారు,.రాష్ట్రవ్యాప్తంగా స్వాతంత్ర్య సమరయోధుడు భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రముఖులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గొప్ప రాజకీయవేత్తగా సామాజిక సమానత్వం కోసం జీవిత కాలం పోరాడారని పలువురు నాయకులు కొనియాడారు. అనేక పదవులను చేపట్టి తనదైన ముద్రను వేశారని వెల్లడించారు. జగ్జీవన్ రామ్ జీవిత పర్యంతరం బడుగు వర్గాల అభ్యున్నతికై కృషి చేశారని పేర్కొన్నారు. వారిని పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రధాని మోదీ అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. ట్రిపుల్ తలాక్, ఆర్టికల్ 370 , పౌరసత్వం బిల్లు లాంటివి చేసిందని గుర్తు చేశారు. వక్ఫ్ సవరణ బిల్లు త్వరలో చట్టమవుతుందని పేర్కొన్నారు. విజయవాడ బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పురందేశ్వరి పాల్గొని మాట్లాడారు. అంతకుముందు పురందేశ్వరి జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అట్టడుగు వర్గాల కోసం ఆయన చేసిన కృషిని కొనియాడారు. అప్రజాస్వామికంగా వక్ఫ్ సవరణ బిల్లు తెచ్చారని సోనియా గాంధీ అన్నారని పురందేశ్వరి విమర్శించారు. సోనియా ఆ సమయంలో రాజ్యసభలో ఉన్నారో లేదో తెలియదని రాహుల్, ప్రియాంక కూడా కనిపించలేదన్నారు. వక్ఫ్ బిల్లు ఏప్రిల్ 3న లోక్‌సభలో, 4న రాజ్యసభలో పాస్ అయిందని చెప్పారు. అల్లా మీద విశ్వాసంతో ధార్మిక కార్యక్రమాలకు భూమిని ఇస్తే అది వక్ఫ్ అవుతుందని పురందేశ్వరి అన్నారు. వక్ఫ్ బోర్డులో మాత్రమే సవరణ చేసారని, మతపరమైన అంశంలో కేంద్రం ఏమీ చెప్పలేదని అన్నారు. ముస్లింల మతపరమైన స్వేచ్ఛలో తలదూర్చలేదని స్పష్టం చేశారు. >>2



శనివారం ఛత్తీస్‌గఢ్‌దంతెవాడలో బస్తర్‌పాండుమ్ సాంస్కృతికవేడుకల్లో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను సత్కరిస్తున్న ముఖ్యమంత్రి విష్ణుదేవ్‌సాయి

# బలమైన ఆర్థిక శక్తిగా ఏపి

>> ఆలోచిస్తాను. నా మాటలు ఆచరణలో పెట్టిన వారు బాగుపడ్డారు. నాటి ప్రధాని పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణలు తీసుకొస్తే నేను రెండో తరం సంస్కరణలకు శ్రీకారం చుట్టాను. ప్రధాని మోదీ సమర్థ నాయకత్వంలో 2047 నాటికి ప్రపంచంలో భారతదేశం అగ్రస్థానంలో ఉంటుంది. అమెరికా వంటి దేశాల్లో అక్కడి వారికంటే మన భారతీయులదే అత్యధిక తలసరి ఆదాయం నమోదవుతోంది. స్వర్ణాంధ్ర విజన్‌లో బలమైన ఆర్థిక వ్యవస్థగా ఏపీని ఆవిష్కరించాలనేది ఎన్డీఏ ప్రభుత్వ సంకల్పంగా పెట్టుకున్నాం. 2047 నాటికి రూ.54.60 లక్షల తల సరి ఆదాయం లక్ష్యంగా పెట్టుకున్నాం. తలసరి ఆదాయం 2023-24 మధ్య రూ.2.66 లక్షల కాగా 2024-25 మధ్య రూ.2.98 లక్షలకు పెరిగింది.

**సంక్షేమ వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులతో ముచ్చటించిన సీఎం చంద్రబాబు:** ఎన్టీఆర్ జిల్లా, నందిగామ నియోజకవర్గం, ముప్పాళ్లలోని బాలికల గురుకుల సంక్షేమ వసతి గృహాన్ని, పాఠశాలను



తానుపెట్టిన కాఫీని అందరికి అందిస్తున్న సీఎం చంద్రబాబు

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సందర్శించారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమంలో పాల్గొనడానికి ముప్పాళ్ల వెళ్లిన సీఎం చంద్రబాబు గురుకుల పాఠశాలకు వెళ్లారు. ఈ సందర్భంగా అక్కడి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. పాఠశాల అంతా కలియదిరిగారు. వంటశాల, భోజనశాలలో పరిశుభ్రతను పరిశీలించారు. కోడిగుడ్లు, బియ్యం, కూరగాయలు, సరుకుల నాణ్యతను పరిశీలించారు. భోజనం రుచిగా, నాణ్యతతో అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి సీఎం తెలుసుకున్నారు. ప్రభుత్వ నిర్దేశించిన మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం అందిస్తున్నారా అని అడిగారు. అనంతరం డార్మెటరీని పరిశీలించారు. చంద్రబాబుతో పాటు ఈ పర్యటనలో హోంమంత్రి అనిత, ఎంపీ కేశినేని చిన్ని ,నియోజకవర్గ ఎంఎల్ఏ తంగిరాల సౌమ్య పాల్గొన్నారు.నందిగామ నియోజకవర్గంలో అభివృద్ధే కీలకంగా పనిచేస్తున్న ఎంఎల్ఏ తంగిరాల సౌమ్యను సీఎం ప్రశంసించారు.ఈ కార్యక్రమానికి ముందు చంద్రబాబు అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.డ్వాక్రా స్టాల్స్ ను పరిశీలించారు. మంత్రులు కొల్లురవీంద్ర , సత్యకుమార్ యాదవ్, ప్రభుత్వవిప్ తం గిరాల సౌమ్య ఎంపీ కేశినేని శివనాథ్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# లిఫ్ట్ ఇరిగేషన్‌కు రూ.10 కోట్ల వితరణ

>>రావడం తనకు ఎంతో సంతృప్తిని ఇస్తోందని సీఎం అభిప్రాయ పడ్డారు. 4 దశాబ్దాలు గా సీడ్స్ బిజినెస్ గుంటూరుజిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం కాకు మాను గ్రామానికి చెందిన కారుమంచి ప్రసాద్ 4 దశాబ్దాలుగా విత్తన వ్యాపారంలో ఉన్నారు. 1995 నుంచి ఆ ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన సహాయం చేస్తూ వస్తున్నారు. పెదనందిపాడు లిఫ్ట్ స్కీంను పూర్తి చేయడానికి 1995లో ఆయన ఆర్థిక సాయం అందించారు. **కొమ్మమూరు లిఫ్ట్ ఇలా** 43 కి.మీ పొడ వున్న కొమ్మమూరు కాలువలో చివరి 10కి.మీ. మేర భూములకు ఎన్నాళ్లగానో సాగునీరు సరిగ్గా అందడం లేదు. ఈ సమస్య పరిష్కారానికి కాకమాను దగ్గర కొమ్మమూరు కాలువపై లిఫ్ట్ ను నిర్మించాల్సి ఉంది. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు సాకారమైతే కాక మాను, బీకే పాలెం, అప్పాపురం, గరికపాడు, కొండపాతూరు గ్రామాల్లోని సుమారు 5,315 ఎకరాలకు పుష్కళంగా నీరు అందు తుంది. అలాగే కాకమాను మండలంలో ప్రజలకు తాగునీటి సమస్య తీరుతుంది. లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నుంచి 10 కి.మీ. పొడవునా చివరి ఆయకట్టు వరకు 100 క్యూసెక్కుల నీరు ప్రవహించేలా 100 అడుగుల వెడల్పుతో కాలువ అభివృద్ధి చేయాల్సి ఉంటుంది. వ్యక్తిగతంగా ఈ ప్రాజెక్టుకు సాయం చేసేందుకు ప్రసాద్ ముందుకు రావడంతో ప్రభుత్వం కూడా అవసరమైన నిధులు వెచ్చించి పనులు పూర్తి చేయనుంది.

# మహిళా పారిశ్రామికవేత్తల అభివృద్ధే లక్ష్యం

>> ఇప్పుడు మెప్మా సిబ్బందికి హెచ్ఆర్ఎంఎస్ ను రూపొందిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని అన్ని పురపాలక సంఘాలలో సుయోగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి సింగల్ విండో సిస్టం ద్వారా కేంద్ర, రాష్ట్ర పథకాలు పట్టణ పేదలకు అందించాలన్నారు. మెప్మాలో అన్ని విభాగాలలో డిజిటల్ ఇనిషియేటివ్ ల ద్వారా పారదర్శకత పెంచుటకు అధికారులు, సిబ్బంది కృషి చేయాలన్నారు. మెప్మా లో ఈకామర్స్ పాలసీని రూపొందించి తద్వారా మన ఉత్పత్తులను దేశ, ప్రపంచ వ్యాప్తంగా విస్తృత మార్కెట్ కల్పించాలన్నారు. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి చెప్పిన విధంగా విజన్2047 లో పేదరిక నిర్మూలన ఒక అంశమని, అలాగే ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త ఉండేలన్నదే లక్ష్యమని మెప్మా సిబ్బంది తమ వంతు పాత్ర పోషించాలన్నారు. ఒక ఏడాదిలో 30వేల మంది మహిళా పారిశ్రామికవేత్తలు అభివృద్ధి చేయడం మన లక్ష్యమని, అయితే అదనంగా మరో 20వేల మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయాలన్న లక్ష్యంగా ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. మహిళా పారిశ్రామికవేత్తల వార్షిక టర్నోవర్ రూ. కోటి కి పైగా ఉండాలా వారిని ప్రోత్సహించాలని, అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. అసంఘటిత కార్మికులను ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ డిజిటల్ లిట్రసీ, ఫైనాన్షియల్ లిట్రసీ పై అవగాహన పెంచుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.అనంతరం స్వయం సహాయక సంఘ మహిళల కోసం మెప్మా అధికారిక వెబ్ సైట్, మహిళా కాశం యాప్, పట్టణ నిరాశ్రయుల వసతి గృహం కోసం నివాసం యాప్, సంఘాలలోని సదుపాయం కోసం మెప్మా లోన్ ఛార్జ్ క్రియేషన్ మెకానిజం, మెప్మా సిబ్బంది కొరకు హెచ్ఆర్ఎంఎస్ డాష్ బోర్డ్ ను మంత్రి నారాయణ ప్రారంభించారు. అలాగే అసంఘటిత కార్మికుల కోసం ఏర్పాటు చేసిన ఈశ్రమ్ పథకంతో అనుసంధానం చేస్తూ వారికి ఆర్థిక భద్రత కల్పించేందుకు గాను మెప్మా, కార్మిక శాఖ మధ్య అవగాహన ఒప్పందం(ఎంఓయూ) చేసుకున్నారు. ఎస్సీ లబ్ధిదారులకు మార్చి 2025, బ్యాంకు లింకేజీ రుణం రూ. 143.55 కోట్లు, పీఎం స్వానిధి రుణం రూ. 2.21 కోట్లు చెక్ లను మంత్రి నారాయణ చేతుల మీదుగాఅందచేశారు. అత్యుత్తమ ప్రతిభ కలిగిన ఎస్సీ మహిళా వ్యాపారవేత్తలకు ప్రశంసా పత్రాలు, ఎక్స్ లెన్స్ సర్టిఫికెట్లను అందచేశారు కార్యక్రమంలో కార్మిక శాఖ ప్రభుత్వ కార్యదర్శి ఎం.వి. శేషగిరి బాబు, మెప్మా మిషన్ డైరక్టర్ ఎన్. తేజ్ భరత్, ఏడీ ఐ. మాధవి, ఉన్నతాధికారులు, ప్రాజెక్ట్ డైరక్టర్లు, స్వయంసహాయక మహిళలు, స్టేట్‌మిషన్ మేనేజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అట్టడుగు వర్గాల అభివృద్ధే ఎన్డీయే లక్ష్యం

>> 2013 లో ఎన్నికలకు కొన్ని నెలల ముందువక్ఫ్ బోర్డును సవరణ చేసారన్నారు. మైనారిటీలలోనే విభజన తీసుకొచ్చేలా 2013 లో యూపీఏ ప్రభుత్వం చేసిందని అన్నారు. 9.5 లక్షల ఎకరాల భూమి వక్ఫ్ కలిగి ఉందని, రైల్వే డిఫెన్స్ తరువాత అంత ఎక్కువ భూమి కలిగి ఉన్నది వక్ఫ్ మాత్రమేనని తెలిపారు. వక్ఫ్ బోర్డు వద్ద ఉన్న భూములు సరిగా వినియోగించితే మైనారిటీల ఇబ్బందులు దూరం చేసే అవకాశం ఉందని అన్నారు. వక్ఫ్ బోర్డులో మహిళలకు ప్రాతినిధ్యం కల్పించారన్నారు. ఆర్టికల్ 14ను అనుసరించే సవరణలు చేశారని పురందేశ్వరి వెల్లడించారు. దేశవ్యాప్తంగా అన్ని వర్గాల అభిప్రాయ సేకరణ చేయాలని జాయింట్ పార్లమెంటరీ కమిటీకి రిఫర్ చేశాం. 92 లక్షలకుపైగా పిటిషన్స్ జాయింట్ పార్లమెంటరీ కమిటీకి వచ్చాయి. 25 రాష్ట్రాల నుంచి వక్ఫ్ బోర్డులు వారి రిప్రజెంటేషన్ ఇచ్చారు. 1.25 కోట్ల మందికి పైగా అభిప్రాయాలు తీసుకున్నాం. వక్ఫ్ బోర్డులో మాత్రమే సవరణ చేశారు. ముస్లింల మతపరమైన స్వేచ్ఛలో తలదూర్చలేదు. రైల్వే డిఫెన్స్ తర్వాత వక్ఫ్‌కే ఎక్కువ భూమి ఉంది. వక్ఫ్ బోర్డులో మహిళలకు ప్రాతినిధ్యం కల్పించారు. ఆర్టికల్ 14ను అనుసరించే సవరణలు చేశారు.

# మరో మూడు రోజులు వర్షాలు

>> సెంటీగ్రేడ్ పెరిగే అవకాశముంది. రాయలసీమలో రాగల రెండు రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలలో గణనీయమైన మార్పు లేదు. తదుపరి రోజుల్లో స్వల్పంగా పెరిగే అవకాశముంది. ఆగ్నేయ బంగాళాఖాతం పరిసర ప్రాంతాలలో సగటు సముద్ర మట్టానికి 3.1 కి.మీ ఎత్తులో విస్తరించి ఉన్న ఉపరితల ఆవర్తనం.ఉత్తర మధ్య మహారాష్ట్ర నుండి ఉత్తర తమిళనాడు వరకు అంతర్గత కర్ణాటక మీదుగా సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో ఉన్న ఉత్తరదక్షిణ ద్రోణి వీటి ప్రభావంతో ఈరోజు రాష్ట్రంలో కొన్ని చోట్ల తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం.రేపు ,ఎల్లుండి రాష్ట్రంలో తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతొ కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశం.గంటకు 30-40 కి.మీ. వేగం తో గాలులు వీచే అవకాశం ఉంది,

# సిఐడి విచారణకు సీనియర్ అధికారి

>> విచారించాలి. ఒకవేళ నాకు ఆరోగ్యం బాగోలేకపోతే కేసు దర్యాప్తు అధికారి వైద్యులను అందుబాటులో ఉంచాలని కోరడం సహజం. ఏ మాత్రం సంబంధం లేని ఆ ఉన్నతాదికారి జీజీహెచ్ సూపరింటెండెంట్‌ను కోరడం చూస్తే నాపై అప్పట్లో జరిగింది కుట్ర కాక ఏమనాలి అని ఆయన ప్రశ్నించారు. మరోవైపు పూర్వపు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతిని ఈ నెల 7,8 తేదీల్లో విచారించేందుకు దర్యాప్తు అధికారులు నోటీసులిచ్చారు. ఇదే కేసులో విచారణకు రావాలంటూ ఐపీఎస్ సునీల్‌నాయక్‌ను నోటీసులు పంపగా ఆయన ఎప్పటికప్పుడు ఏదో కారణం చెప్పి తప్పించుకుంటున్నారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో డిప్యుటేషన్‌పై వచ్చి సీఐడీ డీఐజీగా పనిచేసిన ఆయన్ను విచారణకు హాజరయ్యేలా ఆదేశించాలని బిహార్ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని భావిస్తున్నారు.

# నాలుగు వరసలుగా అభివృద్ధి

>> సూచించారు. దీంతో రెండురోజుల్లో మంత్రి, అధికారులు భేటీ కాబోతున్నారు. ఈ ప్రాజెక్టుకు వారం రోజుల్లో టెండర్లు పిలిచేందుకు సన్నాహకాలు జరుగుతున్నాయి. సీఎంతో చర్చించి అనుమతులు తీసుకున్న మేరకు కరకట్ట రహదారి పొడవు 7కి.మీ సెంట్రల్ డివైడర్‌తో నాలుగు వరసల విధానంలో ఉంటుంది. ముందుగా రిటెయినింగ్ వాల్ నిర్మాణం పూర్తయిన తర్వాత ఎర్త్‌వర్క్, వెట్‌మిక్స్, హాట్ మిక్స్ వంటి పనులు చేపట్టి బీటీ లేయర్ వేస్తారు. సెంట్రల్ మీడియం, సెంట్రల్ లైటింగ్‌తో ఫినిషింగ్ టచ్ ఇస్తారు. ఈ ప్రాజెక్టునిర్మాణానికి రూ.1,200 కోట్లు వ్యయం అవుతుందని ఏడీసీ అధికారులు అంచనా వేశారు.

# ఉద్యోగుల కోసం రియల్ టైమ్ డ్యాష్ బోర్డు

**విజయవాడ,ఏప్రిల్5,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ ఉద్యోగులు సమర్థంగా సేవలందించేలా కార్యాచరణ చేపట్టనుంది. దీనికోసం ఉద్యోగుల పనితీరు సూచించేలా రియల్ టైమ్ డ్యాష్ బోర్డును ఏర్పాటు చేసేందుకు ఆలోచన చేస్తోంది. ఈ డ్యాష్ బోర్డులో ఉద్యోగుల హాజరు వివరాలతో పాటు దస్త్రాలు వెళ్లిన సంఖ్య, వాటి క్లియరెన్సుకు తీసుకున్న సమయం, పనితీరుకు సంబంధించిన అంశాలు తెలిసేలా వివరాలను డిస్‌ప్లే చేయాలని భావిస్తున్నారు.తద్వారా ఉద్యోగుల పనితీరును ఎప్పటికప్పుడు రియల్ టైమ్ లోనే నిశితంగా పరిశీలించేందుకు అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. ఈ డ్యాష్ బోర్డు ద్వారా రోజువారీగా ఉద్యోగులు విధులకు హాజరయ్యే వివరాలతో పాటు దస్త్రాలు వెళ్లిన సంఖ్య, వాటిని క్లియరెన్సు చేసేందుకు తీసుకున్న సమయం లాంటి అంశాలను కూడా నమోదు చేయాలని భావిస్తున్నారు. ఉద్యోగుల పనితీరును రియల్ టైమ్ లోనే వారివారి విభాగాధిపతులు పరిశీలించి ఆదేశాలిచ్చే విధంగా ఈ కార్యాచరణ ప్రణాళిక చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. వాస్తవానికి ప్రభుత్వంపై ప్రజల్లో సంతృప్తి స్థాయి పెంచేందుకు ఈ సరికొత్త విధానం అమలు చేయాలన్నది ఆలోచన. ఉద్యోగులకూ కొన్ని బెంచ్ మార్క్లు: ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు సాంకేతికను పెద్ద ఎత్తున వినియోగించాలని నిర్ణయించిన ప్రభుత్వం ఇప్పటికే వాట్సప్ గవర్నెన్స్ అంటూ సంస్కరణలు తెచ్చింది. వీటితో పాటు పౌరసేవలను సులభతరంగా ప్రజలకు అందాలన్న లక్ష్యంతో అటు ఉద్యోగులకూ కొన్ని బెంచ్ మార్క్లు పెట్టాలని భావిస్తున్నారు. తద్వారా వేగంగా పౌరసేవలు అందటంతో పాటు సులువుగా వారికి అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుందని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. దీనికోసం ఉద్యోగుల పనితీరును సూచించేలా ఓ రియల్ టైమ్ డ్యాష్ బోర్డును ప్రభుత్వం రూపొందించాలని ఆలోచన చేస్తోంది.

తద్వారా ఉద్యోగుల పనితీరును ఎప్పటికప్పుడు రియల్ టైమ్ లోనే నిశితంగా పరిశీలించేందుకు అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. ఈ డ్యాష్ బోర్డు ద్వారా రోజువారీగా ఉద్యోగులు విధులకు హాజరయ్యే వివరాలతో పాటు దస్త్రాలు వెళ్లిన సంఖ్య, వాటిని క్లియరెన్సు చేసేందుకు తీసుకున్న సమయం లాంటి అంశాలను కూడా నమోదు చేయాలని భావిస్తున్నారు. ఉద్యోగుల పనితీరును రియల్ టైమ్‌లోనే వారివారి విభాగాధిపతులు పరిశీలించి ఆదేశాలిచ్చే విధంగా ఈ కార్యాచరణ ప్రణాళిక చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. వాస్తవానికి ప్రభుత్వంపై ప్రజల్లో సంతృప్తి స్థాయి పెంచేందుకు ఈ సరికొత్త విధానం అమలు చేయాలన్నది ఆలోచన. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు ఉద్యోగుల పని సామర్థంపైనా నిశితంగా దృష్టి సారించింది.. దీనికితోడు ఉద్యోగుల్లో జవాబుదారీ తనం పెంచేందుకు కూడా ఈ రియల్ టైమ్ డ్యాష్ బోర్డు ఉపకరించనుంది. పౌరసేవలను సులభతరం చేస్తూ సాంకేతికతను జోడించిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు ఉద్యోగుల పని సామర్థంపైనా నిశితంగా దృష్టి సారించింది. ప్రభుత్వ ఉద్యోగులు సమర్థంగా సేవలందించేలా కార్యాచరణ చేపట్టనుంది. దీనికోసం ఉద్యోగుల పనితీరు సూచించేలా రియల్ టైమ్ డ్యాష్ బోర్డును ఏర్పాటు చేసేందుకు ఆలోచన చేస్తోంది. ఈ డ్యాష్ బోర్డులో ఉద్యోగుల హాజరు వివరాలతో పాటు దస్త్రాలు వెళ్లిన సంఖ్య, వాటి క్లియరెన్సుకు తీసుకున్న సమయం, పనితీరుకు సంబంధించిన అంశాలు తెలిసేలా వివరాలను డిస్‌ప్లే చేయాలని భావిస్తున్నారు. దీనికితోడు ఉద్యోగుల్లో జవాబుదారీ తనం పెంచేందుకు కూడా ఈ రియల్ టైమ్ డ్యాష్ బోర్డు ఉపకరించనున్నది. ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు సాంకేతికను పెద్ద ఎత్తున వినియోగించాలని నిర్ణయించిన ప్రభుత్వం ఇప్పటికే వాట్సప్ గవర్నెన్స్ అంటూ సంస్కరణలు తెచ్చింది. వీటితో పాటు పౌరసేవలను సులభతరంగా ప్రజలకు అందాలన్న లక్ష్యంతో అటు ఉద్యోగులకూ కొన్ని బెంచ్ మార్క్లు పెట్టాలని భావిస్తున్నారు. తద్వారా వేగంగా పౌరసేవలు అందటంతో పాటు సులువుగా వారికి అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుందని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. దీనికోసం ఉద్యోగుల పనితీరును సూచించేలా ఓ రియల్ టైమ్ డ్యాష్ బోర్డును ప్రభుత్వం రూపొందించాలని ఆలోచన చేస్తోంది. పాలనకు అత్యంత కీలకమైన రాష్ట్ర సచివాలయంలో ఉద్యోగులకు సంబంధించిన వివరాలను సాధారణ పరిపాలన శాఖ ప్రస్తుతం నమోదు చేస్తోంది. అయితే ఇందులో ఉద్యోగుల హాజరు వివరాలు వరకూ మాత్రమే డ్యాష్ బోర్డులో నమోదు అవుతున్నాయి. ఇక నుంచి వారి వద్దకు వెళ్లిన ఇఫైళ్లు, ఇతర వివరాలను కూడా నమోదు చేయనున్నారు. హెచ్ఓడీ కార్యాలయాలు, జిల్లా కలెక్టరేట్లు, వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ తరహా వ్యవస్థను రూపకల్పన చేసేలా రియల్ టైమ్ డ్యాష్ బోర్డును సిద్ధం చేస్తున్నారు. రియల్ టైమ్‌లోనే ఉద్యోగుల పనితీరును బేరీజు వేసి నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠినంగా వ్యవహరించాలనేది ప్రభుత్వ ఆలోచన. ప్రత్యేకించి ఉద్యోగుల్లో జవాబుదారీ తనం పెంచేందుకు వీలుగా ఈ డ్యాష్ బోర్డు ఉపకరిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

# కచ్చతీవులో పట్టుకున్న తమిళజాలర్లను విడిచిపెట్టాలి

## శ్రీలంక అధ్యక్షుడికి ప్రధాని మోడీ విజ్ఞప్తి

**కొలంబో, ఏప్రిల్ 5:** శ్రీలంక పర్యటనలో ఉన్న ప్రధానిమోడీ తమిళ జాలర్ల సమస్యను లేవనెత్తారు. ద్వైపాక్షిక చర్చల్లోభాగంగా అధ్యక్షుడు అనురకుమార దిస్సనాయకే వద్ద ఈ అంశాన్ని ప్రస్తావించారు. తమిళజాలర్లను వెంటనే విడుదలచేయాలని వారి పడవలను విడిచిపెట్టాలనికోరారు. రెండుదేశాలమధ్య ఎన్నో ఏళ్లుగా ఈ అంశం నలుగుతోంది. దానికి పరిష్కారం చూపేదిశగా తాజా పర్యటనలో చర్చలుజరిగాయి. మత్స్యకారుల సమస్యలకు పరిష్కారంచూపే బాధ్యత కేంద్ర ప్రభుత్వానికే ఉందని ఇప్పటికే తమిళనాడుప్రభుత్వం పలుసార్లు వెల్లడించింది. మోడీ శ్రీలంక పర్యటన నేపథ్యంలో ఇటీవల దీనిపై అభ్యర్థనలుచేసిన సంగతి తెలిసిందే. కచ్చతీవు వద్ద రాష్ట్ర జాలర్లు చేపలు పట్టేందుకు అను మతించేలా చర్యలు తీసుకోవాలని తమిళనాడు సీఎం స్టాలిన్ తెలిపారు. తమ రాష్ట్ర మత్స్యకారులను భారతీయ జాలర్లుగా కేంద్రంచూడాలన్నారు. కచనచతీవులో చేపలు పట్టడానికి వీలుగా శ్రీలంకతో కొత్త ఒప్పందం అవసరమని అన్నారు. 2010 తర్వాత శ్రీలంక భారత్‌మధ్య జాలర్ల అంశంపై చర్చలు లేవన్నారు. ఈక్రమంలోనే తాజాగామోడీ దీనిపై అభ్యర్థించడం జరిగింది. ప్రధానిమోడీకి శ్రీలంక ప్రభుత్వం అత్యున్నత పురస్కారాన్ని ప్రధానంచేసింది. ద్వీపదేశ అధ్యక్షుడు అనురకకుమార దిసనాయకే శ్రీలంక మిత్రవిభూషణ పురాస్కరం అందచేసారు. మూడురోజులపర్యటనలోభాగంగాప్రధాని ఆదేశంలో పర్యటిస్తున్నారు. థాయిలాండ్‌లో బిమ్‌స్టెక్ సదస్సు ఉ ముగిసిన అనంతరం ప్రధానిమోడీ నేరుగా అక్కడకు చేరుకున్నారు. బండారునాయకే అంతర్జాతీయ ఎయిర్‌పోర్టులో దిగిన ఆయనను లంక ప్రభుత్వం ఘనంగా స్వాగతించింది. శనివారం ఉదయం ఇండిపెండెన్స్ స్క్వేర్‌వద్ద అధ్యక్షుడు సాంప్రదాయ పద్దతుల్లోఆహ్వానం పలికారు. ఇరుదేశాలమధ్య ఉన్న చరిత్రాత్మక సంబంధాలకు ప్రతీకగా ఈ స్వాగతం నిలిచింది. రెండుదేశాలమధ్య కీలకరక్షణ ఒప్పందం కుదిరింది. రెండుదేశాలమధ్య కీలక రక్షణ ఒప్పందం కుదిరింది. సంతకాలుకూడా జరిగాయి. ట్రింకోమలిని ఇంధనకేంద్రంగా అభివృద్ధిచేయడం, శ్రీలంక తూర్పుప్రాంతానికి భారత్‌గ్రాంట్ అందించడం వంటి ఒప్పందాలుజరిగాయి. అలాగే ఇద్దరునేతలు సాంపూర్ సౌరవిద్యుత్‌ప్రాజెక్టును వర్చువల్‌గా ప్రారంభించారు. ద్వైపాక్షిక చర్చల అనంతరం మోడీ మాట్లాడుతూ 2019లో జరిగిన ఉగ్రదాడి కొవిడ్ మహమ్మారి ఇటీవలి ఆరినతక సంక్షోభం ఎలాంటి క్లిష్టసమయంలో అయినా భారత్ శ్రీలంక వెంట ఉంది. రెండుదేశాల భద్రతా ప్రయోజనాలు ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయి.ఈ దిశగాజరిగిన రక్షణ సహకారం ఒప్పందాన్ని స్వాగతిస్తున్నామని మత్స్యకారుల సమస్యపై మానవతా దృక్పథంతో వ్యవహరించాలని అంగీకారానికి వచ్చామన్నారు. శ్రీలంకప్రభుత్వం తమిళన ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తుందనిఆశిస్తున్నామన్నారు. భారతప్రయోజనలపరంగా అధ్యక్షుడుసానుకూలంగా స్పందించినందుకు కృతజ్ఞతలు అని తెలిపారు. భారత ప్రయోజనాలకు విరుద్ధంగా శ్రీలంక భూభాగాన్ని వినియోగించనివ్వబోమని ఆదేశాధ్యక్షుడు వెల్లడించారు. క్లిష్టసమయాల్లో న్యూఢిల్లీ అందిస్తున్న సహకారం ఎంతో విలువైనదని అన్నారు.



# నేడే భద్రాచలంలో సీతారాముల కల్యాణం

## ముత్యాల తలంబ్రాలు,పట్టువస్త్రసాలు సమర్పించనున్న టిఎస్ ముఖ్యమంత్రి రేవంత్

**భద్రాచలం, ప్రభాతవార్త :** శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ఆదివారం సీతారాముల తిరుకళ్యాణ మహోత్సవం వైభవోపేతంగా జరగనుంది. రామయ్య కళ్యాణం కోసం భద్రాద్రి అంగరంగవైభవంగా ముస్తాబైంది. రామాలయంలో మూలవరులకు ఏకంతంగా తిరుకళ్యాణం నిర్వహిస్తారు. అనంతరం స్వామి వారి సన్నిధి నుంచి మంగళవాయిద్యాలతో మిథిలా కళ్యాణ మండపంనకు ఉత్సవమూర్తులను ఊరేగింపుగా తీసుకుని వస్తారు. ఆదివారం ఉదయం 10.30 గంటల నుంచి 12.30 గంటల వరకు కళ్యాణ క్రతువు జరుగుతుంది. అభిజిత్ లగ్నంలో శ్రీసీతారాముల కళ్యాణంలో భాగంగా మాంగళ్యధారణ జరగనుంది. సుమారు 40వేల మంది భక్తులు ప్రత్యక్షంగా కళ్యాణం వీక్షించే విధంగా అధికారులు ఏర్పాట్లు చేశారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం తరుపున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దంపతులు ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు రాకతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు చోటులేకుండా సుమారు 2వేల మంది పోలీసులతో కట్టుదిట్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. రాములోరి, సీతమ్మ కళ్యాణ శుభముహూర్తం శ్రీరామనవమి సందర్భంగా మహాద్భుతఘట్టాన్ని వీక్షించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచే కాక ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఇప్పటికే భద్రాద్రికి చేరుకున్నారు. ఆదివారం ఉదయానికి భక్తుల రాక మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. శ్రీరామనవమి సందర్భంగా బ్రహ్మోత్సవాల ప్రారంభం నుంచే రామాలయం విద్యుత్ దీపాల అలంకరణతో దేదీప్యమానంగా వెలుగొందుతుంది. కళ్యాణం వేడుక జరిగే మిథిలా స్టేడియంలో శిల్పకళాశోభితమైన మండపాన్ని చక్కగా అలకరించారు. కళ్యాణాన్ని కన్నులారా చూసి తరించే భక్తులకు ఎండ, ఉక్కపోతతో ఇబ్బందులు పడకుండా మునుపెన్నడూ లేని విధంగా జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ చొరవతో ఫాగ్‌మిస్ట్ (చల్లని మంచుపొగ)ను ఏర్పాటు చేసి ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించారు. అంతేకాకుండా సెక్టార్‌లలో కూలర్‌లు, ఫ్యాన్‌లు ఏర్పాటు చేశారు. అంతేకాకుండా భక్తులకు వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకుని మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుతున్నట్లు అధికారులు ప్రకటించారు. అదేవిధంగా స్వామి వారి తలంబ్రాలు 200ల క్వింటాలను విక్రయించేందుకు 80 క్వింటర్లు, లడ్డూ ప్రసాదాలను 19 క్వింటర్లను భక్తులకు అందుబాటులో ఉంచనున్నారు.

రాములోరి కళ్యాణానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తరుపున ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలతో ఆదివారం ఉదయం 11 గంటలకు శ్రీసీతారామచంద్రస్వామి వారి సన్నిధికి చేరుకుంటారు. రాములోరి కళ్యాణ క్రతువును నిర్వహించే మిథిలాస్టేడియంలో వేదపండితుల చేతులమీదుగా ముఖ్యమంత్రి దంపతులు పట్టువస్త్రాలను సమర్పించనున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాల కాలంలో కేవలం 2015వ సంవత్సరంలో మాత్రమే నాటి ముఖ్యమంత్రి కేసిఆర్ కళ్యాణమహోత్సవానికి హాజరై పట్టువస్త్రాలు సమర్పించడం జరిగింది. ఆనాటి నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వం తరుపున ఒక్క పర్యాయమే రావడం కావడం జరిగింది. నూతన ప్రభుత్వం ఏర్పడిన తరువాత మొదటి సంవత్సరం పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో గత కళ్యాణానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరు కాలేదు. కానీ నేడు జరిగే శ్రీరామనవమి తిరుకళ్యాణ మహోత్సవానికి భారీ భద్రత నడుమ ముఖ్యమంత్రి పట్టువస్త్రాలతో హాజరు కావడం మరొకసారి భద్రాచల అభివృద్ధికి దోహదం చేస్తుందని, రాష్ట్ర విభజన అనంతరం అన్ని విధాలుగా నష్టపోయిన భద్రాచలంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఆదుకోవాలని భద్రాద్రి వాసులు కోరుతున్నారు. ఇప్పటికే రామాలయ మాఢవీధుల అభివృద్ధికి సుమారు రూ.35కోట్ల నిధులు విడుదల చేసి రామాలయంపై రేవంత్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని చాటుకున్నారని మంత్రులు తెలియజేశారు. నేడు సీఎం రాక సందర్భంగా రాష్ట్రానికి చెందిన అనేకమంది మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధిక సంఖ్యలో పాల్గొననున్నట్లు అధికారులు తెలియజేశారు. భద్రాద్రికి రాజకీయ శోభ సంతరించుకుంది.

**సందడిగా ఎదుర్కోలు ఉత్సవం**

భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వసంతపక్ష ప్రయుక్త శ్రీరామనవమి తిరుకళ్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీసీతారామచంద్ర స్వామి వారికి శనివారం రాత్రి ఎదుర్కోలు ఉత్సవం సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఉదయం దేవస్థానంలోని యాగశాలలో



విద్యుత్‌దీపకాంతులతో భద్రాచలం

యాగశాలపూజ, చతుఃస్థానార్చనం శాస్త్రోక్తంగా జరపారు. రాత్రి ఎదుర్కోలు ఉత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించారు.ఈ క్రతవులో భాగంగా ఉత్సవమూర్తులను పల్లకీపై ఆశీనులను చేసి ప్రధాన ఆలయం నుంచి మంగళ వాయిద్యాలతో మిథిలా స్టేడియం ముఖద్వారం వద్దకు తీసుకుని వచ్చారు. వైకుంఠ ద్వారం వద్ద రామచంద్రుడిని, మిథిలా స్టేడియం ద్వారం వైపు సీతమ్మను ఎదురెదురుగా ఆశీనులను చేశారు. రామచంద్రుడు వైపు దేవస్థానం ఉపప్రధానార్చకులు కోటి శ్రీమన్నారాయణాచార్యులు, సీతమ్మ వైపు స్థానాచార్యులు వివరించారు. వర్ణనా కార్యక్రమం తరువాత రామయ్య, సీతమ్మల తరుపున అర్చకస్వాములు సన్నాయి, మంగళవాయి ద్యాలకు అనుగుణంగా నృత్యం చేస్తూ మాలికా పరివర్తనం కార్యక్రమాన్ని ఆహ్లాదంగా నిర్వహించారు. ఈ సమయంలో భక్తుల కరతాల ధ్వనులు అంబురాన్నంటాయి. అనంతరం సీతారామచంద్రులను పక్కపక్కన ఆశీనులను చేసి ప్రత్యేక హారతిని సమర్పి చారు. చివరగా శ్రీసీతారామచంద్రస్వామి వారిని గరుఢ వాహనంపై ఆశీనులను చేసి తిరువీధి సేవకు తీసుకుని వెళ్ళారు.

# ప్రధాని మోడీకి మిత్రవిభూషణ్

>> చేసారు. ప్రశంసా పత్రంతోపాటు రజత పతకాన్ని అందచేస్తారు. ఆ సిల్వర్ మెడల్‌లో తొమ్మిది రకాల లంక ముత్యాలు ఉంటాయి. కమలం, విశ్వం, సూర్యుడు, చంద్రుడు, వరి కంకి గుర్తులుంటాయి. మెడల్‌పై ధర్మచక్రం బౌద్ధ సాంప్రదాయాన్ని ప్రతిబింబిస్తున్నది. వరి కంకులతో ఉన్నపూర్ణ కలశం సమృద్ధికి చిహ్నాం.

## వారం - వర్జ్యం

తేది : 06-04-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
శుక్ల శ్రీరామనవమి రా.7.28
పుష్యమి పూర్తి
వర్జ్యం మ.1.37 - 3.17
దు.సా.4.38 - 5.27
శుభసమయం : ఉ.6.10-6.40, సా.7.30-8.30
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** మిత్రులతో ఏర్పడిన మాటపట్టింపులు తొలుగుతాయి. ఆరోగ్యంపట్ల శ్రద్ధ చాలా అవసరం.

**వృషభం :** ఆకస్మిక ప్రయాణాలలో తొందరపాటు వద్దు. బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు.

**మిథునం:** ఉద్యోగాలలో మార్పులు పొందుతారు. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**కర్కాటకం :** బంధువులను కలుసుకొని కష్టసుఖాలను పంచుకుంటారు. సంఘంలో గౌరవం పొందుతారు.

**సింహం:** మిత్రుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**కన్య :** మీ అంచనాలు తప్పుతాయి. శ్రమాధికం. పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు.

**తుల :** ఋణ బాధలు ఎదురై చికాకులు పెడతాయి. ఆరోగ్యం పట్ల మెలుకువ చాలా అవసరం.

**వృశ్చికం:** నూతన యత్నాలు అనుకూలిస్తాయి. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. వస్తులాభం.

**ధనుస్సు:** ప్రముఖుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. జీవిత భాగస్వామి నుండి ధనలాభం.

**మకరం:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. ఖర్చులు పెరుగుతాయి. వాహనసౌఖ్యం.

**కుంభం:** కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు అధిగమించి ముందుకు సాగరతారు. ఆరోగ్య సమస్యలు.

**మీనం :** ఊహించని విధంగా ధన లాభం పొందుతారు.వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# రాష్ట్ర రాజధాని పరిధిలో పలుచోట్ల వినోద, క్రీడలు, తదితర హాబ్‌లు

విజయవాడ,ఏప్రిల్5,ప్రభాతవార్తప్రతినిధి:ఏపీ రాజధాని అమరావతికి చుట్టు పక్కల ఉన్న ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లో పలుచోట్ల వినోద, క్రీడలు, తదితర వాటికి హాబ్‌లుగా తీర్చిదిద్దేందుకు సీఆర్డీఏ సన్నద్ధమవుతోంది. ఎక్కువ విస్తీర్ణంలో అటవీ భూములు తీసుకునేందుకు సీఆర్డీఏ ప్రయత్నాలను ప్రారంభించింది. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకుంది. మళ్లింపు (డైవర్షన్) విధానంలో ఈ భూములను తీసుకుని ఇతర ప్రాంతాల్లో ఇంతే విస్తీర్ణంలో బదలాయించేందుకు దృష్టి సారించింది. డైవర్షన్ విధానంలో అటవీ భూమి: రాజధాని ప్రాంతంలోని వివిధ అటవీ బ్లాక్‌లలో పలు కార్యకలాపాలు చేపట్టేందుకు సీఆర్డీఏ నిర్ణయించింది. ఉమ్మడి జిల్లాల్లో సుమారు 10,357 ఎకరాల అటవీ భూమి ఇతర అవసరాల రీత్యా మళ్లించనున్నారు. డీనోటిఫికేషన్ కంటే డైవర్షన్ విధానం మేలన్న నిర్ణయానికి వచ్చారు. దీని కోసం సీఆర్డీఏ అధికారులు ఏలూరు, గుంటూరు, పల్నాడు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల అటవీ అధికారుల నుంచి వివరాలను తీసుకున్నారు. ఎన్టీఆర్ జిల్లాలోని గుడిమెట్ల, కొత్తూరు, చంద్రగూడెం, దాసుళ్లపాలెం, టి.గన్నవరం, తోలుకోడు, వెల్వడం, కొండపల్లి, జంగాలపల్లి. కృష్ణా జిల్లోలోని మెట్లపల్లి. ఏలూరు జిల్లాలోని కాట్రేనిపాడు, వట్టిగుడిపాడు నుంచి 5,090.52 ఎకరాలు తీసుకోనున్నారు. గుంటూరు, పల్నాడులో కర్లపూడి, కొండవీడు, మోతడక, నిడుముక్కల, పెదమద్దూరు, వెంకటాయపాలెం ఎక్స్‌టెన్షన్1, 4, 5, 7, 8 బ్లాక్‌ల్లో 5,267.28 ఎకరాల భూమి అవసరమని అధికారులు గుర్తించారు. ఈ భూములకు సంబంధించి గతంలో సర్వే చేసిన వివరాలు, పటాలను సీఆర్డీఏ అధికారులు తీసుకున్నారు. సర్వతోముఖాభివృద్ధి దిశగా: అటవీశాఖ నుంచి తీసుకునే భూములను దశల వారీగా అభివృద్ధి చేయాలని సీఆర్డీఏ తలపోస్తోంది. గోల్ఫ్ కోర్టు, జూ పార్కు, సైన్స్ సిటీ, క్రీడా అకాడమీలు, పర్యాటక ప్రాజెక్టులను అభివృద్ధి చేయాలన్నది ప్రణాళిక. ఎన్టీఆర్ జిల్లాలోని కొండపల్లి అటవీ బ్లాక్‌లో గోల్ఫ్‌కోర్టు ఏర్పాటుకు అనుకూలంగా ఉందని భావిస్తున్నారు. ఇప్పటికే పల్నాడు జిల్లా పరిధిలోకి వచ్చే వెంకటాయపాలెం బ్లాక్‌ల నుంచి దాదాపు 2 వేల ఎకరాలకు సంబంధించి స్పష్టత వచ్చింది. వేద్రాది హిల్ వేతో పాటు, అక్కడ నుంచి విజయవాడ భవాని పురం వరకు బోట్ షేరింగ్ ఏర్పాటు చేయనున్నది.



01పిఎన్‌డిజి05రైటప్: డా. బాబూ జగ్జీవన్ రామ్‌కు సీఎం

# మాజీ ఉప ప్రధాని డా. బాబూ జగ్జీవన్ రామ్‌కు సీఎం చంద్రబాబు నివాళి

విజయవాడ.ఏప్రిల్5,ప్రభాతవార్తప్రతినిధి:భారత మాజీ ఉప ప్రధాని డా. బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాళి అర్పించారు. తన వ్యక్తిగత కార్యాలయ ప్రాంగంలోని బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలోనూ... స్వరాజ్యం వచ్చాక ఆధునిక భారత దేశ నిర్మాణంలోనూ స్పూర్తివంతమైన సేవలు అందించారని కొనియాడారు. ఈ మేరకు సోషల్ మాధ్యమంలో సీఎం చంద్రబాబు ఓ ట్వీట్ చేశారు. తన జీవితమంతా సమసమాజ స్థాపన కోసం కృషిచేసిన బాబూ జగ్జీవన్ రామ్ స్పూర్తిగా మనందరం బడుగువర్గాల అభ్యున్నతి కోసం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. జగ్జీవన్ రామ్ ఆశించిన సమాజాన్ని నిర్మిద్దామని సీఎం చంద్రబాబు తెలిపారు. భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళి అర్పిస్తున్నానని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు సోషల్ మాధ్యమం ఎక్స్ వేదికగా మంత్రి నారా లోకేష్ ఓ ట్వీట్ చేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శనేత జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. దేశానికి ఆయన చేసిన సేవలు నిరుపమానవని అభివర్ణించారు. దళితుల అభ్యున్నతికి జగ్జీవన్ రామ్ ఎనలేని కృషిచేశారని ఉద్ఘాటించారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరం కృషిచేద్దామని నారా లోకేష్ పేర్కొన్నారు.

# తిరుమల సమాచారం

## వెంకన్న ఆలయంలో నేడు శ్రీరామనవమి ఆస్థానం



తిరుమల,ఏప్రిల్ 5ప్రభాతవార్తప్రతినిధి: కలియుగవైకుంఠం తిరుమలలో ఆదివారం శ్రీరామనవమి ఆస్థానం శాస్త్రోక్తంగా జరగనుంది. ఉదయం 9గంటల నుండి 11గంటల వరకు రంగనాయకుల మండపంలో శ్రీసీతాలక్ష్మణ ఆంజనేయ సమేత శ్రీరామచంద్రమూర్తి ఉత్స వర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. సాయంత్రం6.30గంటల నుండి 8గంటలవరకు హనుమంతవాహనసేవ ఊరేగిస్తారు. ఆ తరువాత రాత్రి 9గంటల నుంచి 10గంటలవరకు బంగారువాకిలిలో శ్రీరామనవమి ఆస్థానం జరుగుతుంది. ఈ సందర్భంగా నేటి సాయంత్రం సహస్రదీపాలంకారసేవ రద్దయ్యింది. త్రేతాయుగంలో సాక్షాత్తు శ్రీరామచంద్రమూర్తి కలియుగంలో శ్రీవేంకటేశ్వరునిగా ఆవిర్భవించారనే పురాణగ్రంథాల ఆధారంగా తిరుమలలో శ్రీరామనవమి ఆస్థానం శాస్త్రోక్తంగా జరిపించడం ఆనవాయితీగా వస్తోంది. నేడు విఐపి బ్రేక్ దర్శనాలు రద్దయ్యాయి.

## ఆద్యంతం భక్తిభావంతోనే శ్రీవారి దర్శనం

### - సామాన్యభక్తుడిలా అన్నప్రసాదం స్వీకరించిన మంత్రి నాదెండ్ల



తిరుమల,ఏప్రిల్ 5ప్రభాతవార్తప్రతినిధి: ఆద్యంతం భక్తిభావంతోనే గడుపుతూ సాంప్రదాయదుస్తుల్లో రాష్ట్రపౌరసరఫరాల శాఖమంత్రి నాదెండ్ల మనోహర్ కుటుంబంతో కలసి ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపి బ్రేక్‌లో వైకుంఠమ్ 1క్యూకాంప్లెక్స్ మీదుగా ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ సాంప్రదాయాలతో సాధారణరీతిలోనే మంత్రిగా శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామివారి దర్శనం బాగా జరిగిందని అన్నారు. శ్రీవారి దర్శనానంతరం నాదెండ్ల మనోహర్ కుటుంబంతో కలసి సామాన్యభక్తుడిగా తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనానికి వెళ్ళారు. అక్కడ సామాన్యభక్తులతో కలసి ఆయన అన్నప్రసాదాలు స్వీకరించారు. టిటిడి తీసుకువచ్చినమార్పులతో నాణ్యతగా, రుచిగా అన్నప్రసాదం ఉండటం అభినందనీయమని తెలిపారు.

## వెంకన్న ఆశీస్సులతో అంతా శుభాలు కలగాలి



తిరుమల,ఏప్రిల్ 5ప్రభాతవార్తప్రతినిధి: కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు. శనివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవి, ఎంపి రఘునందనరావు, సుప్రభాతసేవలో సినీ దర్శకుడు నాగఅశ్విన్ కుటుంబంతో కలసి ఆలయంలోనికి చేరుకున్నారు. దేవదేవుడిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. ఆలయ అధికారులు వీరికి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వెంకన్న ఆశీస్సులతో అంతా శుభాలు కలగాలి

తిరుమల,ఏప్రిల్ 5ప్రభాతవార్తప్రతినిధి: కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంక టేశ్వరస్వామి ఆశీస్సులతో మనసు సంతోషంగా ఉందని, దేశ ప్రజలందరికీ మంచి జరగాలని, అందరూ సంతోషంగా ఉండాలని ప్రధానమంత్రి ముఖ్యకార్యదర్శి శక్తికాంత్‌దాస్ ఆకాంక్షించారు. నుదుటిన తిరునామం ధరించి భక్తితో, సాంప్రదాయ దుస్తుల్లో శనివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో కుటుంబంతో కలసి ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ,ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం సాధరస్వాగతం పలికారు. ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. అదనపు ఇఒ వెంకయ్యచౌదరి శక్తికాంత్‌దాస్ కుటుంబానికి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఆర్ట్‌గ్యాలరీ విజేతలకు బహుమతి ప్రదానం



విజయవాడ, ఏప్రిల్ 5, ప్రభాతవార్త : విజయవాడ ఐటిఐ కాలేజ్, స్కూల్‌ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ ఆవరణలో ఇండియా ఆర్ట్ వన్‌డే వర్క్‌షాపులో పాల్గొన్న విజేతలకు శనివారం బహుమతి ప్రధానోత్సవం చేశారు. డ్రీం వర్క్ ఆర్ట్‌గ్యాలరీ, విజయవాడ స్కూల్‌ఆఫ్ ఆర్కిటెక్చర్ , ఏపి ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ సంయుక్తంగా ఈ ప్రదర్శన వర్క్‌షాప్ నిర్వహించారు. రాష్ట్రం నలుమూలల నుండి, మరియు ఇతర రాష్ట్రాల నుండి 300 మంది కళాకారులు, 2,500 మంది పిల్లలు పాల్గొన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్కూల్‌ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ డైరెక్టర్ కొండ రమేష్, బిబిఏ ప్రెసిడెంట్ భాషా, కళారత్న జయన్న, నగర ప్రముఖులు పాల్గొన్నారు.

# అమరావతిలో ప్రైవేట్ సంస్థలతో స్థిరాస్తి ప్రాజెక్టుల అభివృద్ధి

విజయవాడ ఏప్రిల్ 05 ప్రభాతవార్త ప్రతినిధి: రాజధాని అమరావతిలో ప్రైవేట్ సంస్థల ద్వారా రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులను అభివృద్ధి చేసే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది. రాజధానిలో భూములు కేటాయిస్తే రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు చేపట్టేందుకు సిద్ధమని ఇప్పటికే నరెడ్కో ప్రకటించింది. ఇందులో భాగంగా పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ, సీఆర్‌డీఏ కమిషనర్ కన్నబాబు, పురపాలకశాఖ కమిషనర్ సంపత్‌కుమార్ తదితరులు శుక్రవారం బెంగళూరులో పర్యటించారు. స్థిరాస్తి వ్యాపార రంగం అభివృద్ధి కోసం కర్ణాటక ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలను పరిశీలించారు. అక్కడి ప్రముఖ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ల ప్రతినిధులు , స్థిరాస్తి వ్యాపారులతోనూ మంత్రి సమావేశమయ్యారు. పలు రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులను పరిశీలించారు. అమరావతిలో ప్రైవేట్ సంస్థల ఆధ్వర్యంలో రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుల అభివృద్ధికి సంబంధించి మరింత అధ్యయనం తర్వాత ప్రభుత్వం అధికారికంగా వెల్లడించే అవకాశం ఉంది.

# అయిదేళ్ల చిన్నారిపై 15 ఏళ్ల బాలుడు అత్యాచారం - పోక్సో కేసు నమోదు

లక్కవరపుకోట, ఏప్రిల్ 5 ప్రభాతవార్త (ఉమ్మడి విజయనగరం జిల్లా)మండలములోని రంగరాయపురం గ్రామములో ఐదేళ్ల చిన్నారి పై15 ఏళ్ల మైనర్ బాలుడు అత్యాచారానికి పాల్పడ్డాడు. విజయనగరం డి ఎస్ పీ ఎం శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం రాత్రి ప్రక్క ఇంటిలో ఉండే మైనర్ అబ్బాయి టి వి చూసేందుకు చిన్నారి ఇంటికి 9 గంటల ప్రాంతం లో రాగా చిన్నారి తల్లి పాపని ఇంట్లో వదిలేసి ఇంటిబయట గిన్నెలు తోముకుని తిరిగి వచ్చే లోపు చిన్నారి పై బాలుడు అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఈ దృశ్యాన్ని ఇంట్లోకి వచ్చిన తల్లి చూసి శుక్రవారం రాత్రే ఎల్ కోట పోలీసులకు పిర్యాదు చేయగా కేసునమోదు చేసి దర్యాప్తు మొదలు పెట్టామని బాధిత చిన్నారిని ఎస్ కోట ప్రభుత్వ హాస్పిటల్ కి చికిత్స నిమిత్తం వేపాడ ఎస్ ఐ బి దేవి ఆధ్వర్యములో పంపించామని చిన్నారి ఆరోగ్యం నిలకడగా ఉందన్నారు. క్లూస్ టీమ్ అలాగే డాక్టర్స్ ఇచ్చిన రిపోర్ట్ మేరకు అత్యాచారం జరిగినట్లు ప్రాథమిక విచారణలో తేలిందని నిందితుడి పై అత్యాచారం, పోక్సో కేసు నమోదు చేశామని మైనర్ కావడం తో నిందిత బాలుడ్ని జువైనల్ కోర్టులో హాజరు పరుస్తామని అన్నారు.

బాధిత చిన్నారిని ఆర్ డి ఓ దాట్ల కీర్తి, ఎల్ కోట తహసీల్దార్ ప్రసాద్ రావు లు ఎస్ కోట ప్రభుత్వ హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించారు. ప్రభుత్వం తరుపున సహాయాన్ని అందిస్తామని తెలిపారు. ఈ సమావేశం లో సి ఐ ఎల్ అప్పలనాయుడు, ఎస్ ఐ సి హెచ్ నవీన్ పడాల్ పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఉచిత వైద్య శిబిరాలకు యోచన

విజయవాడ, ఏప్రిల్ 5, ప్రభాతవార్త : రాష్ట్రవ్యాప్తంగా 23 జిల్లాలోని జర్నలిస్టులకు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటుకై యోచన చేస్తున్నట్లు ఈఎస్ఐ సూపరింటెండెంట్ డా వజ్రా జ్యోతి అన్నారు. శనివారం ఏపియుడబ్ల్యుజె విజయవాడ యూనిట్, ప్రెస్‌క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడలోని ప్రెస్‌క్లబ్‌లో జర్నలిస్టులు, నాన్ జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించి మందులు అందజేశారు. ఐఎస్ఐ గుణదల ఆసుపత్రి జనరల్ మెడిసన్, సర్జికల్, గైనకాలజి, గుండె వైద్య నిపుణులు, రమేష్, కామినేని ఆసుపత్రికి చెందిన డాక్టర్లు, అమరావతి కంటి వైద్య నిపుణులు పాల్గొని వైద్య పరీక్షలు చేశారు. ఏపియుడబ్ల్యుజె విజయవాడ అధ్యక్షుడు చావా రవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డా జ్యోతి మాట్లాడుతూ నామమాత్రపు చందాతో కార్మికునికి ఇఎస్ఐలో లక్ష వైద్య సదుపాయం అందిస్తున్నామన్నారు. కార్మికులు, వారి కుటుంబసభ్యులకు ఈఎస్ఐ ద్వారా అందిస్తున్న వైద్య సేవలను వివరించారు. ఈఎస్ఐ వర్తించే సంస్థలో పనిచేసే కార్మికులు, వారి కుటుంబసభ్యులు సంస్థలో చేరిన రోజు నుండి వైద్య సౌకర్యం అందుకునే అర్హత పొందుతారని, అవసరమైతే సూపర్‌స్పెషాలిటీ వైద్య సేవలందుకోవచ్చన్నారు. కార్మికులు పనిచేస్తుండగా అస్వస్తతకు, ప్రమాదాలకు గురైతే వారు చెల్లించిన చందాతో నిమిత్తం లేకుండా ఎటువంటి పరిమితులు లేకుండా వైద్య సదుపాయం కల్పిస్తామన్నారు. తమ వద్ద పనిచేసే కార్మికుల యాజమాన్యాలు ఈఎస్ఐ కార్డులు ఇవ్వాలన్నారు. చందా గోరంత అయితే కార్మికునికి లభించే భద్రత కొండంత అని ఈఎస్ఐ గుణదల డా.పూజారి రాజేష్ తెలిపారు. కార్యక్రమంలో ఐజెయు జాతీయ సమితి సభ్యులు షేక్‌బాబు, ఏపియుడబ్ల్యుజె విజయవాడ కార్యదర్శి దారం వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# యువతిపై దాడి ఘటన బాధాకరం

### బాధితురాలికి అండగా ఉంటాం - జిల్లా టిడిపి అధ్యక్షుడు కిమిడి నాగార్జున, ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు

గరివిడి ఏప్రిల్ 5 ప్రభాతవార్త (ఉమ్మడి విజయనగరం జిల్లా )ప్రశాంతమైన పల్లెల్లో యువత ల పై దాడులు జరిగే విష సంస్కృతి రావడం బాధాకరమని టీడీపీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున, విజయనగరం ఎంపీ కలశెట్టి అప్పలనాయుడు అన్నారు. శనివారం గరివిడి మండలం శివరాం గ్రామంలో కోంద్రు అఖిల అనే యువతి పై దాడి జరిగిన ఘటనపై నేతలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విజయనగరం లోగల ఓ ప్రయివేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న బాధితురాలను వారు పరామర్శించారు. ఈ సందర్భంగా నాగార్జున, అప్పలనాయుడు మాట్లాడుతూ నిందితుడికి కఠిన శిక్ష తప్పదని తెలిపారు. మహిళలపై దాడులు చేసే వారి పట్ల కూటమి ప్రభుత్వం ఉపేక్షి ంచబోదని స్పష్టం చేశారు.

చట్టాలు ఎంత కఠినంగా అమలవుతున్నప్పటికీ.. ఇటువంటి ఘటనలు జరగడం దురదృష్టకరమన్నారు. బాధితురాలికి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరారు. ఆమెకు అన్ని విధాలా అండగా ఉంటామన్నారు. అధైర్యపడవద్దని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో టిడిపి నేతలు సువ్వాడ వనజాక్షి , కుమిలి శ్రీనివాసరావు,గవిడి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నతంగా ఎదిగేందుకు ప్రభుత్వ భరోసా - ప్రతిభావంతులకు ఉపకరణాలను అందించిన ముఖ్యమంత్రి



విజయవాడ,ఏప్రిల్5,ప్రభాతవార్తప్రతినిధి: బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా చందర్లపాడు మండలం, ముప్పాళ్లలో శనివారం నిర్వహించిన ప్రజా వేదిక కార్యక్రమం సందర్భంగా సాంఘిక సంక్షేమ శాఖ, ఎస్సీ కార్పొరేషన్, విభిన్న ప్రతిభావంతుల శాఖ తదితర శాఖలు ఏర్పాటుచేసిన స్టాళ్లను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందర్శించారు. ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీతో కూడిన సెర్ప్ ఉన్నతి వడ్డీలేని రుణాల మంజూరుకు సంబంధించిన స్టాల్‌ను సందర్శించి.. మహిళలతో మాట్లాడారు. మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం అమలుచేస్తున్న కార్యక్రమాలు, పథకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా వివిధ కేటగిరీలకు చెందిన పదిమంది లబ్ధిదారులకు రూ. 3,40,200 విలువైన ఉపకరణాలు అందించారు. ఒక్కో ట్రై సైకిల్ రూ. 60 వేలు కాగా.. రూ. 1,80,000 విలువైన మూడు బ్యాటరీ ట్రైసైకిళ్లను లబ్ధిదారులకు అందజేశారు. డిగ్రీ కోర్సులు చేస్తున్న నలుగురు విభిన్న ప్రతిభావంతులకు ఒక్కొక్కటి రూ. 35 వేలు విలువైన ల్యాప్‌ట్యాప్‌లను అందజేశారు. ఒక్కొక్కటి రూ. 8,500 విలువైన రెండు వీల్‌ఛైర్‌లను లబ్ధిదారులకు అందజేశారు. అదేవిధంగా రూ. 3,200 విలువైన వినికిడి యంత్రాన్ని లబ్ధిదారునికి అందించారు.

## తిరుమలలో ఇక గదుల పరిశుభ్రత కేటాయింపుకు ప్రత్యేక యాప్

తిరుమల,ఏప్రిల్ 5 ప్రభాతవార్తప్రతినిధి: కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి వచ్చే భక్తులకు మరింత సులభంగా దర్శనం, వసతి కల్పించేందుకు టిటిడి చర్యలు తీసుకుంటుందని టిటిడి ఇఒ జె.శ్యామలరావు తెలిపారు. తిరుమలలోని అతిధిగృహాలు, కాటేజీ గదులు పరిశుభ్రతను పెంచేందుకు సిబ్బందికి ప్రత్యేకంగా ఒక యాప్‌ను రూపొందించి. ఈ యాప్‌పై అవగాహన కల్పించి తద్వారా వచ్చే ఫిర్యాదుల ద్వారా సమస్యలను పరిష్కరించి పరిసరాలు మరింత శుభ్రంగా ఉంచుకునే వీలు కలుగుతుందన్నారు. టిటిడిలో భక్తులకు కల్పించాల్సిన సత్వర సేవలపై టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరితో కలసి ఆయన సమీక్షించారు. ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, సర్వదర్శనాలు, టైమ్‌స్లాట్ దర్శనాలకు పడుతున్న సమయంపై అధ్యయనం చేయాలని ఆదేశించారు. రాత్రి వేళల్లో భక్తులకు ఇబ్బంది లేకుండా ఉచిత బస్సులను పెంచాలని సూచించారు.

## వారాంతం సెలవులు

తిరుమల,ఏప్రిల్ 5 ప్రభాతవార్తప్రతినిధి: వెరసి తిరుమలకొండ భక్తులతో కిటకిటలాడుతోంది. శని,ఆ దివారాలు కలసి రావడంతో శనివారం ఉదయం 6గం టలకే తిరుమ లలో భక్తులు పోటెత్తారు.

# తెలుగు రాష్ట్రాల మీదుగా మరికొన్ని వేసవి ప్రత్యేక రైళ్లు

గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 5,ప్రభాతవార్త ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ తెలుగు రాష్ట్రాల మీదుగా మరికొన్ని వేసవి ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. కోయంబత్తూరు నుంచి భగత్‌కి కోఠి(జోధ్‌పూర్)వెళ్లే నెంబర్ 06181ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 10వ తేదీ నుంచి జూలై 3వరకు ప్రతి గురువారం తెల్లవారుజామున 2.30గంటలకు కోయంబత్తూరు నుంచి బయలుదేరి శనివారం ఉదయం 11-30గంటలకు భగత్‌కి కోఠి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో భగత్‌కి కోఠి నుంచి కోయంబత్తూరు వెళ్లే నెంబర్ 06182ప్రత్యేక వీక్లీ ఎక్ స్ప్రెస్ ఈ నెల 13నుంచి జూలై 6వ తేదీ వరకు ప్రతి ఆదివారం రాత్రి 11గంటలకు భగత్‌కి కోఠి నుంచి బయలుదేరి, బుధవారం ఉదయం 9.30గంటలకు కోయంబత్తూరు చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమద్యలో తెలుగు రాష్ట్రాల్లో రేణిగుంట, కడప, ఎర్రగుంట్ల, గుత్తి, డోన్, కర్నూలు సిటీ, మహబూబ్ నగర్, కాచిగూడ, కామారెడ్డి, నిజామాబాద్, ముద్ఖేడ్ స్టేషన్లతో పాటు ముఖ్యమైన స్టేషన్లలో నిలుస్తాయి. బెంగళూరు-గుల్బర్గా ప్రత్యేక రైళ్లు : బెంగళూరు నుంచి గుల్బర్గా వెళ్లే నెంబర్ 06519 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 5 నుంచి 26వ తేదీ వరకు ప్రతి శనివారం రాత్రి 9-15గంటలకు బయలుదేరి ఆదివారం ఉదయం 7-40గంటలకు గుల్బర్గా చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో గుల్బర్గా నుంచి బెంగళూరు వెళ్లే నెంబర్ 06520ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 6 నుంచి 27వరకు ప్రతి ఆదివారం ఉదయం

గుల్బర్గా నుంచి 9-35గంటలకు బయలుదేరి అదేరోజు రాత్రి 8గంటలకు బెంగళూరు చేరుకుంటుంది.

మార్గమద్యలో ఈ రైళ్లు యలహంక, ధర్మవరం, అనంతపురం, గుంతకల్లు, ఆదోని, మంత్రాలయం, రాయచూరు, క్రిష్ణా, యాద్గీర్, షాహాబాద్ స్టేషన్‌లలో నిలుస్తాయి.

# అభివృద్ధివైపు అడుగులు - భక్తులకు మెరుగైన సౌకర్యాలు, - ఎమ్మెల్సీ సోమువీర్రాజు



తిరుమల,ఏప్రిల్ 5ప్రభాతవార్తప్రతినిధి: కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం, రాష్ట్రంలో చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సుపరిపాలన సాగిస్తున్నాయని బిజెపి ఎంఎల్‌సి సోమువీర్రాజు తెలిపారు. హిందూ ధర్మప్రచారానికి, ఆలయాల నిర్మాణానికి టిటిడి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అభివృద్ధివైపు రాష్ట్రం అడుగులు వేస్తోందని అన్నారు. తిరుమలలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు పాలనసాగుతుందని తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని శ్రీవేంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు ఆయన చెప్పారు. శనివారం ఉదయం టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి, తిరుపతి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, రాష్ట్రఅధికారప్రతినిధి కోలా ఆనంద్‌తో కలసి ఆయన ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in
పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

ఇ-టెండర్ నోటీసు నం. 40-Dy.CE/GS/GNT కి సవరణ PUB/0346

దిగువ సంతకందారు క్రింద పేర్కొన్న పని కోసం 07.04.2025, 15.30 గంటల వరకు ఆహ్వానిస్తూ చేసిన ఇ-టెండర్‌లు ఇక్కడ రద్దు చేయబడ్డాయి.

క్ర.సం. 1, టెండర్ ID : 79, సెక్షన్: DY.CE/GS/GNT, పని వివరణ : గుంటూరు డివిజన్ : వేమూరు (VMU) గూడ్స్ షెడ్ వద్ద సౌకర్యాల అభివృద్ధి.

ఇ-పోర్టల్ www.ireps.gov.inలో సవరణ అప్‌లోడ్ చేయబడింది.

డిప్యూటీ చీఫ్ ఇంజనీర్, గతిశక్తి, గుంటూరు.

టెండరు నం. GTL-EM-01-2025-26 తేది: 04.04.2025 PUB/0347

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/మెయింటెనెన్స్/ గుంతకల్ వారు కింది పనుల కోసం ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

టెండర్ నంబర్ : GTL-EM-01-2025-26, పనిపేరు : గుంతకల్ డివిజన్: డివిజన్‌లో సామర్థ్యంలేని నాన్-స్టార్ రేటింగ్ ఉన్న విండో/స్ప్లిట్ ఎయిర్ కండీషనర్ల స్థానంలో స్టార్ రేటెడ్ ఇన్వర్టర్ ఎయిర్ కండీషనర్ల ఏర్పాటు. సుమారు విలువ : రూ.92,49,517.60/-.

ముగింపు తేదీ మరియు సమయం : 25.04.2025, 15.00 గంటలకు.

ఇతర వివరాలు మరియు టెండర్ బిడ్డింగ్ కోసం http://www.ireps.gov.inకు లాగిన్ చేయండి. టెండర్ యొక్క సవరణ ఏదైనా ఉంటే ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతుంది. టెండర్ డాక్యుమెంట్‌ను టెండరుదారులు http://www.ireps.gov.in నుండి ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చును.

గమనిక: ఈ ఇ-టెండర్‌లో పాల్గొనడానికి/బిడ్ చేయడానికి, టెండరుదారు చెల్లుబాటు అయ్యే DSC (డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికేట్)ను కలిగి ఉండాలి.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, మెయింటెనెన్స్, గుంతకల్.
A0437

తదుపరి టెండరు నిబంధనలు /వివరములు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్‌కు, దయచేసి వెబ్‌సైట్లు http://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in చూడవచ్చును.

ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ అథారిటీ ఆఫ్ ఇండియా
ఓడరేవులు, షిప్పింగ్ & జలమార్గాల మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం
ఇరిగేషన్ సర్కిల్ ఆఫీస్ కాంప్లెక్స్, గవర్నర్‌పేట్, విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా, ఏ.పి. పిన్: 520 002.
ఫోన్: 0866-2575123, ఇ-మెయిల్: dirvijayawada@iwai.gov.in, iwainw4@gamail.com

టెండర్ ఆహ్వానిస్తూ ప్రకటన

ఇ-టెండర్ నం: IWAI/VJA/NW-4/11/టెండర్లు/2024

ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (IWAI) ప్రాజెక్ట్‌ల అమలు, పర్యవేక్షణ & పనిచేయుటకు IWAI, విజయవాడకు అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన అవసరమైన సాంకేతిక మానవ వనరుల సరఫరా మరియు విస్తరణకు వర్క్ కాంట్రాక్ట్ కొరకు అనుభవజ్ఞులైన, ప్రఖ్యాత మ్యాన్‌పవర్ సప్లై ఏజెన్సీల నుండి ఆన్‌లైన్ బిడ్లు/టెండర్లను ఆహ్వానిస్తుంది. వివరాలు మరియు టెండర్ డాక్యుమెంట్‌ను మా వెబ్‌సైట్ 'www.iwai.nic.in' మరియు CPPP పోర్టల్ 'https://eprocure.gov.in/eprocure/app' నుండి 03.04.2025 నుండి 16.04.2025 వరకు డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. ఆన్‌లైన్ బిడ్‌ల సమర్పణకు చివరి తేదీ: 16.04.2025 15.00 గంటల వరకు మరియు టెండర్ తెరచు తేది: 17.04.2025న 15.30 గంటలకు. ఆన్‌లైన్ బిడ్‌లు https://eprocure.gov.in/eprocure/app ద్వారా సమర్పించవలెను.

డైరెక్టర్

# ముందుకు సాగని ఎస్ఎల్‌బిసి టన్నెల్ పనులు

**నెలవెట్ల సతీష్‌కుమార్ రెడ్డి**

శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (ఎస్ఎల్‌బిసి) సొరంగ మార్గంలో జరిగిన ప్రమాదంలో ఎనిమిది మంది చిక్కుకుపోయారు. వీరిని రక్షించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా ప్రయత్నాలు చేస్తున్న సంగతితెలిసిందే. ఇప్పటికి రెండు మృతదేహాలను బయటకు తీసి వారి సొంత గ్రామాలకు పంపించారు. బాధిత కుటుంబ సభ్యులకు రూ.25లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా కూడా పంపించారు. కేంద్ర రాష్ట్ర,ప్రత్యేక బలగాలను కూడా రంగంలోకిదింపి రెస్క్యూ చర్యలను ముమ్మరంచేసింది. అయితే వీరిజాడను పట్టుకోవటం అతిపెద్ద సవాల్‌గామారింది. సొరంగం లోపల నీళ్లు, బురద పేరుకుపోవటంతో ప్రమాదం జరిగిన ప్రాంతానికి చేరుకోవడం అత్యంత క్లిష్టంగా మారిందని చెప్పవచ్చు. ఎస్ఎల్‌బిసి ప్రమాద ఘటనతో ఈ ప్రాజెక్ట్‌పై దేశవ్యాప్తంగా చర్చ మొదలైంది. దశాబ్దాలు గడుస్తున్నాప్రాజెక్ట్ పనులు మాత్రం పూర్తి కావటం లేదు. అసలు ఈ ప్రాజెక్ట్ స్వరూపం ఏంటి? సొరంగం అవసరం ఎందుకు? లాంటి అంశాలను ఒకసారి తెలుసుకుందాం.. ఎస్ఎల్‌బీసీ ( శ్రీశైలం ఎడమగట్టు బ్రాంచ్ కెనాల్ ప్రాజెక్టు) తెలంగాణలోని పెండింగ్ ప్రాజెక్టుల్లో ఒకటి, ఈప్రాజెక్ట్ పూర్తి కోసం20ఏళ్లుగా ఎదురు చూపులు తప్పడం లేదు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు సాగునీరు అందించాలన్న లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టారు. శ్రీశైలం బ్యాక్ వాటర్‌ను వినియోగించుకుని నల్గొండ జిల్లాలో ప్రధానంగా దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలకు సాగు నీటిని, ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలకు తాగునీటి అందించేందుకు శ్రీశైలం ఎడమగట్టు బ్రాంచ్ కెనాల్ (ఎస్.ఎల్.బి.సి) ప్రాజెక్ట్‌ను తీసుకొచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2004లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా బాధ్యతలు చేపట్టాక మొదలైన సాగు నీటి ప్రాజెక్టుల జలయజ్ఞంలో భాగంగా ఎస్ఎల్‌బిసి కార్యరూపం దాల్చింది. మూడులక్షల ఎకరాలకు సాగునీటిని అందించే లక్ష్యంతో సుమారు రెండువేలకోట్ల అంచనాతో2007లో పనులు మొదలయ్యాయి. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదంఇచ్చింది. ప్రాజెక్టుకు అప్పటి సీఎంవై.ఎస్. రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేయగా 2007లో నిర్మాణపనులు ప్రారంభమయ్యాయి. నిర్ణీత గడువు మేరకు ప్రాజెక్టు పనులు మొదలయ్యాక నాలుగేళ్లకు పూర్తికావాల్సి ఉండాలి. కానీ ఇప్పటికీ పనులు మాత్రం పూర్తి కాలేదు. ఈ ప్రాజెక్టులో 43.93 కిలోమీటర్ల సొరంగం (టన్నెల్)మార్గం నిర్మించడంకీలకమైనది. టన్నెల్ బోరింగ్ మిషన్ (టీబీఎం)తో నిర్మాణ సంస్థ పనులు చేపట్టింది. రెండు చోట్ల సొరంగాలు, హెడ్ రెగ్యులేటర్,రెండు లింక్ కెనాల్స్, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు సహా మరికొన్ని పనులు ప్రాజెక్టులో భాగంగా చేయాల్సి ఉంది. ఈ ప్రాజెక్టులో కాల్వలు తవ్వాల్సిన ప్రాంతమంతా నల్లమల రిజర్వు అటవీ ప్రాంతంలో ఉండడంతో ప్రాజెక్టు పట్టాలు ఎక్కడానికి ప్రతిబంధకంగా మారింది. దీంతో సొరంగ మార్గాల నిర్మాణాలకు



కార్యాచరణ రూపొందించారు. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి సొరంగం ద్వారా నీటిని తీసుకుని నల్గొండ జిల్లా పరిధిలోని చందంపేట మండలం తెల్దేవర్ పల్లి వద్ద నీటిని బయటకు పోయడానికి మొత్తంగా సుమారు 44కిలోమీటర్ల మేర సొరంగం తవ్వాల్సిన అవసరం ఏర్పడింది. శ్రీశైలం వైపు ఇన్‌లెట్ 13.9కి.మీ నిడివిలో నల్గొండ జిల్లా చందంపేట మండలంలో ఔట్ లెట్‌కు 20.4 కిమీటర్ల నిడివిలో సొరంగాలు తవ్వాలి. దీనికికోసం కోట్లాది రూపాయలను ప్రభుత్వం వెచ్చింది.టన్నెల్ బోర్ మిషన్ (టీబీఎం)ను తెప్పించింది. ఇది రెండు సార్లు శ్రీశైలానికి భారీ వరదలు వచ్చిన సమయంలో నీటిలో మునిగిపోయి మర్మమతులకు గురైంది. ఎస్.ఎల్.బి.సి ప్రాజెక్టును రూ.1925 కోట్ల అంచనాతో మొదలు పెడితే అదిప్పుడు రూ.4 వేలకోట్లను దాటిపోయింది. ఈప్రాజెక్ట్ పూర్తికోసంమరో 2వేల కోట్ల వరకు నిధులు అవసరమవుతాయి. ఏళ్లతరబడిగా టన్నెల్ పనులు జరుగుతుండటంతో సమస్యలు పెరగటమే కాకుండా బడ్జెట్ పెరుగుతూ వచ్చింది. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఈ ప్రాజెక్ట్ పై ప్రత్యేకంగా దృష్టి పెట్టింది. 2026 జూన్ లోపు పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. జిల్లా మంత్రులతోపాటు సీఎం రేవంత్‌రెడ్డి పలుమార్లు సమీక్షలు నిర్వహించారు. దాదాపు మూడేళ్ల విరామం తర్వాత ఈ మధ్యనే పనులు మొదలైనట్లుగా నీటి పారుదలశాఖ అధికారులు చెబుతున్నారు.అంతలోనే టన్నెల్ ప్రమాదంజరిగింది. తెలంగాణలో సుదీర్ఘకాలంగా నిర్మాణం జరుగుతున్న ప్రాజెక్టుగా ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రాజెక్టును చెప్పుకోవచ్చు. దీని నిర్మాణానికి సుమారు 42 ఏళ్ల కిందట ఆలోచన మొదలుకాగా, 20 ఏళ్ల కిందట నిధుల ఆమోదంతో పనులు కొనసాగుతూ వస్తున్నాయి. దాదాపు 44 కిలోమీటర్ల మేర ఎందుకు సొరంగం తవ్వుతున్నారు. టన్నెల్ బోరింగ్ మిషన్ (టీబీఎం)తో నిర్మాణ సంస్థ పనులు చేపట్టింది. రెండుచోట్ల సొరంగాలు, హెడ్ రెగ్యులేటర్, రెండు లింక్ కెనాల్స్, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు సహా మరికొన్ని పనులు ప్రాజెక్టులో భాగంగా చేయాల్సి ఉంది. శ్రీశైలం ప్రాజెక్టు ఎగువన మొదటి సొరంగం (టన్నెల్1) 9.2 మీటర్ల వ్యాసంతో 43.93 కిలోమీటర్లు నిర్మించాల్సి ఉండగా 34.37 కిలోమీటర్లు పూర్తయినట్లుగా నీటిపారుదల శాఖ ప్రకటించింది. దీనికి సంబంధించి రెండు వైపుల నుంచి అంటే ఇన్‌లెట్, అవుట్‌లెట్ వైపు నుంచి పనులు చేసుకుంటూ వచ్చారు. నాగర్‌కర్నూలు జిల్లాలోని అమ్రాబాద్ మండలం దోమలపెంట వద్ద పనులు చేపట్టి అచ్చంపేట మండలం మన్నెవారి పల్లి వద్ద టన్నెల్ పనులు పూర్తి చేయాల్సి ఉంది. ఇంకా 9.56 కిలోమీటర్ల టన్నెల్ నిర్మించాల్సి ఉంది. మరో సొరంగం (టన్నెల్ 2) 8.75 మీటర్ల వ్యాసంతో 7.13 కిలోమీటర్ల నిర్మాణం పూర్తయ్యింది. ఇది నల్లగొండ జిల్లా చందంపేట మండల తెల్‌దేవరపల్లి నుంచి నేరెడుగొమ్మ వరకు ఉంది. డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, పెండ్లిపాకాల, ఉదయ సముద్రం రిజర్వాయర్ నిర్మించాల్సి ఉంది. ఈ ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రాజెక్టు ద్వారా సుమా రు 30 టీఎంసీల నీటిని కృష్ణానది నుంచి తరలించాలనేది ప్రణాళిక. దీనిద్వారా నల్లగొండ,సూర్యాపేట, యాదాద్రి భువ నగిరి జిల్లాలోని నాలుగు లక్షలఎకరాలకు సాగునీరు అందిం చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే హైదరాబాద్ తాగునీటి అవసరాలకు నీటిని తరలించాలని నిర్ణయించారు. 2010 నాటికే పనులు పూర్తికావాల్సి ఉండగా, కొన సాగుతూ వచ్చాయి. ఈ విషయంపై తెలంగాణ జల సాధన సమితి కన్వీనర్ నైనాల గోవర్ధన్ బీబీసీతో మాట్లాడారు. ఈ ప్రాజెక్టు ఉమ్మడి ఏపీలోనే 52 శాతం పనులుపూర్తయ్యాయి. ఆ తర్వాత గత పదిన్నరేళ్లలో 23శాతం పనులు అయ్యాయని చెప్పారు. ఈప్రాజెక్టు నుంచి నీటిని తరలించే ప్రాంతం పూర్తిగా నల్లమల అటవీ ప్రాంతం. పర్యావరణ నిబంధనల మేరకు ఓపెన్ కాలువ తవ్వి పనులు చేయాలంటే కష్టమైనపని. అనుమతులు లభించే పరిస్థితిలేదని నీటిపారుదల నిపుణులు చెబుతున్నారు. దీనికితోడు గ్రావిటీ దృష్ట్యా కూడా టన్నెల్ ద్వారా నీటిని తరలించాలనేది ఎన్నో ఏళ్లనుంచి ఉన్న ప్రతి పాదన. ఈ ప్రాజెక్టు ప్రతిపాదిత రూట్లో వన్యప్రాణి సంరక్షణ కేంద్రంఉంది. దీనివల్ల అటవీ,వన్యప్రాణి సంరక్షణ కేంద్రానికి ఎలాంటి ఆటంకం లేకుండా పనులుచేసుకోవచ్చని కేంద్ర పర్యా వరణశాఖ గతంలో అనుమతులు ఇచ్చింది. రక్షిత అటవీ ప్రాంతంకావడంతో మొదట్లో ప్రతిపాదించినప్పటి నుంచికూడా సొరంగం ద్వారానే నీటిని తరలించాలనే ప్రణాళిక ఉంది. 40 సంవత్సరాల కిందటే బీజం ఈ శ్రీశైలం ఎడమగట్టు కాలువ టన్నెల్‌కు దాదాపు నాలుగు దశాబ్దాల కిందటే బీజం పడింది. ఇప్పటివరకు ఆరుసార్లు ప్రాజెక్టు పూర్తికి గడువులు పొడిగించు కుంటూవచ్చారు. ప్రస్తుతం 2026 జూన్ లోపు పూర్తి చేయా లనేది లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ఇన్‌లెట్ వైపు టన్నెల్ నుంచి పెద్దఎత్తున సీపేజీ (ఊట) వస్తుండటంతో పనులు చేపట్టడం ఇబ్బందికరంగా మారినట్లు అధికారులు చెబుతున్నారు. డీవాటరింగ్, డీ సిల్టింగ్ చేసుకుంటూ పనులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రాజెక్టులో సీపేజీని నియంత్రించడం చాలా కష్టంతో కూడుకున్నది. ముఖ్యంగా శ్రీశైలం ప్రాజెక్టు సమీపంలో జరుగుతున్న పనుల్లో ఊట భారీగా ఉంటుంది. ఆ నీటిని తోడిపోస్తూ పనులు చేయడం సవాలుగా మారింది. ●


రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టు అంచనా మరోసారి కూడా పెంచింది. 2017లో రూ. 3,152 కోట్లకు అంచనా వ్యయం పెరగగా.. దాన్నిరూ.4,637 కోట్లకు పెంచింది కాంగ్రెస్ ప్రభుత్వం. నీటి పారుదల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ (ఈఎన్‌సీ)అనిల్ కుమార్ సారథ్యంలో ప్రభుత్వం ఓ కమిటీవేసింది.తిరిగిప్రాజెక్టు (సొరంగం) పనులు ప్రారంభించాలంటే సీపేజీ నివారణ, బోరింగ్ మెషిన్ బేరింగులు ఏర్పాటు చేయాల్సి ఉందని కమిటీ భావించింది. ఇందుకు ముందస్తుగా రూ.50కోట్లను నిర్మాణ సంస్థకు కేటాయించేందుకు ప్రతిపాదించింది. ఈ మేరకు నిరుడు ప్రభుత్వం నిధులు విడుదలచేసింది. అలాగే 2024-25 బడ్జెట్ లో రూ.800కోట్లు ప్రభుత్వంకేటాయించింది. రెండేళ్లలో పూర్తి చేసేలా చర్యలు చేస్తామని నిరుడు జులైలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ప్రస్తుతం నెలకు 300మీటర్ల చొప్పున టన్నెల్ తవ్వాలనేది నిర్మాణ సంస్థ ప్రణాళిక.దానికి తగ్గట్టుగా రెండు, రెండున్నరేళ్లలో ప్రాజెక్టు పూర్తవుతుందని ఇటీవల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో దోమల పెంట వద్ద జరిగిన ప్రమాదంలో చిక్కుకున్న వారిని వెలికితీయడానికి కేంద్ర, రాష్ట్ర విపత్తు బృందాలతో పాటు ఆర్మీ,నేవీ,సింగరేణి,కేంద్ర ప్రభుత్వ రహదారుల విభాగం, జేపీ, నవ యుగలకు చెందిన ఉన్నతాధికారుల బృందం సహాయక చర్యల్లోపాల్గొంటున్నారు. వీరితో పాటు 14మంది ర్యాట మైనర్స్‌ల సేవలను ముమ్మరంగా ఉపయోగిస్తున్నారు. వీరితో పాటు, టన్నెల్‌లో ఉన్నవారి ఆచూకి తెలుసుకునేందుకు స్నిప్పర్ డాగ్స్‌లను కూడా రప్పించారు. ఇప్పటికే డ్యామేజి అయిన కన్వేయర్ బెల్ట్‌కు మరమ్మత్తులు చేప ట్టారు.టన్నెల్‌లో చిక్కుకున్న వారిని వెలికితీ యడానికి అన్ని ప్రయత్నాలను చేస్తున్నట్టు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. సహాయక చర్యలను మరింత వేగవంతం చేయాలని ఆదేశాలిచ్చారు.

# ఈ 'న్యాయం' ఏ సిరాతో?

**ఎ.వి.వి ప్రసాద్**

ఉత్తరప్రదేశ్

ఒక వ్యక్తి నేరం చేస్తే, చేసినట్లు సాక్ష్యాధారాలతో రుజువైతే ఆ వ్యక్తిని శిక్షించాలా! లేక అతడికి చెందిన కుటుంబ సభ్యులందరిని కూడా శిక్షించాలా? ఇప్పటి సంక్షుభిత సమాజంలో ఇదో పెద్ద ధర్మ సందేహం. చట్టాలకు, న్యాయానికి అతీతంగా 'సొంత న్యాయం' అమలు చేసే ప్రభుత్వాలు, రాజకీయ నేతలు ఉన్న చోట మరింత పెద్దగా వినిపించే 'ధర్మసంకటం'. ఈ కృత్రిమ న్యాయానికి అపోహలు, ఆరోపణలే ఆధారాలు. ఇటువంటి అమానవీయ 'న్యాయా'నికేబుల్డోజర్‌న న్యాయం' అనే ముద్దుపేరు కూడా ఉంది. నేరస్తుడో కాదో తేలకుండానే ఆ ఆరోపణలకు గురైన వ్యక్తి ఇంటిని బుల్డోజర్‌తో కూల్చివేయడం ఇటీవల చాలా చోట్ల కనిపిస్తున్న దృశ్యమే. ఈ మధ్య మీడియాలో వచ్చిన ఓ ఫొటో దేశంలో సున్నిత మనస్కులందరిని ఎంతో కలచివేసింది. ఉత్తరప్రదేశ్‌లో ఆక్రమణల తొలగింపు కార్యక్రమంలో భాగంగా బుల్డోజర్లు తమ పూరిల్లు వైపు దూసుకొస్తుండగా ఓ ఎనిమిదేళ్ల బాలిక ఇంట్లోంచి తన పుస్తకాలు తీసుకొని పరుగులు పెట్టిన విడియో, చిత్రం మీడియాలో హల్‌చల్ చేసే సరికి హృదయం ఉన్నవారంతా నోళ్లు నొక్కుకున్నారు. ఇంత అన్యాయమా? అంటూ మెటికలు విరిచారు. 'తప్పు తప్పు' అంటూ చీదరించుకొన్నారు. అది ఆక్రమణో, కాదో అది తేల్చడానికి కోర్టు ఏమంటుందో, చట్టం ఏం చెబుతుందో! అన్నీ వదిలేసి బుల్డోజర్‌ను పంపించేస్తే ఎలా? ఈ ప్రశ్నే అందరి నుంచి వ్యక్తమైంది. అలాగే ఒక వ్యక్తి ఏదో నేరం చేశాడని చెప్పి అతడు ఉండే ఇంటిని బుల్డోజర్‌తో కూల్చివేయడం అదెక్కడి న్యాయం? నేరం చేసింది ఒక రైతే, ఇంటిని కూల్చివేయడం వల్ల అతడి కుటుంబ సభ్యులంతా నిలువనీడ కోల్పోతారు. అంటే నేరం ఒకరిది, శిక్ష మరో నలుగురికి అన్నమాట. ఇలా చేయమని ఏ 'క్రిమినల్ ప్రొసీజర్ కోడ్' చెబుతుంది? ఏ శిక్షా స్మృతిలో ఉంది. చెప్పనప్పుడు కొన్ని ప్రభుత్వాలు, కొందరు పోలీసులు అలా వ్యవహరిస్తే అది చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడమే అనుకోవాలి కదా! ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్‌లో ఇళ్ల కూల్చివేతపై గత మంగళవారం (1,ఏప్రిల్) సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రభుత్వ తీరు అమానుషమనీ, చట్టవిరుద్ధమనీ తీర్పు చెప్పింది. బాధిత కుటుంబాలకు ఆరు వారాల లోగా రూ. 10లక్షల చొప్పున పరిహారం చెల్లించాలని కూడా ఆదేశించింది. ప్రభుత్వ తీరు దిగ్భ్రాంతికి గురి చేసిందని అంటూ నివాస భవనాల కూల్చివేత ఒక ఫ్యాషన్ కాకూడదని హితవు పలికింది. బాధితులు కోర్టుకు వెళ్లి, విచారణలు జరిగి, నిజం నిరూపణ అయితే ఇలాంటి తీర్పులే వస్తాయి. కానీ కొందరు బాధితులకు న్యాయసహాయం కోరే అవకాశమైనా ఉండదు. మరి వారేం చేయాలి? బుల్డోజర్ల కింద చితికి పోవలసిందేనా? రాజకీయ నాయకుడుగా మారిన గ్యాంగ్‌స్టర్ అతీక్ అహ్మద్ ఇంటిని ప్రభుత్వం 2021లో బుల్డోజర్‌తో కూల్చివేసింది.



కూల్చివేతలు

అతడిపై వచ్చిన ఆరో పణలు న్యాయమో, అన్యాయమో చర్చించడం లేదు. అది కోర్టులు చేయవలసిన పని. కానీ ఒక లాయర్, ఒక ప్రొఫెసర్, మరో ఇద్దరు మహిళలు కూడా ఆ ఘటనలో నిర్వాసితులయ్యారు. వారికి అతీక్‌కు ఎలాంటి సంబంధం లేదు. తర్వాత అతీక్‌ను పోలీసులు ఎన్‌కౌంటర్ చేశారు. అయితే అది వేరే విషయం. బాధితులందరూ విద్యావంతులు కావడంతో సుప్రీంకోర్టు దాకా వెళ్లారు. చివరికి న్యాయం జరిగింది కానీ 'బుల్డోజర్ న్యాయం' ఆగుతుందా? అనేది మరో ధర్మసందేహం. నిజానికి ఈ బుల్డోజర్ జాడ్యం ఇప్పుడు దేశమంతా కలకలం సృష్టిస్తోంది. అధికారంలో ఉన్న రాజకీయ నాయకులకు ఎవరైనా వ్యతిరేకమైతే వారి ఇళ్ల వైపు బుల్డోజర్లు కదులుతాయనే భయం కూడా పెరిగిపోతోంది. గుజరాత్, తర్వాత ఉత్తరప్రదేశ్, ఆ తర్వాత మహారాష్ట్ర, బీహార్ ఇలా.. అనేక రాష్ట్రాలలో ఈ బుల్డోజర్ ఉదంతాలు తరచుగా వెలుగు చూస్తూనే ఉన్నాయి. యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ కైతే 'బుల్డోజర్ బాబా' అనే పేరు కూడా వచ్చేసింది. అటువంటి బాబాలు ఇప్పుడు చాలా రాష్ట్రాల్లోనే కనిపిస్తున్నారు. నేరాలకు శిక్షణా బుల్డోజర్లు ఉపయోగించడాన్ని సుప్రీంకోర్టు ఇంతకుముందు కూడా పలుమార్లు తప్పుపట్టింది. నిర్మాణరంగానికి పరిమితమైన సాధనాన్ని రాజకీయ ఆయుధంగా ప్రయోగించడం అమానుషమని సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ కూడా గతంలో పలుమార్లు పేర్కొన్నారు.చట్టబద్ధమైన పాలన జరుగుతున్న సమాజంలో బుల్డోజర్ న్యాయం ఆమోదయోగ్యం కాదని కూడా ఆయన హితవు పలికారు. ప్రజల నివాసాల రక్షణ, భద్రతవారి ప్రాథమిక హక్కుల కిందకు వస్తాయనీ, వాటిని కూల్చివేసే అధికారం ప్రభుత్వాలకు లేదనీ, ఓ కేసువిషయంలో ఆయన తీర్పుచెప్పారు. అనుమతి ఇచ్చిన అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని ఆ తీర్పులో ఆయన చెప్పారు. ఇటు ఇలాంటి తీర్పులు, విచారణలు జరుగుతూనే ఉన్నాయి. అటు బుల్డోజర్లు కూడా కదులుతూనే ఉన్నాయి. ఢిల్లీలోని జహాంగీర్ పురి, మధ్యప్రదేశ్‌లోని ఖర్గోన్, బీహార్‌లోని పాట్నా, ఇంకా మరికొన్ని చోట్ల గతంలో సంచలనాత్మక కూల్చివేత ఘటనలు వెలుగు చూశాయి. నేరానికి తగిన శిక్షవిధించడం వేరు, కక్షసాధింపు చర్యవేరు. ఈ రెండింటి మధ్య వ్యత్యాసం చాలా ఉంది. కానీ ఆ రెండూ ఒక్కటే అనుకునేలా చేయడమే బాధాకరం. సమాజంలోని వ్యక్తులకు జీవించే, నివాసం ఉండే చట్టబద్ధమైన హక్కులకు గండికొడితే అశాంతి పెరిగిపోయి అల్లర్లకు దారితీయడం అనాగరికమే కదా! పాలకులు, అధికారులు ఆలోచించాలి. మానవహక్కుల ఉల్లంఘన ఏ కోణం నుంచి చూసినా అవాంఛనీయమే. బుల్డో జర్ న్యాయానికి ఎంత త్వరగా స్వస్తి పలికితే సమాజానికి అంత మంచిదని గ్రహించాలి. ప్రజాప్రతినిధులు ప్రజలయోగక్షేమాల కోసం పనిచేయాలి గాని వారిని మరింత సంక్షోభంలోకి నెట్టివేయకూడదు కదా! ●

# పుతిన్‌తో దోస్తీకి ట్రంప్ తహాతహా!

**గన్ని మోహన్**

అమెరికా

ప్రపంచ దేశాల్లో ప్రకంపనలు సృష్టిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ జాన్ ట్రంప్ సుంకాలుషురూ చేసారు. ఈక్రమంలో ఆయన మిత్ర దేశాలను సైతం వదలలేదన్నది తెలిసిందే. అసలు జనమే లేని పదికి పైగా దీవులపైనా ట్రంప్ యంత్రాంగం 10శాతం సుంకాలను ప్రకటించిందంటే ఎంతటి వాణిజ్యాపేక్ష కనిపిస్తున్నదో అర్థం అవుతుంది. ఈక్రమంలో భారత్‌పై కొంత మెతక వైఖరి చూపించినట్లు కనిపిస్తున్నా ఇతర ప్రపంచ దేశాలపై అమెరికా సుంకాలు విధించడం బహుశా ప్రపంచ చరిత్రలో ఇదే మొదటి సారేమోనని అనిపిస్తోంది. అన్నింటికంటే వింతగొలిపే అంశం ఏమిటంటే జనావాసాలులేని పది ద్వీపకల్ప దేశాలపైనా 10శాతం సుంకాలు విధించారంటే ట్రంప్ కార్యాచరణ మొత్తం ఆయన సన్నిహితుడు డోజ్ చీఫ్ ఎలాన్ మస్క్ మార్గదర్శకత్వంలోనే నడుస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే కోతలతో దడపుట్టిస్తున్నమస్క్ వైఖరి రానురాను పాలనలో జోక్యం చేసుకుంటే భారీ ముప్పు తప్పదన్న సంకేతాలు ఉన్నప్పటికీ ట్రంప్ మాత్రం మస్క్ కనుసన్నల్లోనే కొనసాగుతున్నారు. అలాగే గడచిన వంద సంవత్సరాల చరిత్రలో అమెరికాను పాలించిన ఏ రిపబ్లికన్,డెమొక్రాట్ అధ్యక్షుడు కూడా ఇలాంటి సుంకాల కార్యాచరణ అమలు చేయలేదు. ఇప్పుడు అందరికీ భిన్నంగా వ్యవహరిస్తూ డొనాల్డ్ ట్రంప్ ఈసుంకాలను ప్రకటించారు. అంతే కాకుండా యేయే దేశంపై ఎంతెంత వసూలు చేస్తామన్నది కూడా టేబుల్‌ను స్వయంగా ప్రదర్శించడం గమనార్హం. అన్నింటికంటే ఆశ్చర్యం కలిగించే అంశం ఏమిటంటే శాశ్వత శత్రువుగా కొనసాగుతున్న దేశాల్లో అత్యంత కీలకమైన రష్యాపై ఈ ట్రేడ్‌వార్‌లో ఎలాంటి సుంకాలు ప్రకటించకపోవడం గమనార్హం. ట్రంప్ ప్రకటించిన జాబితాలో పుతిన్‌కు మినహాయింపు నిచ్చారు.దీనికి వైట్‌హౌస్ వర్గాలుకూడా కొత్త భాష్యం చెపుతున్నాయి. ఉక్రెయిన్ యుద్ధంపై మధ్యవర్తిత్వం వహించడం ఒకటి. మరోవైపు ఇప్పటికే రష్యాపై ఆంక్షలు కొనసాగుతున్నాయని అందువల్ల కొత్తగా విధించాల్సిన అత్యవసరం ఏమిటేదని పేర్కొంటున్నాయి. వినడానికి సర్దుబాటు ధోరణిగానే కనిపిస్తున్నా ట్రంప్ రెండోసారి ఎన్నికైనప్పటి నుంచి పుతిన్ దోస్తీ కోసం తహతహలాడిపోతున్నారన్నది సత్యం. అన్నింటికంటే భిన్నంగా ఉక్రెయిన్‌లో యుద్ధం ముగించేందుకు సిద్ధపడకపోతే రష్యా నుంచి వచ్చే చమురుపై అదనపు సుంకాలు ఉంటాయని కూడా హెచ్చరించిన ట్రంప్ అసలు రష్యా ప్రస్తావనే తీసుకురాలేదు.ఇప్పటికిప్పుడు జాబితాను చూస్తే చైనా, భారత్, జపాన్,యూరోపియన్ యూనియన్లు ఉన్నాయి. వీటితోపాటు రష్యా నుంచి కూడా కొన్ని దిగుమతులున్నాయి. బద్ధశతృవులుగా ఉన్నప్పటికీ రష్యా నుంచి అమెరికా మరింతగాఎక్కువ వాణిజ్యం చేస్తోంది. మారిషస్ లేదా బ్రూనే దేశాలకు సైతం సుంకాలు విధించిన ట్రంప్‌రష్యాను మినహాయించడం వెనుక అంతుబట్టని రహస్యం ఏమిటన్న అంశంపై



డొనాల్డ్ ట్రంప్

ఇప్పుడు ఆయన ప్రత్యర్థులు దుర్భిణీవేసి మరీ శోధిస్తున్నారు. యుద్ధం ఎదుర్కొంటున్న ఉక్రెయిన్‌పైనా అమెరికా 10శాతం సుంకాలువిధించింది. అటువంటిది రష్యాపై ఎందుకు విధించలేదన్న వాదన ఇప్పుడు అమెరికాలోనే కాకుండా ప్రపంచ దేశాల్లో చర్చకు వచ్చింది. ఉక్రెయిన్‌తోపాటు రష్యా సమాఖ్య మాజీ దేశాలు ఉజ్బెకిస్థాన్, కజికిస్థాన్ వంటి వాటిపైనా ఈ ఆంక్షలుప్రకటించిన ట్రంప్ రష్యాను పక్కనపెట్టారు. యుద్ధం ముగించి శాంతి చర్చలకు రాకపోతే అమెరికాకు వచ్చే రష్యా దిగుమతులపై 25శాతం సుంకాలు అదనంగా విధిస్తామని హెచ్చరించారు.ఇప్పటికే ఉన్న సుంకాలకు అదనంగా ఈ సుంకాలుంటాయని కూడా చెప్పారు. అలా కాకూడదంటే నెలరోజుల లోపు రష్యా కాల్పుల విరమణకు సిద్ధం కావాలన్న షరతును కూడా విధించిన ట్రంప్ హఠాత్తుగా ఇలా మారిపోయాంరెందుకన్న ప్రశ్నలు ఇప్పుడు అన్నివర్గాలను చుట్టుముడుతున్నాయి. వాస్తవానికి ఎన్నికలైన మరుక్షణం నుంచీ ట్రంప్ పుతిన్ జపం చేయడం మనం చూస్తూనేఉన్నాం. పుతిన్‌తో తనకు మంచి సంబంధాలున్నాయని, తనకు మంచి మిత్రుడని, తాను గంటసేపుపైగా పుతిన్‌తో మాట్లాడానని ఆయనే స్వయంగా తన సోషల్ మీడియా ట్రూత్‌లో నిజాలు వెల్లడించారు. అప్పటి నుంచి సమయం సందర్భం వచ్చినపుడల్లా పుతిన్‌ను వెనకేసుకు వస్తూనే ఉన్నారు. అయితే పుతిన్ మాత్రం ఏమాత్రం బెణకలేదు. సరికదా మరికొన్ని షరతులు విధిస్తూ అల్టీమేటం ఇచ్చారు. దీనితో ట్రంప్‌కు కోపం వచ్చినా ఉక్రెయిన్ కారణంగా కొంతమెతక వైఖరితోనే కొనసాగారు. మరీవిచిత్రం ఏమిటంటే అమెరికాను తరచూ హెచ్చరిస్తూ వస్తున్న నియంత కిమ్‌జాంగ్ ఉన్ దేశం ఉత్తర కొరియా కూడా ఈ జాబితాలో లేదు. బెలారస్,క్యూబాలపై ఆంక్షలు ఉన్నప్పటికీ ప్రస్తుతం ఈ ప్రతీకార సుంకాల జాబితాలోలేవు. ఇరాన్, సిరియాల్లో మాత్రం అధిక సుంకాల వత్తిడిని ఎదుర్కొంటున్నాయి.ప్రతీకార సుంకాల పరంగా ఇరాన్‌పై పదిశాతం, సిరియాపై 40 శాతం సుంకాలు విధించినట్లు ట్రంప్‌చెప్పుకొచ్చారు. అధ్యక్ష పగ్గాలు చేపట్టక ముందు నుంచి ట్రంప్ చెపుతున్న కెనడా, మెక్సికో దేశాలపై 25 శాతం ప్రతీకార సుంకాలని ప్రకటించిన ట్రంప్ కెనడా ఇంధనంపై కొంతమేర తగ్గించారు. ముఖ్యంగా అమెరికాను ముందు నుంచీ కూడా నువ్వెంత అంటే నువ్వెంత అన్నట్లు ఢీకొంటున్న చైనాపై ప్రతీకార సుంకాల రూపంలో మొత్తం 54 శాతం విధించారు. ఇప్పటికే 20శాతం సుంకాలు ఎదుర్కొంటున్న చైనా అక్రమ ఫెంటనిల్ సరఫరా చేస్తున్నదని నిర్ధారణ కావడంతో అదనంగా 34శాతం సుంకం విధించింది. దీనితో చైనాపై అమెరికా విధించే మొత్తం ప్రతీకార సుంకం 54 శాతానికి పెరిగింది. రష్యా పట్ల పుతిన్ అనుసరిస్తున్న వైఖరిని చూస్తుంటే అధ్యక్ష ఎన్నికల్లో రష్యా ప్రమేయం ఉందన్న డెమొక్రాట్ల వాదనకు మరింత బలం చేకూర్చేదిగా ఉంది. ప్రత్యర్థుల దాడులకు ఒక్క అమెరికా అధ్యక్షుడే జవాబుదారి కాక తప్పదు. ●

# 'ట్రంపరితనం'లో కొత్త పుంతలు!

**బి.లలితానంద ప్రసాద్**

అగ్రరాజ్యం అమెరికాను అభాసుపాలు గావించడంలో టెంపర్ ట్రంపు తన రెండవ టర్మ్‌లో అనుదినం కొత్త పుంతలు తొక్కుతున్నారు. ఈరెండున్నర నెలలోనే యావత్ ప్రపంచానికి తన విరాట్ వికృతరూపం వివిధ రూపాల ప్రదర్శించారు. ఇకముందు ఎన్నెన్నో విధాల ప్రదర్శిస్తారనటంలో సందేహంలేదు.వివరణ చర్విత చరణం అవుతుంది. అయితే ప్రతిదీ ప్రపంచాన్ని అంతటినీ కకావికలు గావించేది, ప్రకంపనలు సృష్టించేది గావటం ఆయనకే ప్రత్యేకం. ఈ నడుమ ప్రతి సందర్భంలో మీడియాలో వచ్చే ఏకపక్ష వార్తలు, వ్యాఖ్యలు, సంపాదకీయాలు, కార్టూన్లు, చర్చోప చర్చలు వగైరాలు అన్ని ప్రతికూలంగానే ఉండడం గమనార్హం. అవి చాలావరకు వాస్తవాలే. వివరించాల్సిన అవసరం లేదు. అవన్నీ పచ్చినిజాలు కాబట్టి. ఇదే సందర్భంలో అనేకులు పూర్తిగా విస్మరించిన ట్రంప్ మరో పార్శ్వాన్ని కూడా తప్పక పరిగణలోకి తీసుకోవాలి. తద్వారానే నిష్పాక్షికంగా ఆయన్ని, ఆయనపాలన తీరును రాగద్వేషాలకు అతీతంగా, వాస్తవాల ప్రాతిపదికపై అంచనా వేయడానికి వీలవుతుంది. ఈ క్రమంలో ముందుగా గమనంలోకి తీసుకోవాల్సింది అతని ఎన్నికల ప్రణాళిక, వాగ్దానాలు. ప్రజాస్వామ్యంలో ఏ ఎన్నికైన నేతకైనా తొలి ప్రాధాన్యత తన పార్టీ ప్రణాళిక అమలుపరచడం. ఎన్నికలప్పుడు ఆయన ఇచ్చిన హామీలు, వాగ్దానాలు అమలుపరిచే ప్రయత్నాన్ని ఎవరైనాఎలా తప్పు పట్టగలరు?.అక్కడి ప్రజలు ఆయన్ని ఎన్నుకున్నది అందుకే కదా!.ఉదాహరణకి అక్రమ వలసదారుల తరలింపు. అందులో తప్పేముంది? అందుకు పాటించిన విధానం ఆమోదయోగ్యమైనది కాకపోవచ్చు. వీరి కారణంగా దేశీయంగా ఉద్యోగ అవకాశాలకు గండిపడి అక్కడే నిరుద్యోగుల బ్రతుకులు బజారుపాలు అవ్వడం నిజమేకదా!. వారిని ఆదుకోవాల్సిన బాధ్యత అక్కడ ప్రభుత్వ నేతగా ఆయనపై ఉంటుంది కదా!. ఆ బాధ్యత నెరవేర్చడం తప్పు ఎలా అవుతుంది?.ఇలాంటివే మిగతావి. అలాగే సుంకాలకు సంబంధించి ఏ దేశ పాలనాధినేత అయినా ముందుగా తన దేశ ప్రయోజనాలనే కదా చూసేది. ఈ ప్రక్రియలో ఎన్నికల వాగ్దానంలోనే చెప్పారు కదా! ఆయన సుంకాల గురించి తాను చేపట్టబోయే చర్యల గురించి. తన దేశీయ, విదేశీ వాణిజ్య, ఆర్థిక వ్యవస్థల్ని చక్కదిద్దుకునే, కాపాడుకోవడానికి తగిన చర్యలు గైకొనటం అందుకు సంబంధించిన విధానం నిర్ణయాలు తీసుకోవటం అన్నివైపుల నుండి ఆరోపిస్తున్నట్లు తప్పు ఎలాఅవుతుంది? ఏ దేశాన్ని ఆ దేశం తనని తాను కాపాడుకోకుంటే ఎవరు వచ్చి కాపాడతారు?. నిర్ణయాల పరిణామాలకి ప్రతిఫల సానుకూల, ప్రతికూలతలని తప్పక ఆయనతోపాటు ఆ దేశ ప్రజలు అనుభవిస్తారు.ఈ సందర్భంగా అమెరికా విదేశీ వాణిజ్యం అన్ని ఖండాల్లోని వివిధ దేశాల తోటి కలిగిన లోటు,మిగులు వస్తువులకు సంబంధించిన 2024 సంవత్సర యూఎస్ సెన్సెస్ బ్యూరో వారి గణాంకాలు దీనిని స్పష్టం చేస్తున్నాయి. ఇవి ఆయా దేశాలతో అమెరికా వాణిజ్యానికి సంబంధించిన గణాంకాలు అక్కడ వాస్తవ పరిస్థితులకు అద్దంపడతాయి. తూర్పు ఏషియా దేశాలైన చైనాతో 295 బిలియన్ డాలర్లు(బి.డా), తైవాన్తో 74 బి,డా, జపాన్తో 68 బి.డా, దక్షిణ కొరియా 66, థాయిలాండ్ 46, మలేషియా 25, ఇండోనేషియా 18, వియత్నం 123 బిలియన్ డాలర్లు. ఒక్క హాంకాంగ్ 22 బి. డాలర్లు,ఆస్ట్రేలియా 18 బిలియన్ డాలర్లు మాత్రమే మిగులు. అతి పెద్ద ప్రాంతీయ భాగస్వామ్య దేశాలతోనూ అమెరికా వాణిజ్య లోటు గణనీయమైనది. లోటులో రెండో స్థానం గల మెక్సికోతో 172, కెనడాతో 63, మధ్యప్రాచ్యం/ ఆఫ్రికా/ సౌత్ ఏషియా దేశాలైన ఇజ్రాయిల్, ఇరాక్‌తోను లోటు వాణిజ్యమే. ఒక యూఏఈతో మాత్రం 19 బిలియన్ డాలర్లమిగులు. ఇండియా 46.ఇక యూరోప్ మధ్య ఆసియా, ప్రాంతీయ భాగస్వామ్య దేశాలతో లోటు స్విట్జర్లాండ్తో 38, ఇటలీ 44, ఐర్లాండ్ 87, ఫ్రాన్స్ 16, జర్మనీ 85 బి. డా. అక్కడ ఒక్క నెదర్లాండ్తోనే 56 బి. డాలర్ల విదేశీ వాణిజ్య మిగులు. ఇంతటి తీవ్ర విదేశీ వస్తు వాణిజ్య లోటును అమెరికా తట్టుకోగలుగుతుంది అంటే కొంతమేరకైనా అక్కడి సర్వీస్ సెంటర్ ప్రాబల్యం




వలన మాత్రమే సాధ్యమవుతుంది. అయినప్పటికీ అక్కడ మొత్తం మీద 2024లో విదేశీ వాణిజ్యలోటు 918 బిలియన్ డాలర్లు. ఇలాంటి ఆర్థిక వాణిజ్య గడ్డు పరిస్థితులు సహజంగానే అక్కడ పాలకులపై వారి అధినేతపై విపరీతమైన ఒత్తిడి తెస్తాయి. పరిష్కార మార్గాలపై అన్వేషణకై నిరంతరం ప్రయత్నిస్తూనే ఉంటారు. సంక్షోభాలు, విపత్కర పరిస్థితులలో నిర్ణయాలు కఠోరంగానే ఉంటూ ఉంటాయి. ఎలాంటి పరిస్థితుల్లోనైనా, ఎంతటి అనివార్య కఠిన నిర్ణయాలు తీసుకున్నా అవి ఉభయ దేశాలలోని సామాన్య ప్రజల దీర్ఘకాల ప్రయోజనాలకు ఏమాత్రం హాని కలిగించరాదు అనేది విస్మరించకూడదు. అసలు లోటు అంటేనే ఆ దేశీయులు విదేశీయుల వాస్తు సామాగ్రివిశేషంగా కొంటున్నారని. ప్రపంచంలో ఎక్కడ ఏ యుద్ధం ప్రారంభమైనా, జరిగినా,జరుగుతున్నా అందుకు ప్రత్యక్ష పరోక్షహస్తం అమెరికాదే అనేది బహిరంగ రహస్యం. అసలు అక్కడపాలన సాగించేది వెపన్స్‌లాబీ అంటుంటారు. పరస్పర యుద్ధాల్లో ఇరు పక్షాలకు ఆయుధాల సామాగ్రి సరఫరాచేసి తమ పబ్బం గడుపుకుంటూ తమాషాలు చూసే నైజం ఆ దేశానికి అనాదిగా వెన్నతో పెట్టిన విద్య. అయినప్పటికీ ఇంత చరిత్ర కలిగి తన ఎన్నికల సందర్భంగా దీర్ఘకాలంగా కొనసాగుతున్న రష్యా, ఉక్రెయిన్ల మధ్య యుద్ధం తానుఎన్నికైన 24 గంటల లోపల ఆపుతాను అనటం ఎవరైనా ఊహించగలరా?. అలా అనడం, అన గలగటం ఒక్క ట్రంప్కేసాధ్యం. అందుకు తన వంతు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాడు. అవి ఎంతవరకు సఫలీకృతం అవుతాయనేది వేరే విషయం. యుద్ధాలు సమసిపోవాలని శాంతి వెల్లివిరియాలని ఆశించటం ఆ దేశపు అనాదిగా గల తాత్విక పునాదులు ఎరిగిన ఎవరైనా కలలోనైనా ఊహించగలరా?. అందులో పూర్తి నిజాయితీ ఎంత వరకు అన్నది ఆయన అంతరంగానికి తెలియాలి. పైగాఒక ప్రక్క గ్రీన్‌ల్యాండ్, గాజా, పనామా, ఉక్రెయిన్ ఖనిజ వన రులు లాంటి అనేకంపై కన్నేసి, పొరుగు దేశాలైన మెక్సికో, కెనడాలపై కలిపేస్తానని దాష్టికం చలాయిస్తూ ప్రవచనాలు ప్రబోధించడం ట్రంప్ నిజాయితీకి కొలబద్ద. అన్నింట అగ్రరాజ్యాన్ని ఢీకొనే చైనా సైతం ఈ విషయంలో తక్కువేమీ తినలేదు. చైనా కనీసం 18 దేశాలతో పేచీలు పెట్టుకుంది. ఇండియా సరిహద్దుల్లో ఉద్రిక్తతలకు నిరంతరం ఆజ్యం పో స్తూనే ఉంది. 2027 కల్లా తైవాన్ను చేజిక్కించుకోవడానికి, ఏషియాలో అమెరికా దాని మిత్రరాజ్యాల ప్రాబల్యానికిగండి కొట్టాలని తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఇందుకోసం వేగంగా సైన్యాన్ని సన్నద్ధం చేస్తుంది. గత 12 సంవత్సరాలలో తన రక్షణ బడ్జెట్‌ను రెట్టింపుకు మించి పెంచటం ప్రపంచ ఆధి పత్యం కోసం చైనా ఎంతగా తహతహలాడుతుందో కళ్లకు కడుతుంది. పైపెచ్చు చైనా దాని చంకలోని పాకిస్తాన్ వలన భారత్‌కు రెండు వైపులా ప్రమాదకర పరిస్థితులు పొంచి ఉండడంతో ఇటీవల బడ్జెట్ కేటాయింపులు 9.53 శాతం పెంచక తప్పలేదు. మన ఆయుధాల ఆధునీకరణకు 1.48 లక్షలకోట్లు ప్రత్యేకిస్తే అందులో 75శాతం దేశీయంగా ఖర్చుచేయడానికి నిర్ణయించడం గమనార్హం. ప్రజాస్వామ్యంలో ఎలాంటి ప్రజలకు అలాంటి ప్రభుత్వాలు లభిస్తాయి అనేది నానుడి. అగ్రరాజ్యంగా ఎంతో ఖ్యాతిగాంచిన అమెరికాలో 75 ఏళ్ల పైబడిన వారు గత రెండు మూడుసార్లు అధ్యక్షుడిగా ఎన్నిక అవుతున్నప్పుడు అక్కడి మధ్య వయస్కులు, యువత, విద్యావంతుల, మేధావులకు రాజకీయాలలో ఎంతగా భాగస్వామ్యం ఉన్నదో, అది ఎటువంటి,ఎంతటి పురాతనప్రజాస్వామ్య దేశమో,వారి విజ్ఞత ఏపాటిదో తెలుపుతుంది. రాజకీయాలంటేనే ఎందుకు పనికిరాని వారికి చివరి అవకాశం అని ఎవరోఅన్నది బాగా వంట పట్టించుకున్నట్లు అనుదినం విశ్వవ్యాప్తంగా ఏరికోరి ఎంచుకున్న ప్రభుత్వాలు ప్రతి చోట ఎవరికి వారు తమదైన ప్రత్యేకతీరులో నిరూపి స్తూనే ఉన్నారు. మంచి చెడ్డలు ఆలోచించి దిశానిర్దేశం చేయగల నిజమైన ఆలోచనాపరులు పౌర సమాజం పోకడల గురించి పట్టించుకోకపోవటం వలన ఎందుకు కొరగానివారంతాఅన్ని చోట్ల రాణిస్తున్నారు. రాజకీయాలను వెనక నుండి నడిపేస్తూ, సంపాదన కోసం అర్రులుచాస్తున్నారు కానీ మానవాళి దైనందిన విపత్కర జీవనాన్ని, శ్రేయస్సును కాపాడగల రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. ఫలితంగా మానవాళి అంతా అపరిమితంగా అవస్థల పాలవుతోంది అంతకంతకు అనుదినం.వీటినుండి విముక్తికివేయికళ్లతో నిరీక్షిస్తుంది అనుక్షణం.ఈనిరీక్షణ ఏనాటికైనా ఫలించేనా!?. ●

# యుఎస్‌లో 20 వేలమంది రెవెన్యూ ఉద్యోగుల కోత

**వాషింగ్టన్, ఏప్రిల్ 5:** అమెరికాలో ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్యను తగ్గించడమే లక్ష్యంగా పెట్టుకున్న ట్రంప్ యంత్రాంగం తాజాగా రెవెన్యూ విభాగంలో సంస్కరణలకు సిద్ధమైంది. పునర్ వ్యవస్థీకరణలో భాగంగా 20 నుంచి 25శాతం సిబ్బందికి లేఆఫ్‌లు ఇవ్వనున్నట్లు యుఎస్ ఇంటర్నల్ రెవెన్యూ సర్వీస్ అధికారులు వెల్లడించారు. వీరిలో ముందుగా పౌర హక్కుల కార్యాలయ ఉద్యోగులపై వేటు పడుతున్నట్లు తెలిపారు. ఈమేరకు సిబ్బందికి మెయిల్స్ వెళ్లాయన్నారు. ఖర్చులు తగ్గించుకోవడంలో భాగంగా వివిధ ప్రభుత్వ రంగాల్లో ఉద్యోగాలకు కోత విధిస్తున్న అమెరికా సర్కారు ఆదేశాలమేరకు యుఎస్ ఇంటర్నల్‌రెవెన్యూ సర్వీస్ ఉద్యోగాల తొలగింఉనకు సిద్ధమయింది. ఫలితంగా రెవెన్యూ విభాగానికి చెందిన బహుళ కార్యాలయాలు ఉద్యోగాల్లోని సిబ్బందిపై వేటుపడనుందని రెవెన్యూ ఉద్యోగులకు పంపిన మెయిల్స్ లో పేర్కొన్నారు. పౌర హక్కుల కార్యాలయంనుంచి 75శాతం మందిని తొల గిస్తామని మిగిలిన ఉద్యోగులనుప్రత్యేక కార్యా లయం కిందకు మారుస్తామని దశలవారీగా తొలగింపులు జరుగుతాయని అందులో తెలిపారు. కాగా ఫెడరల్ వర్క్‌ఫోర్స్ నుంచి ఇప్పటికే రెండులక్షలమంది కార్మికులు ఉద్యోగాలు కోల్పోయారు. ప్రభుత్వ ఉద్యోగాల కోతల్లో భాగంగా ట్రంప్ యంత్రాంగం ఇటీవల అక్కడి ఆరోగ్య విభాగంపై కొరడా ఝుళిపించింది. ఇందులో భాగంగా 10వేల మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు ఆరోగ్యశాఖమంత్రి రాబర్ట్ ఎఫ్ కెన్నడీజూనియర్ ప్రకటించారు. తద్వారా ఏడాదికి దాదాపు 1.8 బిలియన్ డాలర్లు ఆదా అవుతుందన్నారు. కార్మికశక్తిని 82 వేలనుంచి 62 వేలకు తగ్గించనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఉద్యోగాల తొలగింపునకు ట్రంప్ సర్కారు బై అవుట్‌ను అస్త్రంగాచేసుకుంది. ఈ మేరకు ఒక ఈ మెయిల్ 20 లక్షలమంది ఉద్యోగులకు వెళ్లింది. స్వచ్ఛందంగా ఉద్యోగాలను వదులుకొంటే ఎనిమిదినెలల జీతం ఇస్తారని అందులో ఉంది. ఉద్యోగాలు మానేద్దామని అనుకుని ఆగిపోయినవారు దీనిని ఎంచుకోవచ్చు అని విజయవంతంగా అమలయితే అమెరికా ప్రభుత్వ ఖర్చులు ఏటా 100 బిలియన్ డాలర్ల వరకూ తగ్గుతాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు.



## మరేం పర్వాలేదు.. బిలియనీర్లమైపోతాం..

### మార్కెట్లపతనంపై డొనాల్డ్ ట్రంప్

డొనాల్డ్‌ట్రంప్ ట్యారిఫ్‌ల ధాటికి ప్రపంచ వ్యాప్తంగా స్టాక్ మార్కెట్లు కుదేలయ్యాయి. అగ్రరాజ్యమార్కెట్లుకూడా వీటిలో భాగమే. మరోవైపు ఈ ఆర్థిక అనిశ్చితులతో మాంద్యం తప్పదన్న భయాలు కూడా వెంటాడుతున్నాయి. అధ్యక్షుడు ఈపరిణామాలపై స్పందిస్తూ ట్యారిఫ్‌లపై తన నిర్ణయం మరోసారి సమర్థించుకున్నారు. అమెరికా సుసంపన్నం కావడానికి ఇదే సరైన తరుణమన్నారు. మార్కెట్లపతనంపై ఆయన ట్రూత్‌సోషల్‌మీడియా ఖాతాలో పోస్టు పెట్టారు. అమెరికాలోకి చాలా మంది ఇన్వెస్టర్లు వస్తున్నారు. పెదనద మొత్తంలో పెట్టుబడులు పెడుతున్నారు. దీనిపై నా విధానాల్లో ఎలాంటి మార్పుఉండదు. మునుపెన్నడూలేనివిధంగా ధనవంతులు కావడానికి ఇదే గొప్ప సమయం అని ట్రంప్ అన్నారు. పెద్ద వ్యాపారులు ఎవరికీ ఆందోళనలేదు. వారు ఇక్కడే ఉంటారని వారికి తెలుసు. మన ఆర్థికవ్యవస్థను మరింత బలోపేతంచేసే అంవంపై వారు దృష్టిపెట్టారు. ఇదే చాలాముఖ్యం అని ట్రంప్ మరోపోస్ట్‌లో వెల్లడించారు. భారత్‌స హా పలుదేశాలపై ట్రంప్ సుంకాలమోతమోగించిన సంగతి తెలిసిందే. దీనితో ట్రేడింగ్‌లోభారీగా క్షీణించాయి. డోజోన్స్ 5.5శాతం, ఎస్అండ్‌పి 500 సూచీ 5.97 శాతం మేర నష్టాలపాలయ్యాయి. ఈరెండు రోజుల్లో అమెరికా మార్కెట్ విలువ ఏకంగా ఐదు లక్షలకోట్ల డాలర్లమేర తగ్గిపోయింది. ఈ పరిణామాలు ఆర్థిక మాంద్యానికి దారితీస్తాయని ఇప్పటికే పలువురు నిపుణులు అంచనా వేస్తున్నారు.

## ధరల బెంగతో స్టోర్లకు అమెరికన్లు పరుగులు

చిన్నా, పెద్దా తేడా లేకుండా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాల మోత మోగించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే అధిక ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కొంటున్న అగ్రరాజ్యంలో ఈ నిర్ణయంతో అనేక వస్తువుల ధరలు మరింత ప్రియం కానున్నాయి. దీంతో అమెరికన్లు స్టోర్లకు క్యూ కడుతున్నారు. ధరలు పెరగకముందే వస్తువులు కొనుగోళ్లు చేపడుతున్నారు. ముఖ్యంగా ఎలక్ట్రానిక్ ఉత్పత్తులకు గిరాకీ పెరిగింది. తైవాన్‌పై ట్రంప్ 32 శాతం సుంకాలు విధించడంతో ఆ దేశం నుంచి దిగుమతి అయ్యే ఎలక్ట్రా నిక్ ఉత్పత్తుల ధరలు పెరగనున్నాయి. దీంతో ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్లు, కెమెరాలకు ప్రస్తుతం డిమాండ్ పెరిగింది. కార్లు, ఇతర గృహోపకరణాలకు కూడా పెద్దఎత్తున ఆర్డర్లు



వస్తున్నాయని ఆయా కంపెనీలు చెబుతున్నాయి. 'యేడాది కాలంగా కొత్త ల్యాప్‌టాప్ కొనాలని చూశా. తైవాన్ బ్రాండ్ కావాలని ఆశపడ్డా. ఇప్పుడు ధర పెరగనుండటంతో అధ్యక్షుడు సుంకాలలు ప్రకటించిన రోజే ల్యాప్‌టాప్‌కు ఆర్డర్ పెట్టా' అని టెక్సాస్‌కు చెందిన యువకుడు జాన్ గుటిరెచ్ వెల్లడించారు. ఈ సుంకాల కారణంగా అమెరికాలో నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరుగుతాయని ఇప్పటికే ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే నిరుద్యోగ సమస్య, ద్రవ్యోల్బణం వల్ల కుదేలవుతున్న అగ్రరాజ్య ఆర్థిక వ్యవస్థకు ఇది మరింత విఘాతం కలిగించనుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిణామాలు మాం ద్యానికి దారితీయొచ్చని అనుమానిస్తున్నారు.

ఇదిలా ఉండగా ట్రంప్ ప్రకటించిన టారిఫ్‌లు ఇప్పటికే అమలులోకి వచ్చాయి. అమెరికా కాలమానం ప్రకారం ఏప్రిల్ 5వ తేదీ ప్రారంభమయ్యే 12 గంటల నుంచి ఈ సుంకాల వసూలు ప్రారంభించారు. ప్రస్తుతం ఆయా దేశాలపై విధించిన టారిఫ్‌ల్లో బేస్‌లైన్ 10 శాతాన్ని నేటి నుంచి అమలు చేస్తున్నారు. మిగతా మొత్తాన్ని ఈ నెల 10 నుంచి విధిస్తా మని ఇప్పటికే అగ్రరాజ్య సర్కారు వెల్లడించింది. ఈ క్రమంలోనే యుఎస్ సముద్ర పోర్టులు, ఎయిర్‌పోర్టులు, కస్టమ్స్ వేర్‌హౌస్‌ల వద్ద ఈ అర్ధరాత్రి నుంచి (అమెరికా కాలమానం ప్రకారం) దిగుమతులపై సుంకాల వసూలు చేపట్టి నట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. అయితే, యుఎస్‌కస్టమ్స్, బోర్డర్ ప్రొటెక్షన్ బులిటెన్ ప్రకారం కొన్ని దిగుమతులకు 51 గ్రేస్ పీరియడ్ వర్తించనుంది. టారిఫ్‌ల అము సమయానికి ముందే నౌకలు, విమానాల్లోలోడ్ అయి, రవాణామధ్యలో ఉన్న కార్గోలకు ఈ మినహాయింపు కల్పించారు. అయితే, ఈ కార్గోలన్నీ మే 27లోగా అమెరికాకు వస్తే 10 శాతం సుంకం వర్తించదని అధికారులు వెల్లడించారు.

## జెలెన్‌స్కీ సొంతనగరంపై రష్యా దాడులు


**క్యీవ్, ఏప్రిల్ 5:** ఉక్రెయిన్‌పై రష్యా మరోసారి భీకర దాడులకు పాల్పడింది. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సొంత నగరం క్రైవీరీపై మాస్కో క్షిపణి ప్రయోగించిందని ఉక్రెయిన్ అధికారులు ప్రకటించారు. పిల్లల ఆటస్థలం సమీపంలో ఈ దాడులు జరగడంతో తొమ్మిదిమంది చిన్నారులు సహా మొత్తం 18 మంది మరణించారని 60 మందికి పైగా గాయపడ్డారని తెలిపారు. ఐదు అపార్టుమెంట్ భవనాలు దెబ్బతిన్నాయన్నారు. ఎక్కడ దాడిచేస్తున్నామనే విషయం తెలిసే



రష్యా ఈ దురాగతానికి పాల్పడిందని జెలెన్‌స్కీ ఆగ్రహం వ్యక్తంచేసారు. ఇవిప్రమాదవశాతూనత జరిగిన దాడులు కావని, ఎక్కడ దాడులుచేస్తున్నారనే అంశం వారికి కచ్చితంగా తెలుసు అన్నారు. రష్యా ఉద్దేశ్యపూర్వకంగానే క్రైవీరీలోని ఇంధన సౌకర్యాలున్న ప్రాంతంపైక్షిపణిని ప్రయోగించింది. ఈ చర్యలతోమాస్కో అమెరికాతో చేసుకున్న కాల్పుల విరమణ ఒప్పందాన్ని విస్మరించిందన్నారు. ఉక్రెయిన్‌లో శాంతిస్థాపనకు కృషిచేస్తామని రష్యన్లు చేసిన వాగ్దానాలు ఈదాడులతో ముగిసాయి. దౌత్యం అంటే ఏమిటో వారికి ఎప్పటికీ అర్థం కాదని జెలెన్‌స్కీ మాస్కోపై మండిపడ్డారు. తమతో జరుగుతున్న యుద్ధాన్ని ముగించేఉద్దేశ్యం రష్యాకులేదనే సమాచారం ప్రపంచం మొత్తానికి తెలుస్తోందన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రష్యా అధినేత పుతిన్‌తో ఫోన్‌లోజరిపిన చర్చల్లో భాగంగా వారు పలునిర్ణయాలు తీసుకున్నారు. యుద్ధాన్ని విరమింపచేయడంలో భాగంగా ఉక్రెయిన్ ఇంధన, మౌలిక సదుపాయాలపై నెల రోజులపాటు దాడులు నిలిపివేసేలాచూడాలని అమెరికా రష్యా ఒప్పందంచేసుకున్నాయి. ముందుగా ఈరెండు రంగాలవరకూ దాడులు ఆపాలని ట్రంప్‌సూచించారు. పుతిన్ అంగీకరించారని, శాంతి దిశగా ఇది తొలి అడుగు అని అమెరికా అధ్యక్ష కార్యాలయం తెలిపింది. నల్ల సముద్రంలో దాడుల విరమణకు ఆ తర్వాత పూర్తిగా యుద్ధం అంతానికి ఇది దారితీస్తుందని ఆశాభావం వ్యక్తంచేసింది. అయితే ఉక్రెయిన్ మాత్రం తమపై మాస్కో దాడులు కొనసాగుతూనే ఉన్నాయని చెపుతోంది.

## అంతరిక్షంలో పరిశోధన ముగించుకుని తిరిగి వచ్చిన పోయం-4

**శ్రీహరికోట (తడ), ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** అంతరిక్షంలో పరిశోధనలు ముగించుకుని పిఎస్ఎల్‌వి ఆర్బిటల్ ఎక్స్‌పెరిమెంటల్ మాడ్యూల్ పోయం-4 క్షేమంగా హిందూ మహాసముద్రంలో పడిపోయింది. ఇస్రో మరో ఘన పరిశోధనలు ఈ పోయం-4తో పూర్తి చేసింది. గత ఏడాది డిసెంబర్ 30న పిఎస్ఎల్‌వి-సి60 రాకెట్ ద్వారా శ్రీహరికోట అంతరిక్ష ప్రయోగ కేంద్రం నుంచి స్పేడెక్స్ జంట ఉపగ్రహాలను ప్రయోగించారు. ఈ ఉపగ్రహాలను భూమికి 475 కిలోమీటర్ల ఎత్తులో ప్రవేశపెట్టిన తర్వాత పిఎస్ఎల్‌వి-సి60 రాకెట్లోని ప్రత్యేకంగా రూపొందించిన ఎగువ దశ (పిఎస్4) మరో 24 పేలోడ్లతో ఒక అంతరిక్ష కక్ష్యను చేరుకుంది. పిఎస్ఎల్‌వి ఆర్బిటల్ ఎక్స్‌పెరిమెంటల్ మాడ్యూల్‌గా పోయం-4గా కూడా దీన్ని పిలుస్తారు. పోయం-4 55.2 డిగ్రీల వంపుతో 350 కిలోమీటర్ల ఎత్తులో వృత్తాకార కక్ష్యకు చేరి తన పరిశోధన ప్రారంభించింది. ఇందులో మొత్తం 24 పేలోడ్లను ఉంచుకుని వివిధ రూపాలలో అంతరిక్ష పరిశోధన చేసి భూకేం ద్రాలకు విలువైన సమాచారం అందించగలిగింది. ఈ పేలోడ్లలో 14 ఇస్రో రూపొందించగా, మిగిలినవి ఇతర ఇన్‌స్టిట్యూట్లు, పరిశ్రమలు రూపొందించాయి. ఈ అన్ని ఉపకరణాలు ఇప్పటిదాకా పోయం-4లోనే ఉండి తమ పనితీరు కనబరిచిన తర్వాత శుక్రవారం క్రమేణా అంతరిక్షం నుంచి దిగి భూ వాతావరణంలోకి



పోయం-4 యొక్క చివరి జాడలు

ప్రవేశించి అనంతరం హిందూ మహా సముద్రంలో పడినట్లు ఇస్రో ప్రకటించింది. పోయం-4 కక్ష్యలో ఉన్నప్పుడు ఇస్రో రాడార్ సౌకర్యాలు మరియు యునైటెడ్ స్టేట్స్ స్పేస్ కమాండ్ సౌకర్యాల ద్వారా నిరంతరం ట్రాక్ చేయబడింది. ట్రాకింగ్ డేటా రీఎంట్రీలో కూడా ఉపయోగపడింది. చివరిగా భూమికి 174 కిలోమీటర్లు/165 కిలోమీటర్లకు చేరిన తర్వాత ఇస్రో భూకేంద్రాల నుంచి దీన్ని పరిశీలించింది. అనంతరం ఇస్రో సిస్టం ఫర్ సేఫ్ అండ్ సష్టయినబుల్ స్పేస్ ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్ నిశితంగా దీన్ని పరిశీలించింది. పోయం-4 మాడ్యూల్ వాతావరణంలోకి ప్రవేశించిన తర్వాత శుక్రవారం హిందూ మహాసముద్రంలో క్షేమంగా పడిందని, అయితే దీన్ని ప్రయోగించిన లక్ష్యం నెరవేరిందని ఇస్రో శాస్త్రవేత్తలు అంటున్నారు. ఇది ఇస్రోయొక్క నిబద్ధతతకు నిదర్శనమని, బాహ్య అంతరిక్ష వాతావరణంతో పాటు అంతరిక్ష వ్యర్థాల నిర్మూలనకు కూడా ఇటువంటి ప్రయోగాలు,పరిశోధనలు అవసరమని చెప్తున్నారు.

## ఉక్రెయిన్ వాసులకు హోంల్యాండ్ మెసేజ్ టెర్రర్

### తర్వాత ఎర్రర్ మెసేజ్ అని దిద్దుబాటు

**వాషింగ్టన్,ఏప్రిల్ 5:** అమెరికా అధ్యక్షుడుగా రెండోసారి డొనాల్డ్‌ట్రంప్ అధికారంలోకి వచ్చిన



ప్పటినుంచి వలసల పరంగా అమెరికా కఠినంగా వ్యవహరిస్తోంది. ఇప్పటికే అక్రమవలసదారులపై ఉక్కుపాదంమోపి వారిని దేశంనుంచి పంపిస్తున్న సంగతి తెలిసిందే. ఇక తాత్కాలిక వలసదారులుగా వచ్చిన వారిపైనా కన్నెర్రచేస్తోంది. ఇలాంటిపరిణామాలవేళ అగ్రరాజ్యంలోని ఉక్రెయిన్ పౌరులకు వచ్చిన ఒక సందేశం వారిని హడలెత్తించింది. వారంరోజుల్లోగా దేశాన్ని వీడాలని మెయిల్ వచ్చింది. అయితే అది పొరపాటు అని చెప్పడంతో వారంతా ఊపిరిపీల్చుకున్నారు. 2022లో ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం ప్రారంభించిన తర్వాత ఆదేశానికి చెందిన పౌరులను ఆదుకునేందుకు అమెరికా ముందుకొచ్చింది. మానవతా పెరోల్‌ప్రోగ్రావ్ కింద వారికి అగ్రరాజ్యంలో తాత్కాలిక నివాసం కల్పించారు. ఇటీవలే వీరందరికీ ఒక మెయిల్ వచినచంది. మీ పెరోల్‌ను రద్దుచేస్తున్నామని, ఇంకా అమెరికాలోనే ఉండాలని అనుకోవద్దు. ఏడురోజుల్లోగా దేశం విడిచివెళ్లిపోవాలి లేదంటే ఫెడరల్ ప్రభుత్వమే వెతికి పట్టుకుంటుంది. ఆ తర్వాత చట్టపరమైన చర్యలు ఎదుర్కొనాలిస ఉంటుంది. యుఎస్‌నుంచి మిమ్మల్ని వెళ్లగొట్టేస్తాం అని ఆసందేశంలో ఉంది. ఈక్రమంలోనే తాజాగా డిపార్టుమెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ ప్రతినిది స్పందించారు. అది పొరపాటుగా వెళ్లిన సందేశం అన్నారు. ఉక్రెయిన్‌పౌరులకు కల్పించిన పెరోల్‌ను రద్దుచేయలేదని పేరొనకన్నారు. ఎర్రర్ మెసేజ్‌లు వచ్చినవారందరికీ మళ్లీ మెయిల్స్ పంపించినట్లు తెలిపారు. వారి తాత్కాలిక నివాస హోదాలో ఎలాంటి మార్పులేదన్నారు. 2022 అక్టోబరు తన్వాత నాలుగుదేశాలనుంచి అమెరికాకు వలసవచ్చిన సుమారు 5.32 లక్షలమందికి తాత్కాలిక హోదాను కల్పించింది. అదేసమయంలో ఉక్రెయిన్‌ఋంచి వచ్చిన 2.40 లక్షలమంది తాత్కాలిక చట్టహోదాను కూడా రద్దుచేయాలని ట్రంప్ యంత్రాంగం ప్రణాళిక చేస్తున్నట్లు వార్తలువచ్చాయి. అనుకున్నట్లుగానే ఎర్రర్‌మెసేజ్ రావడంతో ఉక్రెయిన్ వలసవాదులందరూ భయపడిపోయారు.



## స్నైపర్ షూటర్‌గా కిమ్‌జోంగ్

**ప్యాంగ్‌యాంగ్, ఏప్రిల్ 5:** ఉత్తరకొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ తుపాకీ ఎక్కుపెట్టారు. స్నైపర్ రైఫిల్‌ను పేల్చారు. కొత్తగా అభివృద్ధి చేసిన దానిని పరిశీలించారు. మిలిటరీకి చెందిన ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించే యూనిట్లకు వీటిని సరఫరా చేయడం కోసం స్వదేశం సిద్ధం చేసిన స్నైపర్‌ను కిమ్ పేల్చారు. తర్వాత తన ప్రదర్శన ఎలా ఉందో చెక్ చేసుకొని సంతృప్తి వ్యక్తం చేశారని ప్రభుత్వరంగ మీడియా వెల్ల డించింది. ఈ నేపథ్యంలో బలగాల శిక్షణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ప్రస్తుతం కిమ్ మిలిటరీ వ్యూహంలో ప్రత్యేక యూనిట్లను బలో పేతం చేయటం ఒకటి. ఉక్రెయిన్-రష్యా యు ద్ధంలో పుతిన్ సేనలకు అనుకూలంగా ఉ. కొరియా తన బలగాలను పంపిన సంగతి తెలి సిందే. వారిలో ఈ ప్రత్యేక యూనిట్లకు చెందిన సభ్యులు కూడా ఉన్నారని ద.కొరియా వెల్లడించింది. రష్యా తరఫున ఉక్రెయిన్ యుద్ధం చేయడానికి ఉత్తర కొరియా నుంచి విడతల వారీగా 14,000 మంది సైనికులు వెళ్లినట్లు తెలుస్తోంది. వారిలో 4,000 మంది మరణించడమో.. గాయపడడటమో జరిగిందని దక్షిణ కొరియా జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ వెల్లడించారు. ఇదిలా ఉంటే.. కిమ్ సమక్షంలో ఇటీవల ఆత్మాహుతి డ్రోన్లను పరీక్షించారు. ఈ విషయాన్ని అక్కడి ప్రభుత్వ రంగ మీడియా సంస్థలు వెల్లడించాయి. కృత్రిమ మేధతో ఇవి పనిచేస్తాయని పేర్కొన్నాయి. తమ సేనల డ్రోన్ల సామర్థ్యాన్ని కిమ్ తనిఖీ చేసినట్లు వెల్లడించాయి. ఈ సందర్భంగా మానవరహిత విమానాలు నిర్దేశిత లక్ష్యాలను ఛేదించాయి. తమ దేశ అత్యాధునిక డ్రోన్లు శత్రువుపై నిఘా వేయ డంతోపాటు భూమి, సముద్రంపై కూడా దాడులు చేయగలవని తెలిపాయి.



## నేడు పంబన్‌లో రైల్వే వంతెన ప్రారంభం

**రామేశ్వరం(తమిళనాడు), ఏప్రిల్ 5:** రామేశ్వరాన్ని తమిళనాడుతో కలుపుతూ నిర్మించిన పంబన్‌రైల్ బ్రిడ్జిని ఆదివారం ప్రధాని మోడీ ప్రారంభించనున్నారు. ఓడలు వచ్చినపుడు బ్రిడ్జిని పైకిలేపి దారిచ్చేలా అద్భుతమైన ఇంజనీరింగ్ టెక్నాలజీతో ఈవంతెన నిర్మించారు. దేశంలో ఇలాంటి బ్రిడ్జిని నిర్మించడం ఇదే తొలిసారి. శ్రీరామనవమి సందర్భంగా భారత ఇంజనీరింగ్ అద్భుతానికి ప్రతీక అయిన ఈ వారధి ప్రారంభం అవుతోంది. ఈ బ్రిడ్జిని ప్రారంభించేందుకు ప్రధానిమోడీ తమిళనాడులో పర్యటించనున్నారు. సుమారు 2.5 కిలోమీటర్ల పొడవున ఈ పంబన్ బ్రిడ్జిని నిర్మించారు. బ్రిడ్జిమధ్యలో షిప్ వెళ్లేందుకు వీలుగా వర్టికల్ లిఫ్ట్‌ను ఏర్పాటుచేసారు. స్టెయిన్‌లెస్ స్టీల్‌తో ఇంజనీర్లు బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. తుప్పుపట్టకుండా బ్రిడ్జి మొత్తం స్పెషల్‌కెమికల్‌తో కోటింగ్ చేసారు. ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా ప్రధాని మోడీ తమిళనాడు పర్యటనలో రామేశ్వరం నుంచి మెయిన్‌ల్యాండ్‌కు అనుసంధానించే నూతన పంబన్‌రైలు వంతెన ప్రారంభిస్తారు. అలాగే తమిళనాడులో రూ.8300 కోట్లకుపైగా వివిధ రైలు, రోడ్డు ప్రాజెక్టులకు శంకుస్థాపన, పలు ప్రాజెక్టులు జాతికి అంకితంచేస్తారు. రామేశ్వరం తాంబరం మధ్య కొత్త రైలు సర్వీసును కూడా జెండా ఊపి ప్రారంభిస్తారు.

## అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ యశ్వంత్ వర్మ ప్రమాణం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 5:** ఇంట్లో నోట్లకట్టల వివాదంలో చిక్కుకున్న ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్‌శర్మ శనివారం అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తిగా ప్రమాణస్వీకారం చేసారు. ఎలాంటి ఆర్భాటంలేకుండా ప్రైవేటు ఛాంబర్‌లో ఆయన ప్రమాణస్వీకారంజరిగింది. సుప్రీంకోర్టు నియమించిన త్రిసభ్య కమిటీ విచారణను ఆయన ఎదుర్కొంటున్నందున అలహాబాద్ హైకోర్టులోఎలాంటి న్యాయవిధులను అప్పగించలేదు. ప్రస్తుతం అలహాబాద్ చీఫ్ జస్టిస్ తర్వాత సీనియారిటీలో జస్టిస్ వర్మ ఆరో స్థానంలోఉన్నారు. అవీనతి ఆరోపణలు ఎదుర్కొంటున్న జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదలీచేయాలని సుప్రీంకోర్టు కొల్లిజియం ఇటీవల సిఫారసుచేసింది. అలహాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ వ్యతిరేకించినా కొల్లీజియం సిఫారసును మార్చి 28న కేంద్రం ఆమోదించింది. బార్ అసోసియేషన్ డిమాండ్‌ను పరిశీలిస్తామని సిజెఐ సంజీవ్‌ఖన్నా హామీ ఇవ్వడంతో ఆందోళనను బార్ అసోసియేషన్ విరమించింది. జస్టిస్ వర్మపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటూ గతవారంలో సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలయింది దీనిని ప్రీమెచ్యూర్ పిటిషన్‌గా సుప్రీం బెంచ్ భావిస్తూ కొట్టివేసింది. త్రిసభ్య కమిటీ విచారణచేస్తున్నందున పూరికాగానే ఎఫ్ఐఆర్ నమోదు చేయడంలో నిర్ణయం ప్రకటిస్తామని అత్యున్నత న్యాయస్థానం తెలిపింది. గతనెల14న జస్టిస్ వర్మ నివాసంలో అగ్నిప్రమాదం జరిగింది. ఆ సమయంలో ఆయన నగరంలో లేరు. అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలు ఆర్పారు. ఆ సమయంలో స్టోర్‌రూమ్‌లో పెద్ద ఎత్తున కాలిన నోట్లకట్టలు బయటపడ్డాయి. ఆ నోట్లకట్టలతో తనకు సంబంధంలేదని జస్టిస్ వర్మ వివరణ ఇచ్చారు. ఈ ఘటన పెద్ద ఎత్తున విమర్శలకు దారితీయడంతో నిజానిజాలు వెలికి తీసేందుకు ముగ్గురు సభ్యులతో కూడిన విచారణ కమిటీని సిజెఐ నియమించిన సంగతి తెలిసిందే.

## మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలి

### ఛత్తీస్‌గఢ్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పిలుపు

**ఛత్తీస్‌గఢ్,ఏప్రిల్ 5:** మావోయిస్టులు ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలవాలని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పిలుపునిచ్చారు. ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడలో పర్యటిస్తున్న ఆయన రాష్ట్రప్రభుత్వం నిర్వహించిన బస్తర్ పణ్‌డూమ్ వేడుకల్లో పాల్గొన్నారు. అమిత్‌షా మాట్లాడుతూ బస్తర్ గిరిజనుల అభివృద్ధిని మావోలు ఆపలేరన్నారు. మార్చి 2026నాటికి నక్సల్ సమస్య అంతం అవుతుందని అమిత్‌షా ఉద్ఘాటించారు. బస్తర్‌లో బుల్లెట్ కాల్పులు, బాంబు పేలుళ్ల రోజులు ముగిసాయి. ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని మావోయిస్టు సోదరులకు విజ్ఞప్తి చేస్తున్నట్లు అమిత్‌షా ప్రకటించారు. మీరు కూడా మాలో భాగమే. ఏ మావోయిస్టు చనిపోయినా ఎవరిలోనూ సంతోషం లేదు. ఆయుధాలు అడ్డంపెట్టుకుని స్థానిక గిరిజనుల అభివృద్ధిని ఆపలేరని అమిత్‌షా అన్నారు. లొంగిపోయి అభివృద్ధిలో భాగం అయిన వారికి కేంద్ర రాష్ట్రప్రభుత్వాల నుంచి పూర్తి రక్షణ ఉంటుందన్నారు. గత ఏడాది మొత్తంగా 881 మంది మావోయిస్టులు లొంగిపోగా ఈ



ఏడాది తొలిమూడునెలల్లోనే 521 మంది లొంగిపోయినట్లు చెప్పారు. 50 ఏళ్లగా బస్తర్ అభివృద్ధికి దూరం అయిందన్న అమిత్‌షా వచ్చే ఐదేళ్లలో ఈప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్న నిశ్చయంతో ప్రధాని మోడీ ఉన్నారన్నారు. అయితే స్థానికులు, వైద్య, విద్య సదుపాయాలతోపాటు ఆధార్, రేషన్‌కార్డుల, ఆరోగ్యబీమా పొందినపుడే ఇది సాధ్యం అవుతుందన్న అమిత్‌షా నక్సల్స్ సమస్య తొలగిపోతేనే బస్తర్ అభివృద్ధిచెందుతుం దన్నారు. ఇక మావోయిస్టు రహిత గ్రామాల్లో రూ.కోటి విలువైన అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఛతీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్‌సాయ్ హామీ ఇచ్చారు.



## మయన్మార్‌కు క్వాడ్‌దేశాలు 20 మిలియన్ డాలర్ల సాయం

**నాయ్‌పైథా,(మైన్మార్), ఏప్రిల్ 5:** భూకంపం కారణంగా అతలాకుతలమైన మయన్మార్‌ను ఆదుకునేందుకు క్వాడ్‌దేశాలుముందుకువచ్చాయి. భారత్, అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్‌దేశాలు కలిసి 20 మిలియన్ డాలర్ల మానవతా సాయం ప్రకటించాయి. భారత ప్రతినిధి రణధీర్‌జైస్వాల్ ఈ సమాచారం ప్రకటించారు. గతనెల 28న వచ్చిన భూకంపం కారణంగా మయన్మార్ తీవ్రంగా దెబ్బతిన్నదని మయన్మార్ థాయ్‌లాండ్ ప్రజలకు అండగా నిలిచేందుకు క్వాడ్‌దేశాలు ముందుకువచ్చాయని, 20 మిలియన్లకుపైగా మానవతా సాయాన్ని అందించేందుకు నిర్ణయించాయన్నారు. అంతేకాకుండా ప్రాణాధార సాయం కూడా అందిస్తారని ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఇప్పటికే ఆపరేషన్‌బ్రహ్మా కింద భారత్ అందిస్తున్న సాయానికి ఇది అదనం అని ఆయన ప్రకటించారు. బిమ్‌స్టెక్ సదస్సు సందర్భంగా థాయిలాండ్‌కు వెళ్లిన ప్రధానిమోడీ బర్మా సైనిక ప్రభుత్వ అధినేత జనరల్‌మిన్ ఆంగ్ హ్లాయింగ్‌తో భేటీ అయ్యారు. ఈసందర్భంగా ఆదేశప్రజలను ఆదుకునేందుకు భారత్‌తరఫున అన్నివిధాలా సాయం చేస్తామని హామీ ఇచ్చారు. అదే సమయంలో అక్కడ సాధ్యమైనంతగా త్వరగా విశ్వసనీయ రీతిలో ఎన్నికలు జరిపించి ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాలని హ్లాయింగ్‌కు మోడీ సూచించారు. ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలపైనా చర్చించారు. గతనెల 28 వ తేదీ సంభవించిన భూకంపానికి మయన్మార్ పూర్తిగా దెబ్బతిన్నది.

ఈప్రకృతి విపత్తుకారణంగా ఇక్కడ మృతిచెందినవారి సంఖ్య 3వేలు దాటేసింది. ఈ క్రమంలో దేశానికి సాయం చేసేందుకు పలుదేశాలు ముందుకు వచ్చాయి. భారత్ ఆపరేషన్ బ్రహ్మా పేరుతో పెద్దఎత్తున మానవతా సాయం పంపిస్తోంది. ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సైతం సహాయక చర్యలు చేపట్టాయి.

# ఎక్కువ మంది పిల్లల్ని కనమని ముఖ్య మంత్రి చంద్ర బాబు చెప్పడం విడ్డూరం

### కాంగ్రెస్ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి

**విజయవాడ.ఏప్రిల్5,ప్రభాతవార్తప్రతినిధి:** ఎక్కువ మంది పిల్లల్ని కనండి, జనాభా పెరగాలి, ఇది అత్యంత అవశ్యం అని ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు గారు పదేపదే చెప్పడం విడ్డూరం,హాస్యాస్పదమని రాజ్య సభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి అన్నారు. సోమవారం విజయవాడలో ఆంధ్ర రత్న భవన్ లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రపంచం లో 242 దేశాలున్నాయని,ప్రపంచ జనాభా 809 కోట్లని తులసి రెడ్డి అన్నారు. ఇందులో భారత దేశ జనాభా 144 కోట్లు. చైనా జనాభా 142 కోట్లు.అమెరికా జనాభా 35 కోట్లు. ఇప్పటికే చైనాను దాటాము.ప్రపంచం లో నెంబర్ వన్ స్థానం లో ఉన్నాము. ప్రపంచ జనాభాలో భారత్ జనాభా 18 శాతం. ప్రపంచ విస్తీర్ణం లో భారత్ విస్తీర్ణం 2.4 శాతం. జన సాంద్రత (చదరపు కిలోమీటర్ కు జనాభా) కూడా మన దేశంలో నే ఎక్కువ. జనాభా చదరపు కిలో మీటరు కు ప్రపంచ స్థాయిలో 55,భారత్ లో488,చైనాలో151,అమెరికా లో 38,రష్యాలో9. రాష్ట్రం లో,దేశం లో వున్న జనాభా కే, ప్రత్యేకించి యువతకు ఉపాధి, ఉద్యోగాలు లేవు.మద్యం, డ్రగ్స్, గంజాయి కి బానిసలై యువత సంఘ వ్యతిరేక శక్తులుగా తయారై తల్లి దండ్రులకు భారమవుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా, దేశ వ్యాప్తంగా స్థానికులకే ఉద్యోగాలు, ఉపాధి అన్న భావన రోజురోజుకూ పెరిగిపోతోంది.అమెరికా,తదితర దేశాలలో వున్న ప్రవాస భారతీయులు ఉద్యోగాలు, ఉపాధి వదులుకొని దేశానికి తిరిగి వచ్చే పరిస్థితులున్నాయి. దేశం లో, రాష్ట్రం లో నిరుద్యోగం, నిరక్షరాస్యత,పేదరికం ఎక్కువగా వున్నాయి. ఆకలి సూచికలో,సంతోష సూచిక లో అట్టడుగు స్థాయి లో ఉన్నాము.మన పొరుగు దేశాలు పై సూచికాలలో మన కంటే బాగున్నాయి. పులిని చూచి నక్క వాతలు పెట్టుకున్నట్లుంది.జపాన్, మరికొన్ని అభివృద్ధి చెందిన దేశాల్లో జనాభా తగ్గిపోతూ వుంది.యువత తగ్గిపోతూ వుంది. వృద్దులు ఎక్కువై పోతున్నారు.మనకు కూడా ఆ పరిస్థితి రాకుండా వుండాలంటే ఎక్కువమంది పిల్లల్ని కనాలని ముఖ్య మంత్రి చెప్పడం సమర్థనీయం కాదని తులసి రెడ్డి అన్నారు.జపాన్ ఇప్పటికే అభివృద్ధి చెందిన దేశం.ఆ దేశ జనాభా కేవలం 12 కోట్లు మాత్రమే.జన సాంద్రత కూడా 340 మాత్రమే. ముఖ్య మంత్రి గారు ఈ విషయం లో పునరాలోచించాలని తులసి రెడ్డి అన్నారు. మీడియా సమావేశంలో ఏపీసీసీ ఉపాధ్యక్షులు వి.గురునాథం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు బొర్ర కిరణ్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు నరహరశెట్టి నరసింహారావు మాజీ ప్రధాన కార్యదర్శి పివై దాసు అమరావతి నాయకులు కొమ్మినేని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పవన్ చొరవతో మారుతున్న పిఠాపురం దశ

### ఒకే రోజు రూ.3.7 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు

### నూతన సీసీ రోడ్లు, డ్రెయిన్లను ప్రారంభించిన్న నాగబాబు



**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో , ఏప్రిల్ 5 ప్రభాత వార్త** ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో పిఠాపురం దశ మారుతుందని, శాసనమండలి సభ్యుడు కొణిదల నాగబాబు అన్నారు.శనివారం మండలం పరిధిలోని పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు.పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా, చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి కాగా, ఎంఎల్సి నాగబాబు నూతన రహదారులు, డ్రెయిన్లను ప్రారంభించారు.శాసన మండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ తో కలసి రెండో రోజు పర్యటనలో నిర్మాణం పూర్తి చేసుకున్న రూ.3.70 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో నియోజకవర్గంలో అభివృద్ధిని మరింత పరుగులు పెట్టిస్తామని హామీ ఇచ్చారు.నియోజకవర్గంలో ప్రతి సమస్యను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నట్టు స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో పిఠాపురం నియోజక వర్గాన్ని దేశంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చిన పవన్ కళ్యాణ్ గారు.. శాసన సభ్యునిగా విజయం సాధించిన మొదట రోజు నుంచే మాటను నిలబెట్టుకున్నారన్నారు. తాను నిర్వహిస్తున్న పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖతో ఇతర శాఖల అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షలు జరుపుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలకు రూపకల్పన చేశారు.ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా మినీ గోకులాలు, చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలు, రహదారుల నిర్మాణం వంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి చాలా వరకు పూర్తి చేశారు.మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో అంతర్గత సిమెంటు రోడ్లు, డ్రెయిన్లు, గ్రామాల మధ్య అనుసంధాన రహదారుల నిర్మాణం చేపట్టారు.శనివారం కుమారపురం గ్రామం నుంచి అమరవిల్లి వరకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన 21 పనులను ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు ప్రారంభించారు. పిఠాపురం మండలం, కుమారపురం హౌసింగ్ లే అవుట్ 1 లో రూ. 15.70 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును శాసన మండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ తో కలిసి ప్రారంభించారు.అనంతరం విరవ గ్రామం నుంచి గోకివాడ బ్రిడ్జి వరకు యంజీఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుంచి రూ. 75 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన తారు రోడ్డును ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు.ఈ రహదారి విరవ నుంచి కోలంక, గోకివాడలను కలుపుకుంటూ ఈ రహదారి వెళ్తుంది. గోకవాడ గ్రామంలో రూ. 20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించన సీసీ రోడ్డుని ప్రారంభించారు. చిన్న జగ్గంపేటలో రూ. 28.95 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు.. వన్నెపూడిలో జిల్లా పరిషత్ రోడ్డు నుంచి తుమ్మ చెరువుగట్టు వరకు రూ. 29.65 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు.. కొత్తపల్లి గ్రామంలో ప్రధాన రహదారి నుంచి బరియల్ గ్రౌండ్ వరకు రూ. 11 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన సిమెంటు రోడ్డు. ఉప్పాడ గ్రామం, కొత్తమాయపట్నం వద్ద రూ. 152 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన డ్రెయిన్లు, అంతర్గత సిమెంటు రోడ్లు.. రామన్నపాలెం ప్రధాన రహదారి నుంచి అమరవిల్లి రోడ్డు వరకు రూ. 38 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు శ్రీ నాగబాబు గారి చేతుల మీదుగా ప్రారంభించిన వాటిలో ఉన్నాయి.

# సిఎం చంద్రబాబునాయుడు అధ్యక్షతన సిఆర్ డిఎ 46వ అథారిటీ సమావేశం

**విజయవాడ,ఏప్రిల్5,ప్రభాతవార్తప్రతినిధి:** నిర్దిష్ట వ్యవధిలో అమరావతి నిర్మాణం పూర్తి చేద్దామని సీఎం చంద్రబాబు అన్నారు.మహానగర నిర్మాణం భాగస్వామ్యమయ్యే వారిని కలుపుకుని వెళ్ళాలన్నారు.సిఎం చంద్రబాబునాయుడు గారి అధ్యక్షతన సిఆర్ డిఎ 46వ అథారిటీ సమావేశం ఉండవల్లిలో జరిగింది. మునిసిపల్ శాఖా మంత్రి పి. నారాయణ గారితో పాటు అధికారులు పాల్గొన్నారు. సిఎం చంద్రబాబునాయుడు గారి అధ్యక్షతన సిఆర్ డిఎ 46వ అథారిటీ సమావేశం ఉండవల్లిలో జరిగింది. మునిసిపల్ శాఖా మంత్రి పి. నారాయణ గారితో పాటు అధికారులు పాల్గొన్నారు..అమరావతి నిర్మాణంలో పాలు పంచుకునే సంస్థలకు మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు.ఉండవల్లిలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసంలో సీఆర్డీయే 46వ అథారిటీ సమావేశం జరిగింది. అమరావతి రాజధాని నిర్మాణం కోసం అవసరమైన మిగిలిన నిధులు వివిధ రూపాల్లో సమీకరించేందుకు సీఆర్డీఏ కమిషనర్ కు అనుమతిస్తూ అథారిటీ నిర్ణయం తీసుకుంది. పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేసేలా మిగిలిన అవసరమైన నిధులను వివిధ ఫైనాన్సియల్ ఇన్ స్టిట్యూషన్స్ నుంచి సమీకరించేందుకు సీఆర్డీఏ కమిషనర్ కు అనుమతి ఇచ్చింది.

అసెంబ్లీ, హైకోర్టు భవనాల టెండర్లకు ఆమోదం తెలిపిన అథారిటీ, ఎల్ వన్ గా నిలిచిన సంస్థలకు లెటర్ ఆఫ్ యాక్సెప్టెన్స్ ఇచ్చేందుకు ఆమోదముద్ర వేసింది. అసెంబ్లీ బేస్ మెంట్+ జీ+ 3+ వ్యూయింగ్ ప్లాట్ ఫాంలు + పనోరమిక్ వ్యూ (బిల్టప్ ఏరియా 11.22 లక్షల చదరపు అడుగులు, ఎత్తు 250 మీటర్లు) అసెంబ్లీ నిర్మాణానికి టెండర్లలో ఎల్ వన్ గా నిలిచిన సంస్థకు ఎల్వోఏ ఇచ్చేందుకు అథారిటీ ఆమోదం తెలిపింది. హైకోర్టు బేస్ మెంట్ + జీ + 7 అంతస్తుల్లో నిర్మాణం, బిల్టప్ ఏరియా 20.32 లక్షల చదరపు అడుగులు ఎత్తు 55 మీటర్లు కాగా, ఎల్ వన్ గా నిలిచిన సంస్థకు ఎల్ఓఏ ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. ఇటీవల జరిగిన అథారిటీ సమావేశంలో, రాజధాని అమరావతిలో 40 వేల కోట్ల నిర్మాణ పనులకు సీఆర్డీఏ పచ్చజెండా ఊపింది. గత నెలలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన సీఆర్ డీఏ సమావేశంలో ఆ మేరకు నిర్ణయం తీసుకున్నారు. రాజధానిలో నిర్మాణ పనులు దక్కించుకున్న కాంట్రాక్టు ఏజెన్సీలకు లెటర్ ఆఫ్ అగ్రిమెంట్ ఇచ్చేందుకు ఆమోదం తెలిపారు. అథారిటీ ఆమోదం పొందగానే ఆయా ఏజెన్సీలతో సీఆర్డీఏ అగ్రిమెంట్లు చేసుకోనుంది. లెటర్ ఆఫ్ అగ్రిమెంట్ పూర్తికాగానే రాజధానిలో పనులు ప్రారంభం కానున్నాయి.

రాజధాని అమరావతి గ్రామాల అభివృద్ధిపైనా దిళిదీతి దృష్టి సారించింది. రాజధాని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు స్థానికులకు ఉపాధి, స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ వంటి అంశాలపై ఇప్పటికే చర్చించారు.

దీంతోపాటు భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని అమరావతికి చుట్టు పక్కల ఉన్న ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లో అభివృద్ధి చేసేందుకు సీఆర్డీఏ ప్రణాళిక రచిస్తోంది. సమావేశంలో సీఎం చంద్రబాబు రాజధాని నిర్మాణానికి అందివచ్చే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మునిసిపల్ శాఖా మంత్రి పి. నారాయణ గారితో పాటు అధికారులు పాల్గొన్నారు.



# నేడు శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం

### - 7న శ్రీ రామ పట్టాభిషేక మహోత్సవం, పూర్ణాహుతి

### - వైభవంగా శ్రీ అభయాంజనేయునికి అభిషేక

**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త** ఇంద్రకీలాద్రి ఘాట్‌రోడ్డుపై వేంచేసియున్న ఘాట్‌రోడ్డు నందు శ్రీ అభయాంజనేయ స్వామివార్లకు, ఇంద్రకీలాద్రి స్థిత క్షేత్రపాలక హనుమకు, అభిషేకం, నాగవల్లీ దళార్చన (తమలపాకు అర్చన) లను వైభవంగా శనివారం నిర్వహించారు. ఆదివారం శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా ఉదయం 10 గంటలకు శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం నిర్వహిస్తామని ఇఒ కె రామచంద్ర మోహన్ తెలిపారు. ఏప్రిల్ 7న ఉదయం 9 గంటలకు పూర్ణాహుతి, ఉదయం 10.30 గంటలకు శ్రీ రాముల వారి పట్టాభిషేక మహోత్సవం నిర్వహిస్తామన్నారు. పుష్పార్చన టికట్లు భక్తులు ఆన్‌లైన్లో, దేవస్థానం ఆర్జిత సేవా టికెట్ల కౌంటర్లో పొందవచ్చన్నారు.

- దుర్గమ్మకు వేదోక్తంగా పుష్పార్చన

ఆదిపరాశక్తి, జగన్మాత దుర్గమ్మవారికి శనివారం ఎర్ర తామర, ఎర్ర గన్నేరు, సన్నజాజులు తో ప్రత్యేక పుష్పార్చన నిర్వహించారు. వసంత నవరాత్రోత్సవాల్లో భాగంగా వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ దుర్గమ్మవారికి నిర్వహించే పుష్పార్చనకు సంబంధించిన పుష్పాలను నూతనంగా నిర్మించిన పూజామండపంకు మేళతాళాలు, మంగళవాయిద్యాలు, మంత్రపఠనోచ్చారణల నడుమ తీసుకొచ్చారు. అక్కడ దుర్గమ్మ వారు పుష్పార్చనలందుకుని భక్తులను అనుగ్రహించారు.

- నృత్యనీరాజనానికి ప్రశంసలు :

దుర్గమ్మవారికి శనివారం కళావేదికపై జరిగిన కూచిపూడి ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. విజయవాడకు చెందిన కళాబృందం 25మంది వినాయకశబ్దం, అయిగిరినందిని, ముద్దుగారే యశోద, శృంగార లహరి, వినరోభాగ్యము తదితర కీర్తనలకనుగుణంగా పలు నృత్యరీతులతో ఆహుతులను ఆకట్టుకున్నారు. వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు.

# నేటి నుంచి అఖిల భారత తపాలా ఉద్యోగుల సమావేశాలు

### జాతీయ, రాష్ట్ర నాయకులు స్వాగతం

**తొట్టం బేడు, ఏప్రిల్ 5 ప్రభాతవార్త** అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘాల(గ్రూప్-సి, పోస్టుమేన్, మరియు ఎంటిఎస్ మరియు ఎఐజిడిఎస్‌యు) శ్రీకాళహస్తి బ్రాంచి, ఈసందర్భంగా అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం పోస్టుమేన్ మరియు ఎంటిఎస్ శాఖ రాష్ట్ర మహాసభలు నేటి నుంచి 8వ తేదీ వరకు పట్టణంలోని మహేష్ కళ్యాణ్‌సదన్‌లో నిర్వహించనున్నామని రిసెప్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి బి.శ్రీధర్‌బాబు, మాజీ వర్కింగ్ అధ్యక్షుడు కె.మురళీలు తెలిపారు. ఈసందర్భంగా ప్రధాన కార్యదర్శి బి.శ్రీధర్‌బాబు మాట్లాడుతూ నేటి నుంచి జరిగే బహిరంగ సభకు ఎన్‌ఎఫ్‌పిఈ కేంద్ర, రాష్ట్ర సంఘాల నాయకులు హాజరవడంతో పాటు చీఫ్ పోస్టుమాస్టర్ జనరల్ కె.ప్రకాష్, సీనియర్ సూపరిండెండెంట్ ఆఫ్ పోస్టాఫీస్ బి.నరసప్పలు హాజరు కానున్నట్లు తెలిపారు. ప్రస్తుత కేంద్రప్రభుత్వం తాను అధికారంలోకి వచ్చిన 2014 నుంచి కూడా పోస్టల్‌శాఖను కార్పొరేటీకరించడానికి అనేక ప్రయత్నాలు చేస్తోందని మాజీ కేబినెట్ కార్యదర్శి టిఎస్‌ఆర్ సుబ్రమణ్యం నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేసి లాభదాయమైన పోస్టల్ సేవింగ్ బ్యాంగ్, పోస్టల్ లైఫ్ ఇన్‌సూరెన్స్, స్పీడ్ పోస్ట్ పార్సెల్ వంటి విభాగాలను కార్పొరేట్ చేయడానికి ప్రత్యేక డైరెక్టరేట్లు ఏర్పాటు చేసిందనానరు. ఎన్‌ఎఫ్‌పిఎఫ్ అనుబంధ సంఘాలు దీనికి వ్యతిరేఖంగా పోరాటాలు, సమ్మెలు జరిపినందుకు కరోనా కాలంలో జరిగిన రైతుల ఉద్యమానికి మద్దతుగా ఫండ్స్ ఇచ్చారన్న నెపంతో ఎన్‌ఎఫ్‌పిఎఫ్ గుర్తింపును రద్దుచేసిందన్నారు. జార్ఖండ్ హైకోర్టు యూనియన్ గుర్తింపు రద్దును వ్యతిరేఖిస్తూ స్టే ఆర్డర్ ఇచ్చినప్పటికీ కేంద్రప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించి స్టే ఆర్డర్‌ను అమలు చేయలేదని వాపోయారు. అంతేకాకుండా బిజినెస్ టార్గెట్‌లపై తీవ్ర ఒత్తిడితీసుకురావడంతో గ్రామాల్లో ఉన్న మహిళా ఉద్యోగులు నలుగురు ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. ఉద్యోగుల సమస్యలు మరియు కేంద్రప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు. 8వ వేతన సంఘం ఇప్పటి వరకు ఏర్పాటు కాలేదని, ఎన్‌పిఎస్, యుపిఎస్‌రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని తీసుకురావాలనే

డిమాండ్‌ఇంకా పెండింగ్‌లో ఉందన్నారు. పలు డిమాండ్లను పొందుపరచారు. సమావేశంలో రిసెప్షన్ కమిటీ ఛైర్‌పర్సన్ ఎస్‌కె.ఖుర్దీన్ బేగం, రిసెప్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌బాబు, వర్కింగ్ అధ్యక్షుడు కె.మురళీ, జె.మదన్‌మోహన్‌రెడ్డి, ఏఐపిఈయూ గ్రూప్ సి తిరుపతి డివిజన్ అధ్యక్షులు వై.శేషాద్రి, మధు, వెంకటేశ్వర్లు, కె.నాగయ్య, ఎఎస్‌సి.కిషోర్, రూపేష్, మునస్వామి, కిరణ్‌కుమార్, జి.సత్యనారాయణ, బాలాజీ, ఆర్ముగం తదితరులు పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న పోస్టర్‌శాఖ నాయకులు

# నందిగామ నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులునందిగామలో గత ఐదేళ్లలో అభివృద్ధి జరగలేదు

## సిఎం చంద్రబాబు

**చందర్లపాడు,ఏప్రిల్5,ప్రభాతవార్తప్రతినిధి:** నందిగామ నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులునందిగామలో గత ఐదేళ్లలో అభివృద్ధి జరగలేదని సీఎం చంద్రబాబు అన్నారు.శనివారం ఆయన నియోజకవర్గంలో ముప్పాళ్ళ గ్రామంలో అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.,ఈ సందర్భంగా మాట్లాడుతూ పాలకుల నిర్లక్ష్యంతో వేదాద్రి ఎత్తిపోతల పథకం పడకేసింది. వేదాద్రి లిఫ్ట్ ఇరిగేషన్ పనుల కోసం రూ. 15 కోట్లు విడుదల చేస్తాం. రైతులకుఇబ్బంది లేకుండా రైతు సంఘాల ఆధ్వర్యంలో ప్రతి ఎకరాకు నీరు అందిస్తాం. ఏటూరు, ముగులూరు కాజ్ వే పనుల కోసం రూ. 2 కోట్ల 20 లక్షలు విడుదల చేస్తాం. కంచకచర్ల మండలంలో స్థానికంగా బ్రిడ్జ్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేస్తాం. సుబాబుల పంటకు గిట్టుబాటు ధర వచ్చేలా చర్యలు తీసుకుంటాం. అమెరికాలో పరిణామాల వల్ల ఆక్వా రంగం దెబ్బతినే పరిస్థితి నెలకొంది. ఆక్వా సాగుపై దృష్టిపెడతాం. అలాగే రైతులు పండించే ప్రతి పంటకూ గిట్టుబాటు ధర లభించేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది. ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షితమైన నీరు, అర్హులకు ఉచిత కరెంటు, ఇండ్లపై సోలార్ రూఫ్ టాప్ ల ఏర్పాటు, ఇంటర్నెట్, మరుగుదొడ్ల నిర్మాణంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్లు వరకూ కరెంటు ఉచితంగా ఇస్తున్నాం. ముప్పాళ్ల గ్రామంలోని ఎస్సీలందరూ 240 యూనిట్లు కరెంటు ఉత్పత్తి చేసుకునేలా రూఫ్ టాప్ సోలార్ ఏర్పాటు చేస్తాం. బీసీలకు కూడా రెండు కిలో వాట్లకు రూ. 20 వేల రూపాయిలు అదనంగా సబ్సిడీ ఇస్తాం. మూడు కిలో వాట్లు పెట్టుకుంటే రూ. 98 వేల సబ్సిడీ ఇస్తాం. అగ్రవర్ణాల వారు సోలార్ ఏర్పాటు చేసుకుంటే మూడు కిలోవాట్లకు రూ. 78 వేలు ఇస్తాం. పొలాల్లో పంప్ సెట్లకు సోలార్ ఉచితంగా పెట్టిస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు.సభలో సీఎం మాట్లాడుతూ మార్గదర్శిబంగారు కటుంబం ఒక చరిత్రాత్మక కార్యక్రమం. ఇటువంటిది ప్రపంచంలో ఎక్కడా లేదు. ప్రభుత్వాలు సంక్షేమ కార్యక్రమాలు తీసుకురావడంతో పాటు ఆర్థిక సంస్కరణలు కూడా తీసుకొచ్చాయి. సంక్షేమ కార్యక్రమాలతో కొంత వెసులుబాటు వచ్చినా అసమానతలు తగ్గడం లేదు. ప్రజల జీవనప్రమాణాలు పడిపోతున్నాయి. పేదరికం వెంట తెచ్చుకుంటే వచ్చేది కాదు. తరతరాలు పేదరికంలోనే ఉంటూ ఇబ్బందులు పడుతున్నారు. పీ4 ద్వారా పేదలకు సహకారం అందుతుంది. భారతరాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్‌కు ఆ రోజుల్లో బరోడా మహారాజు ఆర్థిక సహకారం అందించారు. లండన్ వెళ్లి చదువుకోవడానికి చేయూతనిచ్చారు. దేశం మెచ్చుకునే మేథావిగా అంబేద్కర్ తయారయ్యారు. అబ్దుల్ కలాం లాంటి గొప్ప వ్యక్తి వెనక కూడా అయ్యంగార్ ఉన్నారు. కలాంను అయ్యంగార్ శిష్యుడిగా దగ్గరకు తీసుకుని గణితం, సైన్స్ నేర్పించి శాస్త్రవేత్త అవ్వడానికి సాయపడ్డారు. వివేకానందను రామకృష్ణ పరమహంస తీర్చిదిద్దారు. అని సీఎం అన్నారు.

# శ్రీనివాస మైన్‌కి అక్రమ అనుమతులు రద్దు చేయాలి

**గూడూరు, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** మండల పరిధిలోని తుంగపాలెం సమీపంలో ఉన్న శ్రీనివాస మైనింగ్‌కు అనుమతులు ఇవ్వొద్దని మైనింగ్ భాగస్వామి తుమ్మ తాటి విజయ భాస్కర్ పేర్కొన్నారు. శనివారం గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనాకి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా మైనింగ్ భాగస్వామి తుమ్మతాటి విజయ భాస్కర్ మాట్లాడుతూ మైనింగ్‌లో కొంత భాగస్వాములుగా 2013వ సంవత్సరం నుండి కార్యకలాపాలు కొనసాగిస్తున్న మన్నారు. 2023వ సంవత్సరం నుండి తనకు తెలియ కుండా ఫోర్జరీ సంతకాలు సృష్టించి నన్ను తొలగించారన్నారు. ఇటీవల తనకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా కొంత మంది అక్రమంగా మైనింగ్ చేస్తున్నా రాన్నరు. దీని వలన తాను నష్ట పోయాను అని ఆవేదన వ్యక్తం చేశారు. తాను మిగతా భాగస్వామ్యులు అయిన ప్రశాంత్ రెడ్డి, బోజీ రెడ్డి లను అడుగగా నీకు ఎటువంటి సంబంధం లేదు, నీ దిక్కున్న చోటు చెప్పుకో అని, కులం పేరుతో దూషించారని అన్నారు. తాను హై కోర్టులో రిట్ ఫిటీషన్ కూడా వేసాను అని, కోర్టు స్టే ఆర్డర్ ను కూడా లెక్క చేయకుండా అక్రమంగా మైనింగ్ కార్యకలాపాలు చేస్తున్నారని తెలిపారు. అధికారులకు గతంలో ప్రజాభిప్రాయ సేకరణలో విన్నవించామాన్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి నాకు న్యాయం చేయాలని కోరారు.

ఈ విషయమై సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా మాట్లాడుతూ మైనింగ్ సంబంధించి ఈ డి తో మాట్లాడి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా మైనింగ్ ప్రాంతాన్ని పరిశీలించి న్యాయం జరిగేలా చూస్తామన్నారు.

అనంతరం గూడూరు డిఎస్పీ గీతా కుమారిని కలిసి వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ, తేజ, కేశవ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో టిడిపి గ్రాఫ్ పడిపోయింది

### వైసిపి రాయలసీమ ఇన్చార్జి సతీష్ రెడ్డి వెల్లడి



వైసిపి కార్యకర్తలు, నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి

**అనంతపురం, ఏప్రిల్ 5, (ప్రభాతవార్త బ్యూరో)** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎప్పుడు ఢిఫెన్స్ లో పడ్డా.. ఆయనకు ఎప్పుడు ఇబ్బంది కల్గినా.. షర్మిల వచ్చి మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ గురించి మాట్లాడుతుంటారని వైసీపీ రాయలసీమ ఇంచార్జి,మాజీ ఎమ్మెల్యే వేంపల్లి సతీష్ రెడ్డి వెల్లడించారు.. రాష్ట్రంలో టిడిపి గ్రాఫ్ పడిపోతూ వస్తుందని, ఎవరు ఏమి చేయలేరని ఆయన వ్యాఖ్యానించారు... వైసీపీ అధినేత , మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 8న శ్రీ సత్య సాయి జిల్లా రామగిరి మండలం పాపిరెడ్డి పల్లె కు వస్తున్న నేపథ్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లా వైసిపి నేతలతో శనివారం అనంతపురంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.. రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఇంటిలో జరిగిన ఈ సమావేశంలో వైయస్ జగన్ పర్యటన విజయవంతం గురించి సమాలోచనలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ వేంపల్లి సతీష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ షర్మిల చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు షర్మిల చెబుతున్న ఆస్తులు పంపకాల విషయము దర్యాప్తు సంస్థల నియంత్రణ లో ఉన్నాయని.. ఆ ఆస్తులు ఇవ్వలేదంటూ దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు.. ఆస్తుల విషయము లో జగన్ మోహన్ రెడ్డి షర్మిల మధ్య కుదిరిన ఒప్పందం క్లియర్ గా ఉందని.. కానీ పచ్చ మీడియా ద్వారా కావాలనే జగన్ పై దుష్ప్రచారం చేస్తున్నారని సతీష్ రెడ్డి ఫైర్ అయ్యారు. చంద్రబాబు నాయుడు కు మేలు చేసేందుకే షర్మిల మాట్లాడుతున్నారని.. ఎవరెన్ని చేసిన టీడీపీ గ్రాఫ్ రోజురోజుకూ తగ్గుతోందన్నారు.. ఎంపీపీ ఎన్నికల్లో టిడిపి నేతలు ప్రజాస్వామ్యం కూనీ చేసే విధంగా వ్యవహరించాలని ఆయన దుయ్య పట్టారు.ఈనెల ఎనిమిదో తేదీన తమ నేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి బెంగళూరు నుంచి హెలికాప్టర్లో సి .కె .పల్లె కి వస్తారన్నారు. రామగిరి మండలం పాపిరెడ్డి పల్లె లో హత్యకు గురైన లింగమయ్య కుటుంబాన్ని పరామర్శిస్తారు అని ఆయన తెలియజేశారు.. రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ రామగిరి మండలం పాపిరెడ్డి పల్లెలో జరిగిన లింగమయ్య హత్య.. చివరి హత్య కావాలని.. అందుకే వైసిపి అధినేత జగన్ స్వయంగా ఈ హత్యా రాజకీయాలకు వ్యతిరేకంగా రంగంలోకి దిగారని అన్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల వారు అత్యా రాజకీయాలకు పులిస్టాప్ పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వైసిపి నాయకులంతా ఐక్యంగా ఉంటామని, కార్యకర్తలకు అండగా ఉంటామని ఆయన వెల్లడించారు.మాకు కేసులు కొత్త కాదు, జైళ్లు, బెయిళ్లు కొత్త కాదని అన్నారు. టిడిపి నాయకులు అధికారంలోకి వచ్చినప్పటి నుంచి చేస్తున్న దౌర్జన్యాలు దోపిడీలను అడ్డుకునేందుకు ఎక్కడా వెనకాడబోమ్మన్నారు. 10 నెలలు భరించామని.. ఇక ఓర్చుకునే పరిస్థితి లేదన్నారు. హత్య రాజకీయాలకు వ్యతిరేకంగా వైయస్ జగన్ పాపిరెడ్డిపల్లికి వస్తున్నారని.. ప్రజాస్వామ్యవాదులు, మిగిలిన పార్టీ నాయకులు, పార్టీలకు, కులాలకు,మతాలకు అతీతంగా కలిసి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు... ఎస్పీలు చెప్పినట్లు కాకుండా ఎమ్మెల్యేలు చెప్పినట్లు పోలీసులు వింటున్నారు అనంత వెంకట్రామిరెడ్డి ధ్వజం .... ఉమ్మడి అనంతపురం జిల్లాలో పోలీసులు ఎస్పీలు చెప్పినట్టు కాకుండా ఎమ్మెల్యేలు, టీడీపీ నేతలు చెప్పినట్టుగా నడుచుకుంటున్నారని వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి వ్యాఖ్యానించారు.. ఇటీవల జరిగిన ఎంపీపీ ఎన్నికల్లో జిల్లాలో పోలీసులే స్వయంగా ఎంపీటీసీలను టీడీపీకి అప్పగించే ప్రయత్నించారన్నారు. టీడీపీ నేతల డైరెక్షన్లో పోలీసులు పనిచేస్తున్నారన్నారు అని ఆయన ఆరోపించారు.

# జూనియర్ కళాశాలల్లో 455 అధ్యాపకులు సర్దుబాటు

**విజయవాడ ఏప్రిల్ 5 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 455 లెక్చరర్ల పోస్టులను హేతుబద్దీకరిస్తూ ఇంటర్మీడియట్ విద్యాశాఖ డైరెక్టర్ కృతికా శుక్లా జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 214 పోస్టులను ఒక చోటు నుంచి మరో చోటుకు మార్పు చేయగా మరో 241 పోస్టులను కొత్తగా మంజూరు చేసిన 84 కళాశాలల్లో సర్దుబాటు చేశారు. ఏ జోన్ పరిధిలోని వారిని ఆ జోన్‌లోనే సర్దుబాటు చేశారు. చాలా జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉంది. మరోపక్క గతంలో మంజూరు చేసిన 84 కళాశాలల్లో విద్యార్థులున్నా కాంట్రాక్టు అధ్యాపకులతోనే నెట్టుకొస్తున్నారు. దీంతో గత మూడేళ్లల్లో విద్యార్థుల ప్రవేశాల ఆధారంగా పోస్టులను హేతుబద్దీకరించారు. జోన్-1లో 87, జోన్-2లో 97, జోన్-3లో 94, జోన్-4లో 177 పోస్టులను ఒక చోటు నుంచి మరో చోటుకు మార్పు చేశారు. సరెండర్ చేసిన మిగులు పోస్టుల వివరాలను ఎస్టీఓలో నవీకరించాలని ఎక్కడికి సర్దుబాటు చేస్తే వారు అక్కడికి వెళ్లి చేరాలని డైరెక్టర్ ఆదేశాల్లో పేర్కొన్నారు. ఈ హేతుబద్దీకరణ పూర్తయిన తర్వాత అధ్యాపకులకు బదిలీలు చేస్తారు. ఈ నెల చివరి వారంలో బదిలీలు ఉండే అవకాశం ఉంది.

# ఏడేళ్ల సమస్యకు పరిష్కారం: మాస్టర్ ప్లాన్ వేగవంతానికి సుగమనం ఇఓ పట్టుదల: కలెక్టర్ చొరవ

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 5 ప్రభాతవార్త** ఏడేళ్లుగా మాస్టర్ ప్లాన్ భూసేకరణలో ఒకే ఒక భవనం సమస్య జటిలంగా మారింది. ఆ భవనం యజమాని తనకు నష్టపరిహారం చాలదంటూ కోర్టులను ఆశ్రయించారు.ఈ సమస్య పరిష్కారానికి శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి బాధితునితో పలుమార్లు చర్చించారు. అయితే ఆయన తనకు పరిహారం నేటి ధరల ప్రకారం అందించాలని పట్టుపట్టారు. అయితే ఇఓగా బాధ్యతలు చేపట్టిన తరువాత రెండు నెలలుగా ఓ వైపు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల పనులు చూసుకుంటూ మరో వైపు మాస్టర్‌ప్లాన్ అమలుకు అడ్డంకిగా ఉన్న సన్నిధివీధిలో ఒకే ఒక భవనం సమస్య పరిష్కారానికి పూర్తిగా దృష్టి పెట్టారు. ఒక వేళ యజమాని అంగీకరించినా తరువాత ఆ భవనంపై ఉన్న అప్పులు, వాటి పరిస్థితుల నివేదికలను తెప్పించుకున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ముందు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి,రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్,సమీక్షా సమావేశంలో దేవాదాయశాఖ నిధులు మంజూరు చేయటానికి సిద్ధమని ప్రకటించగా రెవెన్యూశాఖ మంత్రి తన శాఖకు చెందిన జిల్లా కలెక్టర్‌ను వెంటనే సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. దాంతో ఇఓ బాపిరెడ్డి నెల రోజులుగా కలెక్టర్‌ను కమిటి సమావేశంను ఏర్పాటు చేయాలని అభ్యర్థించారు. జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరన్ శుక్రవారం రాత్రి కమిటి సమావేశం ఏర్పాటు చేసారు. కమిటి సభ్యులతో పాటు లబ్దిదారుని కూడా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్పష్టంగా గతంలో కమర్షియల్ భవనాలు కోల్పోయిన ఏడుగురికి ఇచ్చినట్లే నష్టపరిహారం చెల్లిస్తామని స్పష్టం చేసారు. లేకుంటే తాము భూసేకరణకు వెళితే నష్టపోతారంటూ వివరించారు.ఈ నేపథ్యంలోభూమికి నాలుగురేట్లు పరిహారం చెల్లించుటకు, అలాగే కట్టడానికి రెండింతలు పరిహారం చెల్లించుటకు స్పష్టం చేసారు. ఒప్పించిన తరువాత నివేదికలను సిద్ధం చేస్తున్నారు. శనివారం దేవస్థానం అధికారులు ఈ నివేదికలను దేవాదాయశాఖకు పంపుటకు సిద్ధమయ్యారు.నెలాఖరుకు లబ్దిదారునికి పరిహారం చెల్లించి భవనం పడగొట్టి మొదటి దశ పనులకు టెండర్లు పిలవటానికి సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో మాస్టర్‌ప్లాన్ అమలుకు గతంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ఉన్నపుడు ప్రకటించారు.అప్పటిలో 2018 వరకు రూ.100కోట్లు నష్టపరిహారాలు చెల్లించి భూ సేకరణ గావించారు. కొత్తగా 3.54 ఎకరాల భూములను కూడా సేకరించారు.అయితే తరువాత వచ్చిన ప్రభుత్వంలో ఐదేళ్ళ పాటు ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోలేదు. కన్సల్టెన్సీల సమీక్షలకే ప్రణాళికలు మార్చటానికే ప్లాన్లకే సొమ్ములు ధార బోసారు తప్ప పట్టించుకోలేదు. ఈ ఫైలు దుమ్ముదులిపిన ఇఓ బాపిరెడ్డి బాధితునితో ఎన్నో సార్లు మాట్లాడారు ఎప్పటి కప్పుడు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఎట్టకేలకు సమస్యను పరిష్కారించారు. ఇఓ చొరవను పలువురు అభినందించారు.

# అణగారినవర్గాల హక్కుల కోసం బాబూజగ్జీవన్‌రాం అవిరళ పోరు

## నివాళులు అర్పించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన వ్యక్తి బాబు జగ్జీవన్‌రాం అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం బాబుజగ్జీవన్‌రాం జయంతి సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ దళితుల హక్కులను కాపాడుతూ, బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేసే విధంగా పాలన అందించారని అన్నారు. ఆయన తీసుకొచ్చిన గ్రీన్ రెవల్యూషన్ స్ఫూర్తిగా వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసే లక్ష్యంతో కేంద్రప్రభుత్వం అంకితభావంతో పని చేస్తోందని అన్నారు. బిజెపి ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ఆయన ఒక గొప్ప విద్యావేత్త, సామాజిక స్పృహ కలిగిన మానవతావాది, పరిపాలనాదక్షుడు, రచయిత, అభ్యుదయవాది అని అన్నారు. మొదటిసారిగా బీహార్ నుంచి శాసనసభ సభ్యుడిగా ఎన్నికై, ఉపప్రధానిగా దేశానికి సేవలు అందించారన్నారు. నైతిక విలువలు కలిగిన నాయకుడిగా తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించారన్నారు.

రక్షణశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న సమయంలో పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధంలో కీలకపాత్ర పోషించారన్నారు. ఎమర్జెన్సీ సమయంలో ఇందిరాగాంధీ పాలనను వ్యతిరేకిస్తూ, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుతూ అందరికీ సమాన హక్కుల కోసం పోరాటం చేశారన్నారు. ఆనాటి ఇందిరా గాంధీ హయాంలో ప్రజాహక్కులను కాలరాసి, సామాజిక ఉద్యమకారులను, పత్రికా విలేకరులను జైలులో పెట్టినప్పుడు ప్రజాహక్కులను కాలరాసిన కాంగ్రెస్ పాలనను విభేదిస్తూ, స్వతహాగా రాజకీయ పార్టీని స్థాపించారని, ఆ పార్టీని జనతా పార్టీలో విలీనం చేసి ఉద్యమాన్ని విజయవంతంగా నడిపారన్నారు.

మొరార్జీ దేశాయ్ ప్రధానిగా ఉన్నప్పుడు ఉపప్రధానిగా పనిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామచంద్రారెడ్డి, శాసనసభ్యులు డాక్టర్ హరీష్ బాబు, ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారుశృతి, బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి నియోజకవర్గ సమస్యలపై మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన ఎంపి ఈటల

**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** మల్కాజిగిరి నియోజకవర్గ సమస్యలను పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబును ఎంపి ఈటల రాజేందర్ కలిసారు. అనంతరం ఈటల రాజేందర్ మాట్లాడుతూ మల్కాజిగిరిలో ఉన్న పలు సమస్యలను ఇంచార్జ్ మంత్రి దృష్టికి తీసుకుని వచ్చినట్లు తెలిపారు. పేదవాళ్ల అడ్డా, కొత్తగా పెరిగిన సిటీ మల్కాజిగిరి అన్నారు. తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, రోడ్లు లేవని, డబుల్ బెడ్ రూంలు కేటాయించినా వేరే వాళ్లు ఉంటున్నారని, చెరువులు మురికి కూపాలుగా మారాయని అన్నారు. వీటిపై దృష్టి సారించి సమస్యలను పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు. హైడ్రా వచ్చాక చాలామంది బ్లాక్‌మెయిలర్స్ తయారయ్యి డబ్బులు వసూలు చేస్తున్నారు. అటువంటి వాటి మీద దృష్టి పెట్టాలని కోరాము. నిజమైన పేదలు ఇబ్బంది పడుతున్నారని, చిన్న చిన్న దేవాలయాలు కూడా దేవాదాయ శాఖ కిందికి తీసుకొచ్చారు దానివల్ల ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు. డంప్ యార్డులు కూడా ఇబ్బంది పెడుతున్నాయి. సిటీకి నాలుగు వైపులా డంప్ యార్డులు పెట్టాలి, కానీ చెత్త అంతా జవాహర్ నగర్ పంపిస్తే అక్కడి ప్రజల ఆరోగ్యం పాడవుతుందన్నారు. నగరంలో కాంట్రాక్ట్ పనులు చేసినవారికి వెంటనే బిల్లులు చెల్లించాలని కోరాను. లేకుంటే వారు పనులు చేయడానికి ముందుకు రావడం లేదన్నారు. తాను మంత్రిగా పనిచేశాను, సిస్టమ్ ఎలా పనిచేస్తుందో తెలుసును, మంత్రులుగా సమస్యలు పరిష్కారం చేయాల్సిన బాధ్యత వారి మీద ఉంది. ప్రజలు ఇబ్బంది పడకుండా చూడాలని కోరినట్లు, దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు.



## డిజిపి కార్యాలయంలో ఘనంగా బాబూజగ్జీవన్‌రాం జయంతి వేడుకలు

**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** దివంగత ఉప ప్రధాని బాబు జగజీవన్ రాం జయంతి వేడుకలు శనివారం నాడు డిజిపి కార్యాలంయలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జగజీవన్ రాం చిత్ర పటానికి శాంతి భద్రతల అదనను డిజి మహేష్ భగవత్ పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడు తూ దేశ సుస్థిరత కోసం, బడుగుల బాగు కోసం బాబు జగజీవన్ రాం ఎంతో చేశారని అన్నారు. బాబు జగజీవన్ రాం గొప్ప స్వాతంత్ర యోధుడే కాకుండా అంతకు మించిన మానవతావాదిగా అందరి మన్ననలను అందుకున్నారని మహేష్ భగవత్ తెలిపారు. ఉప ప్రధానిగా పనిచేయడంతో పాటు రక్షణ మంత్రిగా, దేశ నిర్మాణంలో ఎ నలేని సే వలు అందించిన ధీశాలిగా బాబు జగజీవన్ రాం చరిత్రలో నిలిచి పోతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజిపి కార్యాలయ అధికారులు పలువురు పాల్గొన్నారు.

# బుల్డోజర్లతో తెలంగాణ హక్కులు అణిచివేసిన బిఆర్ఎస్ పాలకులు

## ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్

**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** బుల్డోజర్లతో తెలంగాణ హక్కులు అణిచివేసిన బిఆర్ఎస్ పాలకులని రాహుల్‌గాంధీ పేరు ఎత్తడానికి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావుకు అర్హతలేదని ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ అన్నారు. శనివారం సిఎల్‌పిలో ఆయన మాట్లాడుతూహరీష్ రావు నీ లేఖ పురాణం ఆపు అని సలహా ఇచ్చారు. పదేళ్ల పాటు ప్రతిపక్ష పార్టీలను, ప్రజా సంఘాలను, బుల్డోజ్ చేసింది మీరు కదా అని ఆయన నిలదీశారు. తెలంగాణ ప్రజల హక్కులపైకి బుల్డోజర్ల నడిపింది మీరేకదా అని అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల త్యాగాలను, ఆకాంక్షలపైన బుల్డోజర్లు నడిపించింది మీరు, ఉద్యోగాలు ఇవ్వకుండా తెలంగాణ యువత ఆశలపైన బుల్డోజర్లు నడిపింది మీరు అని రామచంద్రనాయక్ అన్నారు. పదేళ్లలో వేల ఎకరాలు అమ్ముకుని, లక్షల ఎకరాల్లో అడవులను మాయం చేసింది మీరే అంటూ ఆపాదించారు. నూరు ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రలకు పోయినట్లు హరీష్ రావు తీరు ఉంది ఇప్పుడు రాజ్యాంగం నుంచి గురించి మాట్లాడే నైతికత హరీష్ రావుకు ఉందా..? అంటూ ప్రశ్నించారు. పదేళ్లలో ప్రతిపక్ష ఎమ్మెల్యేల ఇళ్లకు వెళ్లి ప్రలోభాల పెట్టి పార్టీఫిరాయింపులకు పాల్పడింది హరీష్ రావు కాదా? అని అడిగారు. మా రాహుల్ గాంధీకి నువ్వు రాజ్యాంగం నుంచి ప్రజాస్వామ్య హక్కుల గురించి చెపుతావా? పదేళ్ల ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన మీ మామకు లేఖలు రాయిఅని సూచించారు. ప్రతిపక్ష నాయకుడి గా ప్రజల సొమ్ము జీతం గా తీసుకుని ఫామ్ హౌస్ లో ఎంజాయ్ చేస్తున్న మీ మామను ప్రజల్లోకి రమ్మని బహిరంగలేఖలు రాయి అని అన్నారు. అవినీతి డబ్బు తో సోషల్ మీడియాలో చేస్తున్న నీచ ఫేక్ ప్రచారాలు ఆపమని కేటీఆర్ కు లేఖలు రాయాలని కోరారు. ప్రజా ప్రభుత్వం నడుపుతున్న రేవంత్ రెడ్డి పైన లేఖలు రాయడం హరీష్ రావు అవివేకానికి నిదర్శనం అని విమర్శించారు.

## డబ్బుల కోసం కన్నతల్లిని కడతేర్చిన కసాయి

**బీబీనగర్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** డబ్బుల కోసం తాగిన మత్తులో కన్నతల్లిని కడతేర్చిన కొడుకు ఉదంతం బీబీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్త



తండాలో జరిగింది. సీఐ యం.ప్రభాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం కొత్త తండా గ్రామానికి చెందిన భానోతు మోజి(56) ను కన్న కొడుకు బానోతు శ్రీను శుక్రవారం రాత్రి తాగిన మత్తులో డబ్బుల కోసం గొడవపడి కొట్టి చంపినట్లు తెలిపారు. తేజావత్ హాంకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని నిందితుడు బానోతు శ్రీనును అరెస్టు చేసి భువనగిరి కోర్టులో ప్రవేశపెట్టి జైలుకు తరలించినట్లు సీఐ యం. ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

# రాహుల్‌గాంధీకి లేఖలు రాసే నైతికత హారీశ్‌రావుకు లేదు

## ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** తెలంగాణలో అభివృద్ధిపేరుతో విధ్వంసం సృష్టించి వెయ్యి ఎలుకలను తిన్న పిల్లి తీర్థ యాత్రలు చేసినట్లు గా హరీష్ రావు తీరు ఉందని, రాహుల్ గాంధీకి లేఖ రాసే నైతికత హరీశ్‌రావుకు లేదని ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య అన్నారు. సిఎల్‌పిలో శనివారం విలేఖరులతో మాట్లాడుతూ హరీష్ రావు లేఖలు చూస్తుంటే నవ్వాలో, ఏడవాలో తెలియడం లేదని సందేహం వ్యక్తం చేశారు. పదేళ్ల రాష్ట్రాన్ని దోచుకుని హరీష్ రావు ఇప్పుడు సుద్దపూస మాటలు మాట్లాడుతున్నాడని ఎద్దేవా చేశారు. సిఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన చేస్తుంటే హరీష్ రావు రాహుల్ గాంధీకి లేఖలు రాస్తు నీతి మాలిన చర్యలకు పాల్పడుతున్నాడని విమర్శించారు.

రాహుల్‌గాంధీకి, కేసీఆర్ కుటుంబానికి నక్కకు, నాగలోకానికి ఉన్న తేడా ఉందని పోల్చినారు. ప్రజా పాలనను చూసి కడుపు మండి , ఓర్వ లేక హరీష్ రావు, కేటీఆర్ నీచ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు..అవినీతి డబ్బుతో సోషల్ మీడియా లో ప్రభుత్వం పైన తప్పుడు ప్రచారం చేయడమే వీరి పని అని అన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించినా బుద్ధి మారలేదని అన్నారు. హరీష్ రావు ఖబద్దార్ తప్పుడు ప్రచారం మానుకోకపోతేప్రజలు బుద్ధి చెప్తారు జాగ్రత్తఅని అన్నారు.

# రాచకొండ పరిధిలో ఇద్దరు రౌడీలపై బహిష్కరణ వేటు

## కొత్వాల్ సుధీర్‌బాబు ఉత్తర్వులు జారీ



నగర బహిష్కరణకు గురైన ఇద్దరు రౌడీలు

**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో చాలా ఏళ్ల తరువాత రౌడీలపై బహిష్కరణ వేటు పడింది. ఇంతకు ముందు హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ప లువురు రౌడీలతో పాటు ఒకరిద్దరు స్వాములపైనా వేటు పడడం తెలిసిందే. అయితే రాచకొండ పరిధిలో చాలా కాలం తరువాత ఇద్దరు రౌడీలను నగర బహిష్కరణ చేస్తూ పోలీసు కమిషనర్ గొట్టే సుధీర్ బాబు శనివారం ఆదేశాలు జారీ చేశారు. ఇందులో యాదాద్రి జిల్లా భువనగిరికి చెందిన రాజేష్ అలియాస్ మెంటల్ రాజేష్ (33) , రంగారెడ్డి జిల్లా మీర్‌పేట్‌కు చెందిన సురేందర్ అలియాస్ సూరి ఉరఫ్ మోహన్ (21) వున్నారు. రాజేష్‌పై 19 కేసులుండగా ఇందులో నాలుగు హత్య కేసులున్నా యి. సూరిపై ఒక హత్య కేసుతో పాటు పలు ఇతర కేసులున్నాయి. వీరిద్దరు ఆయా ప్రాంతాలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగి స్తున్నట్లు ఫిర్యాదులు అందడం తో దీనిపై సంబంధిత పోలీసు స్టేషన్ల నుంచి సమాచారం తెప్పించుకున్న తరువాత ఇద్దరిపై సెక్షన్ 261 సిటీ యాక్ట్ ప్రకారం నగర బహిష్కరణ వేటు వేస్తూ కమిషన ర్ సుధీర్ బాబు ఆదేశాలు జారీ చేశారు. నగర బహిష్కరణ వేటు పడడంతో ఇద్దరు రౌడీలు ఏడాది పాటు తాముండే ప్రాంతాలను వదిలి వెళ్లాల్సి వుంటుంది. ఎక్కడ వున్నామనేది స్థానిక పోలీసులతో పాటు అక్కడి పోలీసులకు సమాచారం ఇవ్వాల్సి వుంటుంది. ఏడాది వరకు తిరిగి సొంత ప్రాంతానికి రాకూడదు. ఒకవేళ వస్తే నేరు గా జైలుకు తరలిస్తారు. యేడాది తరువాత పోలీసులకు సమాచారం ఇచ్చిన తరువాతే రావాల్సి ఉంటుంది.

# పాఠశాల స్థాయి నుంచే నాయకత్వ లక్షణాలు నేర్పించాలి

## ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు నాయకత్వ లక్షణాలను నేర్పించాలని, అప్పుడే సమాజాన్ని అర్థం చేసుకునే మంచి నాయకులు తయారవుతారని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శనివారం సన్ సిటీలోని గ్లెన్డేల్ అకాడమిలో నిర్వహించిన 'లీడర్ షిప్ డే 2025'కు ఆయన ముఖ్య అతిథిగా హాజ రయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిత్వ నిర్మాణంలో పాఠశాలలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. కేవలం మార్కులు మాత్రమే జీవితం కాదని, తమకు ఆసక్తి ఉన్న రంగంలో ప్రతిభ చూపేలా చిన్నారులను ప్రోత్సహించాలని తల్లిదండ్రులు, ఉపాధ్యా యులను కోరారు.

ప్రతి చిన్నారిలో ఏదో ఒక టాలెంట్ ఉంటుందని ఇతరులతో పోల్చి వారిపై ఒత్తిడి తేవొద్దన్నారు. అబ్దుల్ కలాం మాటలను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థి దశలోనే గొప్ప లక్ష్యాన్ని ఎంచుకొని దాన్ని సాకారం చేసు కునేందుకు నిరంతరం కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి రోజు కొత్త అంశాలను నేర్చుకునేందుకు ప్రయత్నించాలన్నారు. టెక్నాలజీ రోజురోజుకీ కొత్త పుంతలు తరుణంలో వినూత్నంగా ఆలోచించాలన్నారు. అన్ని రంగాల్లో మెరుగ్గా రాణించేలా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను తీర్చిదిద్దుతామన్నారు. కార్య క్రమంలో జిఎస్‌జి డిప్యూటీ కంట్రీ డైరెక్టర్ అవ్నీష్ సింగ్, గ్లెన్డేల్ గ్రూప్స్ డైరెక్టర్ మీనూ సలూజా, లైఫ్ కోచ్ అండ్ మెంటార్ డా.కన్నన్ తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి జగ్జీవన్‌రామ్

## పిసిసి చీఫ్ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్



**హైదరాబాద్, ఏప్రిల్ 5,ప్రభాతవార్త:** అణగారిన వర్గాల ఆశాజ్యోతి జగ్జీవన్‌రామ్ ఎదుగుతూ భారత రాజకీయాల్లో తనదైన ప్రాముఖ్యతను సంతరించుకున్నారని టిపిసిసి చీఫ్ బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్ అన్నారు. శనివారం గాంధీ భవన్ లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ నివాళులు అర్పించారు.ఏఐసిసి సభ్యులు సంపత్ కుమార్ కూడా పాల్గొని నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడలేని విధంగా కులగణన చేసి సామాజిక సమానత్వంకు సామాజిక న్యాయంకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషిచేస్తున్నదని ఆయన అన్నారు. ప్రతిపక్షాల అవాస్తవాలను అసత్య ప్రచారాలను తిప్పి కొట్టాలని ఆయన కోరారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూము లపై వాస్తవాలు ప్రజలకు తెలియాలని ఆయన సూచించారు. హెచ్‌సియు లో ఏఐ టెక్నాలోజితో అసత్యాలను అనైతి కంగా సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారని అన్నారు. రాజీవ్ యువ వికాసంపై యువతకు అవనగాహన కల్పించాలని మహేష్ తెలిపారు. జైబాపు, జైబీమ్ జైసంవిధాన్ కార్యక్రమంలో పాల్గొని జగ్జీవన్‌రామ్ ఆశయాలను ప్రజలకు వివరించాలని కోరారు. కష్టపడి పార్టీ సంస్థాగత అభివృద్ధికి దోహదం చేసినవారికి పదవులు వస్తాయని ఆయన సూచించారు. లోకల్‌బాడీ ఎన్నికల్లో యువత రాణించాలంటే ప్రజలతో సత్సాంబంధాలు ఉండాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకం కావాలి ఆయన కోరారు.

# సామాజిక న్యాయం, సాధికారత సమావేశంలో పాల్గొననున్న మంత్రి పొన్నం

## 7, 8 తేదీల్లో డెహ్రాడూన్‌లో చింతన్ శివిర్ సమావేశాలు

**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం నిర్వహించనున్న సామాజిక న్యాయం సాధికారత సమావేశాల్లో రాష్ట్ర బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొననున్నారు. ఈ నెల 7, 8 తేదిల్లో డెహ్రాడూన్‌లో జరిగే చింతన్ శివిర్ కార్యక్రమంలో మంత్రి పాల్గొననున్నట్టు మంత్రి కార్యాలయం పేర్కొంది. సమావేశాల్లో పాల్గొనడానికి నేడు(ఆదివారం) మధ్యాహ్నం ఉత్తరాఖండ్ వెళ్లనున్నట్టు మంత్రి కార్యాలయం తెలిపింది. సామాజిక న్యాయం సాధికారతపై కేంద్ర సామాజిక న్యాయ మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్ అధ్యక్షతన ఈనెల 7, 8 తేదీల్లో డెహ్రాడూన్‌లో జరగనున్న చింతన్ శివిర్ కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారు. చింతన్ శివిర్‌లో పాల్గొననున్న దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చేసిన వెనుకబడిన తరగతుల, షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలకు చెందిన మంత్రులు రెండు రోజుల పాటు డెహ్రాడూన్‌లో జరగనున్న చింతన్ శివిర్‌లో తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అమలు చేస్తున్న పథకాలు, వారి సంక్షేమం, అభివృద్ధి, దేశానికి దిక్సూచిగా కులగణన, బిసిలకు రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు తదితర అంశాలపై మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశాల్లో మాట్లాడనున్నారు.

చింతన్ శివిర్ ద్వారా కేంద్ర ప్రభుత్వం సంక్షేమ శాఖల ద్వారా ఉన్న చట్టాలు, అమలు చేస్తున్న పథకాల్లో రాష్ట్రాలు, కేంద్రం కలిసి పని చేసే అంశంపై చర్చించనున్నారు. వెనుకబడిన తరగతులు, షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు, సీనియర్ సెటిజన్లు, ఆల్కాహాల్ వ్యసనం, మాదక ద్రవ్యాల దుర్వినియోగ బాధితులు, లింగ మార్పిడి వ్యక్తులు, యాచకులు, మాన్యువల్ స్కావెంజర్స్, సంచార తెగలు, ఆర్థికంగా వెనుకబడిన వారు వైకల్యాలున్న వ్యక్తులు సమాజంలోని వివిధ విభాగాల ద్వారా సంక్షేమం కోసం వివిధ చట్టాలు పథకాల అమలుపై చింతన్ శివిర్ లో చర్చించి తగిన నిర్ణయాలు చేయనున్నారు.

# ఢిల్లీ గర్జనతో కేంద్రంలో మొదలైన వణుకు

## ఈ నెలాఖరు హైదరాబాద్‌లో జాతీయ బిసి ప్లీనరీ

## బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల



**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** రాష్ట్ర అసెంబ్లీలో చేసిన బీసీ బిల్లును కేంద్రం ఆమోదించాలని దేశవ్యాప్తంగా జరిగే జాతి జనగణలో బీసీ కులగణన చేపట్టాలని ప్రధాన డిమాండ్లతో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ రెండవ తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్ లో జరిగిన బీసీల పోరుగర్జన మహా ధర్నా ఊహించిన దాని కంటే ఎక్కువగా విజయ వంతమైందని బీసీ పోరుగర్జన ద్వారా కేంద్రం ప్రభుత్వానికి బీసీల తడాఖా చూపించామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఢిల్లీలో నిర్వహించిన బీసీల ఆందోళనతో దేశం మొత్తం బీసీల గొంతును వినిపించగలిగామని, అలాగే అన్ని రాజకీయ పార్టీలను ఏకతాటి పైకి తీసుకు రాగలిగామని ఆయన తెలిపారు. పోరుగర్జన చూసి కేంద్ర ప్రభుత్వం బిసిలకు న్యాయం చేస్తారని భావిస్తే బీసీ డిమాండ్లు పరిష్కరించకపోగా ఎదురు దాడికి దిగడం చాలా బాధాకరమన్నారు.

ఇక బీసీ ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా ఉధృతం చేయడానికి ఏప్రిల్ చివరి వారంలో హైదరాబాదులో 29 రాష్ట్రాల ఓబిసి ప్రతినిధులతో బీసీల రాజకీయ ప్లీనరీ నిర్వహిస్తామని మే నెల రెండవ వారంలో హైదరాబాదులో పెరేడ్ గ్రౌండ్లో పది లక్షల మందితో బీసీల యుద్ధభేరి బహిరంగ సభను నిర్వహించి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

ఢిల్లీలో జరిగిన బీసీల ఓరుగజన మహా ధర్నాకు 16 రాజకీయ పార్టీలు 18 రాష్ట్రాల పార్లమెంట్ సభ్యులు 29 రాష్ట్రాల నుండి 32 మంది ఎంపీలు పాల్గొన్నారని బీసీ ఉద్యమ చరిత్రలోనే బీసీల మహా ధర్నాకు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో రావడం చారిత్రాత్మకమని గతంలో ఈ విధంగా ఏ ముఖ్యమంత్రి హాజరు కాలేదని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిసి గర్జన మహా ధర్నాకు రావడంతో దేశవ్యాప్తంగా బీసీల చర్చ తీవ్ర స్థాయికి వెళ్లిందని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో బిసి సంఘం నేతలు కనకాల శ్యాం, కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, తాటికొండ విక్రమ్ గౌడ్, మహిళా విభాగం ప్రధానకార్యదర్శి స్వర్ణ, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ నగరశివార్లలో యువకునిపై హత్యాయత్నం

## రాళ్లతో మోది దారుణంగా దాడి చేసిన నిందితులు

## స్థానిక నేత చొరవతో ఆసుపత్రికి చేరిన బాధితుడు

**హైదరాబాద్ (సరూర్‌నగర్), ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగర శివార్లలో అర్ధరాత్రి సమయానికి ముందు ఓ యువకునిపై హత్యాయత్నం జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు రాళ్ళతో దారుణంగా మోది పరారుకాగా రక్తపు మడుగులో కొట్టుమిట్టాడుతున్న బాధితుడిని గమనించిన స్థానికులు 108 అంబులెన్ స్, పెట్రోలింగ్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ నేపథ్యంలో తీవ్రంగా గాయపడ్డ యువకుడిని ఉస్మానియా ఆసుపత్రిలో చేర్చగా ఐసియులో చికిత్స పొందుతున్న అతని పరిస్థితి కొంత విషమంగానే ఉంది. ఈ సంఘటన మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని జిల్లెలగూడలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. శుక్రవారం రాత్రి సుమారు 10.40 గంటల సమయంలో జిల్లెలగూడ ప్రధాన రోడ్డులోని సరూర్‌నగర్ మాజీ జడ్పీటిసి జిల్లెల నరేందర్‌రెడ్డి నివాసం ముందు ఉన్న రోడ్డుకు అవతలి వైపు గుర్తు తెలియని వ్యక్తుల చేతిలో రాళ్ళ దాడిలో తలకు తీవ్ర గాయమై రక్తమోడుతున్న ఓ యువకుడు కొట్టుమిట్టాడుతుండగా జరిగిన అలజడికి ఇంటి నుండి బయటకు వచ్చిన నరేందర్‌రెడ్డి 108కు, పెట్రోలింగ్‌కు సమాచారం ఇచ్చారు.

అంతకుముందు స్థానిక మీర్‌పేట్ పిఎస్‌కు ఓ మనిషిని కొద్ది సేపటి తర్వాత అక్కడికి చేరుకున్న సిబ్బంది బాధితుడిని ఉస్మానియా ఆసుపత్రిలో చేర్పించారు. ఆ తర్వాత బాధితుడు మీర్‌పేట్‌కు చెందిన పెండ్యాల విష్ణు(35) గా గురి ్తంచారు. ప్రస్తుతం అతను ఉసా ్మనియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

**మాజీ జడ్పీటిసిపై పోలీసుల దురుసు ప్రవర్తన**

కాగా మానవతా దృక్పథంతో స ్పందించి బాధితుడి ప్రాణాలను కాపాడడానికి ప్రయత్నించిన స్థానిక జిల్లెలగూడ గ్రామస్తుడైన సరూర్‌నగర్ మాజీ జడ్పీటిసి జిల్లెల నరేందర్‌రెడ్డిపై మీర్‌పేట్ పోలీసులు ప్రవర్తించిన తీరు వివాదాస్పదమైంది. సంఘటన జరిగిన బాధితుడిని ఆసుపత్రికి తరలించిన తర్వాత వచ్చిన మీర్‌పేట్ పోలీసుల బృందం విచారణ జరుపుతున్న సమయంలో అనుచితంగా ప్రవర్తించడం విమర్శలకు దారి తీసింది. బాధితుడి సోదరుడు అక్కడే ఉండగా అప్రమత్తం చేస్తూ ఆసుపత్రికి వెళ్ళాలన్న నరేందర్‌రెడ్డిపై పోలీసులు ఆయనను అసభ్య పదజాలంతో దూషిస్తూ కాలర్ పట్టుకోవడం జరిగింది. దీంతో ఆయన సతీమణి జిల్లెలగూడ మాజీ సర్పంచ్ వనిత పోలీసులను నిలదీయంతో వారు వెనక్కి తగ్గారు.

**రాచకొండ కమీషనర్ సీరియస్.. విచారణకు ఆదేశం**

మీర్‌పేట్ పోలీస్ స్టే ్షన్ పరిధిలో జరిగిన ఉదంతపై పోలీసుల తీరుపై విమర్శలు రావడం, స్థానికంగా పేరున్న సౌమ్యుడైన మాజీ జడ్పీటిసి నరేందర్‌రెడ్డిపై పోలీసులు ప్రవర్తించిన అనుచిత వైఖరి విషయమై రాచకొండ పోలీస్ కమీషనర్ దృష్టికి రావడంతో ఆయన సీరియస్ అయ్యారు. ఈ నేపథ్యంలో పోలీసుల ప్రతిష్ట దిగజారే విధంగా జరిగిన ఘటపై విచారణకు ఆదేశించినట్లు సమాచారం. కాగా వనస్థలిపురం ఎసిపి కాశీరెడ్డి ఈ విషయమై విచారణ జరిపిస్తున్నారు. దీనిపై ఆయన స్పందిస్తూ అనుచితంగా ప్రవర్తించిన పోలీసులపై చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు.

# హైదరాబాద్ సమీప ప్రాంతాల్లో గ్రామీణ ఉపాధి హామీ పనులు బంద్

## ఫ్యూచర్ సిటీ ఎఫెక్ట్

**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** హైదరాబాద్ సమీపంలోని గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఉపాధి హామీ పథకం ఆగిపోయే ప్రమాదం నెలకొంది. ఆ గ్రామాలను మున్సిపాలిటీల్లో, ఫ్యూచర్ సిటీ అథారిటీలో కలపడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఈ పథకం గ్రామ పంచాయతీల్లోనే అమలు చేయాలి. ప్రభుత్వం యాచారం, కందుకూరు, కడ్తాల్, ఆమన్‌గల్, మహేశ్వరం మండలాల్లోని 76 గ్రామాలను ఫ్యూచర్ సిటీ అథారిటీగా చేసింది.అదే విధంగా మేడ్చల్ జిల్లాలోని 61 గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీల్లో కలిపింది. ఆయా గ్రామాల్లో ఏప్రిల్ నెల నుంచి ఉపాధి హామీ పథకం నిలిపేయాలని పంచాయతీ రాజ్ శాఖ అధికారులు నిర్ణయించారు. దీంతో ఆయా గ్రామాల్లో ఏప్రిల్ నుండి ఉపాధి హామీ పథకం ఆగిపోయింది.ఈ పథకం ఆగిపోతే పేదలకు ఇబ్బందులు వస్తాయని రెవెన్యూ, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు ప్రభుత్వానికి తెలిపారు. దీనికి ప్రత్యామ్నాయం చూడాలని కోరారు. ఉపాధి హామీ పథకం కింద పేదలకు 100 రోజుల పని దొరుకుతుంది.

ఇటీవల కేంద్ర ప్రభుత్వం తెలంగాణ, ఏపీలో ఉపాధి కూలీని రూ.300 నుంచి రూ.307లకు పెంచారు. దీంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొత్త కూలి రేట్లు ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చాయి. రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో చాలామంది ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. వర్షాధార పంటలు మాత్రమే పండుతాయి.

మిగిలిన రోజుల్లో పని ఉండదు. అందుకే ప్రభుత్వం ఈ పథకం ద్వారా ఒక్కో కుటుంబానికి ఒక జాబ్ కార్డు ఇస్తారు. వ్యవసాయ పనులు లేనప్పుడు ఈ పథకం ఉపాధి కల్పిచడంతో పేదలకు ఆర్థికంగా సహాయపడుతుంది. రంగారెడ్డి జిల్లాలోని కందుకూరు, యాచారం మండలాలు, మేడ్చల్ జిల్లాలోని శామీర్‌పేట్, మూడుచింతలపల్లి మండలాల్లో ఈ పథకం ద్వారా చాలామంది లబ్ధి పొందుతున్నారు. ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీలో కలిసిన 76 గ్రామాలను కొన్ని సంవత్సరాల పాటు గ్రామాలుగానే పరిగణిస్తే ఉపాధి హామీ పథకం కొనసాగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలు పూర్తిగా హెచ్ఎండిఏ పరిధిలో ఉన్నప్పటికీ నిర్మాణ అనుమతులు ఇచ్చేటప్పుడు మాత్రమే హెచ్ఎండిఏ అధికారులు తమ అధికారాలను ఉపయోగిస్తున్నారు. మిగిలిన సమయాల్లో ఆయా గ్రామాల పరిపాలనను పంచాయతీ రాజ్, రెవెన్యూ శాఖలు చూసుకుంటున్నాయని అధికారులు చెబుతున్నారు.

ఇదే విధానాన్ని కొనసాగిస్తే కందుకూరు మండలంలో 34 గ్రామాలు, యాచారంలో 24 గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కొనసాగించవచ్చు అని వారు అంటున్నారు. ఏదేమైనా మాకు ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పించాలని ఆయా గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# 'పెద్ది' ఫస్ట్ షాట్ వర్క్ కంప్లీట్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రధాన పాత్రలో సంచలనాత్మక దర్శకుడు బుచ్చి బాబు సానా తెరకెక్కిస్తున్నచిత్రం 'పెద్ది'. శ్రీరామ నవమి సందర్భంగా పెద్ది ఫస్ట్ షాట్‌ను రిలీజ్ చేయబోతూన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ ఫస్ట్ షాట్‌కు సంబంధించిన పనుల్ని పూర్తి చేశారు. ఇక ఏప్రిల్ 6న ఈ ఫస్ట్ షాట్‌ను రిలీజ్ చేసేందుకు ముహూర్తం ఫిక్స్ చేశారు. ఈ ఫస్ట్ షాట్ ఏప్రిల్ 6న ఉదయం 11:45 గంటలకు విడుదల కానుంది. ఫస్ట్ షాట్ విడుదలకు కేవలం రెండురోజులు మాత్రమే మిగిలి ఉండగా బుచ్చి బాబు సానా, సంగీత దర్శకుడు ఎ.ఆర్.రెహమాన్ తుది మిక్సింగ్ పనిని పూర్తి చేశారు. ఈ ఆదివారం ఫస్ట్ షాట్ గ్రాండ్‌గా విడుదల కానుంది. అభిమానులు ఇప్పుడు ఏప్రిల్ 6న ఈ గ్లింప్స్‌ను చూడటానికి సిద్ధంగా ఉన్నారు. ఈ ఫస్ట్ షాట్ తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషలలో విడుదల కానుంది. మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పెద్ది చిత్రం టెక్నికల్‌గా హై స్టాండర్డ్స్‌లో అభిమానుల అంచనాల్ని పెంచేలా పెద్ది ఫస్ట్ షాట్ పవర్‌ప్యాక్డ్ విజువల్ ట్రీట్ ఇస్తుందని చిత్రయూనిట్ హామీ ఇస్తోంది. ఈ చిత్రంలో యువ నటి జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండగా.. కన్నడ నటుడు శివ రాజ్ కుమార్ అద్భుతమైన పాత్రను పోషిస్తున్నారు. ఈ చిత్రంలో జగపతి బాబు, దివ్యేందు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ ఆర్. రత్నవేలు డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీగా పనిచేస్తున్నారు. నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్‌గా ఉన్నారు. ఈ చిత్రం గురించి మరిన్ని అప్‌డేట్‌లు త్వరలో రానున్నాయి. ప్రస్తుతం పెద్ది ఫస్ట్ షాట్ కోసం అభిమానులు, సినీ ప్రేమికులు ఎంతోఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.



# 'మ్యాడ్ స్క్వేర్' విజయోత్సవం

ఈ వేసవికి ప్రేక్షకులకు వినోదాల విందుని అందిస్తూ, సంచలన విజయం సాధించిన చిత్రం మ్యాడ్ స్క్వేర్. భారీ అంచనాల నడుమ మ్యాడ్ స్క్వేర్ చిత్రం మార్చి 28న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. థియేటర్లలో నవ్వుల జల్లు కురిపిస్తున్న ఈ చిత్రం, భారీ వసూళ్లతో అఖండ విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో విజయోత్సవ వేడుకను నిర్వహించారు నిర్మాతలు. ఈ వేడుకకు మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్, ప్రముఖ దర్శకులు త్రివిక్రమ్ శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ మాట్లాడుతూ, "అభిమాన సోదరులందరికీ నమస్కారం. చాలాకాలం అయిపోయింది మిమ్మల్ని ఇలా కలిసి. ఈరోజు నాగవంశీ పుణ్యాన మనం ఇలా కలుసుకోగలిగాం. నవ్వించడం అనేది చాలా గొప్ప వరం. మనకు ఎన్నో బాధలున్నా, ఎన్ని కష్టాలున్నా ఒక మనిషి వచ్చి మనల్ని నవ్వించగలిగితే ఈ కష్టాల నుంచి బయటకు వెళ్ళి పోదాం కదా అనే ఆలోచన మన అందరికీ ఉంటుంది. అలా నవ్వించగలిగిన మనిషి చాలా అరుదుగా దొరుకుతారు. ఈరోజు దర్శకుడు కళ్యాణ్ శంకర్‌గా మనకు దొరికాడు ఇక్కడ. మ్యాడ్ 2



తో ఇంతటి భారీ విజయాన్ని అందుకున్న కళ్యాణ్‌కి కంగ్రాచులేషన్స్. ఒక చిత్రాన్ని హిట్‌చేసిన తర్వాత సీక్వెల్‌గా అంతకంటే గొప్పగా ప్రేక్షకులను రంజింపజేయడం చాలా కష్టం. కానీ కళ్యాణ్ సాధించగలిగాడు. ఎందుకంటే ఆయనది స్వచ్ఛమైన హృదయం అన్నారు.ప్రముఖ దర్శకులు త్రివిక్రమ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, "అందరికీ నమస్కారం. ముందుగా మ్యాడ్ టీంకి యాక్టర్లకి, టెక్నీషియన్స్‌కి అందరికీ పేరుపేరునా కంగ్రాచులేషన్స్. మన ఇంటి ఫంక్షన్‌లో మన వాళ్ళని మనమే పొగొడుకోవడం అనేది కొంచెం ఇబ్బందిగా ఉంటుంది. అందుకే నేను ఎక్కువగా మాట్లాడట్లేదు అన్నారు. చిత్ర కథానాయకుడు నార్నె నితిన్ మాట్లాడుతూ, "మా ఈవెంట్‌కి వచ్చిన బావ(ఎన్టీఆర్) అభిమానులు థాంక్యూ సో మచ్. నాకు జనతా గ్యారేజ్‌లోని ఒక డైలాగ్ చెప్పాలని ఉంది. ఫర్ ఏ చేంజ్.. ఆ బలహీనుడి పక్కన ఒక బలముంది. ఈ మాట నేను ఊరికే చెప్పట్లేదు. మా మ్యాడ్1 షూటింగ్ పూర్తయింది. కానీ అప్పటికి సినిమాపై బజ్ లేదు. అప్పుడు బావ ట్రైలర్ లాంచ్ చేశారు. కావాల్సినంత బజ్ వచ్చింది అన్నారు.

# 'మహాకాళి'లో అక్షయ్ ఖన్నా

ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ (పివిసియు)ను ప్రేక్షకులను పరిచయం చేసిన హనుమాన్ పాన్‌ఇండియా విజయం తర్వాత, ఈ ఫ్రాంచైజీలోని నెక్స్ట్ ప్రాజెక్టుల కోసం దేశవ్యాప్తంగా అంచనాలు పెరుగుతున్నాయి. ఇంతకుముందు ప్రకటించిన మూడవ ప్రాజెక్ట్ మహాకాళి పివిసియులో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుంది. ఆర్‌కెడి స్టూడియోస్ నిర్మిస్తున్న ఈ చిత్రం నెక్స్ట్ లెవల్‌కి తీసుకెళ్లడానికి సిద్ధంగా ఉంది. లేటెస్ట్ అప్‌డేట్ ఏమిటంటే, ఇటీవల చావాలో తన పవర్ ఫుల్ నటనతో చెరగని ముద్ర వేసిన బాలీవుడ్ స్టార్ అక్షయ్ ఖన్నా మహాకాళి తారాగణంలో చేరబోతున్నారు. ఈ చిత్రంలో అతని సూపర్ హీరో యూనివర్స్‌కి కొత్త కోణాన్ని, డెప్త్ యాడ్ చేయ బోతోంది. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో మహాకాళి ప్రతిష్టాత్మకంగా రూపొందు తోంది, పౌరాణిక ఇతివృత్తాలను వినూత్నమైన సూపర్ హీరో కథలతో బ్లెండ్ చేస్తుంది. దర్శకుడు, కీలక తారాగణం, సహా మరిన్ని వివరాలను మేకర్స్ త్వరలో రివిల్ చేయనున్నారు. తారాగణం: అక్షయ్ ఖన్నా

సాంకేతిక సిబ్బంది:
షోరన్నర్: ప్రశాంత్ వర్మ
బ్యానర్: ఆర్‌కెడి స్టూడియోస్
పీఆర్వో: వంశీ శేఖర్.





మన్నారా చోప్రా నయా లుక్

# అవార్డ్ విన్నింగ్ మూవీ 'ముత్తయ్య'

అవార్డు విన్నింగ్ మూవీ ముత్తయ్య త్వరలో ఓటిటిలో ప్రీమియర్‌కు రెడీ అవుతోంది. సినిమాల్లో నటించాలనే కలగనే 70 ఏళ్ల వృద్ధుడి కథను తెరపై హృద్యంగా ఆవిష్కరించింది సినిమా. తన కలను నెరవేర్చుకునే క్రమంలో ఎన్నో అడ్డంకులు అధిగమించిన అతని జర్నీ ఎంతో స్ఫూర్తిని పంచుతుంది. ముత్తయ్య సినిమాను దర్శకుడు భాస్కర్ మౌర్య రూపొందించారు. ఈ చిత్రాన్ని హైలైఫ్ ఎంటర్టైన్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్, ఫిక్షనరీ ఎంటర్టైన్మెంట్ ఎల్‌ఎల్‌పి బ్యానర్లపై వంశీ కారుమంచి, వృందా ప్రసాద్ సంయుక్తంగా నిర్మించారు. దివాకర్ మణి ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్ మరియు సహ నిర్మాతగా కూడా వ్యవహరించారు. బాలగం, బాపు వంటి చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న



కె. సుధాకర్ రెడ్డి, అరుణ్ రాజ్, పూర్ణ చంద్ర, మోనికా బొమ్మ ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషించారు. కామెడీ డ్రామాగా తెరకెక్కిన ముత్తయ్య సినిమా లండన్ లోని యుకె ఏషియన్ ఫిల్మ్ ఫెస్టివల్లో వరల్డ్ ప్రీమియర్‌గా ప్రదర్శితమైంది. 28వ కోల్ కతా అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో ఇండియన్ లాంగ్వేజెస్ కేటగిరీలో ఉత్తమ ఫీచర్ ఫిల్మ్, దుబాయ్‌లోని మెటా ఫిల్మ్ ఫెస్టివల్లో ఉత్తమ తొలి దర్శకుడు, ఇండిక్ చిత్రోత్సవాల్లో ఉత్తమ చిత్రం అవార్డులను గెలుచుకుంది. ఇది సౌత్ ఏషియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మాంట్రియల్ (కెనడా), హ్యాబిటాట్ ఫిల్మ్ ఫెస్టివల్ (న్యూ ఢిల్లీ) ఇండియా, ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ అల్బెర్టా (కెనడా), థర్డ్ యాక్షన్ ఫిల్మ్ ఫెస్టివల్ (కెనడా), సినిమాకింగ్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ (బంగ్లాదేశ్), ఇస్చియా గ్లోబల్ ఫెస్టివల్ (ఇటలీ)లలో కూడా ప్రదర్శించబడింది. ఈటీవీ విన్‌లో ఈ చిత్రం ప్రీమియర్ కాబోతున్న సందర్భంగా దర్శకుడు భాస్కర్ మౌర్య మాట్లాడుతూ, ఈటీవీ విన్ ద్వారా ముత్తయ్య చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడం సంతోషంగా ఉంది. నా మొదటి సినిమా ముత్తయ్య అనేక చలన చిత్రోత్సవాలలో గొప్ప గుర్తింపు పొందినందుకు ఆనందంగా ఉంది. పలు అవార్డ్స్ మా మూవీకి దక్కాయి. ప్రేక్షకులు ముత్తయ్య సినిమాను ఆదరిస్తారని నమ్మకం ఉంది. కె సుధాకర్ రెడ్డి, కొత్త నటుడు అరుణ్ రాజ్ అద్భుతంగా నటించారు అన్నారు. నిర్మాత వంశీ కారుమంచి మాట్లాడుతూ, తెలుగు ప్రేక్షకులు మంచి కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలను ఎప్పుడూ ఆదరిస్తారు. ఈటీవీ విన్ రీసెంట్‌గా ఎన్నో క్లాసిక్ మూవీస్ స్ట్రీమింగ్ చేసింది. ఈ వేసవి చివరలో ముత్తయ్య ఈటీవీ విన్‌లో ప్రీమియర్ కానుండటం సంతోషంగా ఉంది అని అన్నారు. నిర్మాత వృందా ప్రసాద్ మాట్లాడుతూ, ముత్తయ్య ఒక గొప్ప మూవీ. ఈ స్క్రిప్ట్ మమ్మల్ని ఎంతగానో ఆకట్టుకుంది. డైరెక్టర్ భాస్కర్ మౌర్యతో కలిసి పనిచేయడం మంచి ఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది.

# 'ది గర్ల్ ఫ్రెండ్' టీజర్ రిలీజ్

నేషనల్ క్రష్ రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా "ది గర్ల్ ఫ్రెండ్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు. రశ్మిక మందన్న బర్త్ డే సందర్భంగా "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా నుంచి విశెస్ చెబుతూ కొత్త పోస్టర్, టీజర్ సాంగ్ రేయి లోలోతుల రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో రశ్మిక వారియర్ లుక్‌లో గన్, కత్తితో పవర్ ఫుల్‌గా కనిపిస్తోంది. రేయి లోలోతుల పాటను మ్యూజిక్ డైరెక్టర్ హేషమ్ అబ్దుల్ వాహబ్ బ్యూటిఫుల్‌గా కంపోజ్ చేయగా, రాకేందు మౌళి క్యాచీ లిరిక్స్ అందిచారు. విజయ్ దేవరకొండ, హేషమ్ అబ్దుల్ వాహబ్, చిన్మయి శ్రీపాద ఆకట్టుకునేలా పాడారు. ఈ పాటలో వచ్చే పోయెమ్ ను డైరెక్టర్ రాహుల్ రవీంద్రన్ రాశారు. రేయి లోలోతుల పాట ఎలా ఉందో చూస్తే రేయి లోలోతుల సితార, జాబిలి జాతర, కన్నులలో వెన్నెలలే కురిసే,మదిమోసే తలవాకిట తడిసే, యెద జారెనే మనసు ఊగెనే, చెలి చెంతలో జగమాగెనే, యెద జారెనే మనసా.. అంటూ మంచి లవ్ ఫీల్‌తో సాగుతుందీ పాట. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాల్లో ఉన్న "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది.

నటీనటులు: రశ్మిక మందన్న, దీక్షిత్ శెట్టి, తదితరులు. టెక్నికల్ టీమ్: సినిమాటోగ్రఫీ కృష్ణన్ వసంత్, సంగీతం: హేషమ్ అబ్దుల్ వాహబ్, కాస్ట్యూమ్స్: శ్రావ్య వర్మ ప్రొడక్షన్ డిజైన్ ఎస్ రామకృష్ణ, మోనిక నిగోత్రి, పీఆర్ఓ వంశీ కాక, జీఎస్ కే మీడియా, మార్కెటింగ్: ఫస్ట్ షో, సమర్పణ: అల్లు అరవింద్, బ్యానర్స్: గీతా ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్‌మెంట్, నిర్మాతలు: ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి, రచన-దర్శకత్వం: రాహుల్ రవీంద్రన్.



# 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' సాంగ్ రిలీజ్

టీవీ యాంకర్ టర్న్డ్ హీరో ప్రదీప్ మాచిరాజు మోస్ట్ ఎవైటెడ్ మూవీ అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి వేసవిలో వన్ ఆఫ్ ది బిగ్గెస్ట్ ఎట్రాక్షన్‌గా ఏప్రిల్ 11న థియేటర్లలోకి రావడానికి సిద్ధంగా ఉంది. ఈ యూనిక్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను యంగ్ ట్యాలంటెండ్ డైరెక్టర్స్ డుయో నితిన్, భరత్ దర్శకత్వం వహిస్తున్నారు. మాంక్స్ అండ్ మంకీస్ బ్యానర్ నిర్మిస్తున్న ఈ ఎగ్జైటింగ్ ఎంటర్‌టైనర్‌లో దీపికా పిల్లి కథానాయికగా నటిస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, సాంగ్స్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ ప్రియమార సాంగ్ రిలీజ్ చేశారు. రథన్ సాంగ్ లవ్లీ మెలోడీ కంపోజ్ చేశారు. రాకేందు మౌళి రాసిన సాహిత్యం అద్భుతంగా వుంది. శరత్ సంతోష్, లిప్సిక భాష్యం వోకల్స్ మెలోడీని మరింత ఎలివేట్ చేశాయి. ప్రదీప్ దీపికల కెమిస్ట్రీ, ఆన్‌స్క్రీన్ లవ్లీగా వుంది. ప్రదీప్ తొలి చిత్రం లాగానే, అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి విడుదలకు ముందే మ్యూజికల్ హిట్‌గా సంచలనాలు సృష్టిస్తోంది. ఈ చిత్రంలో వెన్నెల కిషోర్, సత్య, గెటప్ శ్రీను కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఎంఎన్ బాలరెడ్డి కెమెరా మ్యాన్ గా పని చేస్తున్నారు, కోదాటి పవనకల్యాణ్ ఎడిటర్. సందీప్ బొల్లా కథ, డైలాగ్స్ అందించగా, ఆశిస్తేజ పులాల ప్రొడక్షన్ డిజైనర్. తారాగణం: ప్రదీప్ మాచిరాజు, దీపికా పిల్లి, వెన్నెల కిషోర్, సత్య, గెటప్ శ్రీను, మురళీధర్ గౌడ్, జి ఎం సుందర్, జాన్ విజయ్, రోహిణి, ఝాన్సీ, తదితరులు. సాంకేతిక సిబ్బంది: ప్రొడక్షన్ బ్యానర్: మాంక్స్ అండ్ మంకీస్, స్క్రీన్ ప్లే అండ్ దర్శకత్వం: నితిన్ – భరత్, సంగీతం: రథన్, డిఒపి: ఎంఎన్ బాలరెడ్డి, ఎడిటర్: కోదాటి పవనకల్యాణ్, ప్రొడక్షన్ డిజైనర్: ఆశిస్తేజ పులాల, కథ అండ్ మాటలు: సందీప్ బొల్లా, కోడైరెక్టర్: సంఘమిత్ర గడ్డం, కాస్ట్యూమ్ డిజైనర్: మానస నున్న, కొరియోగ్రఫీ: శేఖర్ విజె, విశ్వ రఘు, యష్, రామ్, సాహిత్యం: చంద్రబోస్, రాకేందు మౌళి, శ్రీధర్ ఆవునూరి, విఎఫ్ఎక్స్: దక్కన్ డ్రీమ్స్ విఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్: అరుణ్ పవార్, డి అండ్ ఎస్ఎఫ్ఎక్స్ అండ్ మిక్సింగ్: అన్నపూర్ణ స్టూడియోస్ డైరెక్షన్ టీం: కొలను కార్తీక్ దబ్బెట, బొక్క గౌతమి రెడ్డి, హిమవంత్, వీజే మద్దాల, అసోసియేట్ ఎడిటర్: లిఖిత్ లీ, ప్రొడక్షన్ మేనేజర్: ఏరోళ్ల ప్రమోద్ కుమార్, మేకప్ చీఫ్: ప్రవీణ్ (పాండు).



# 18న 'డియర్ ఉమ' విడుదల

ఆడియన్స్ ప్రస్తుతం రెగ్యులర్ ఫార్మాట్ చిత్రాల కంటే.. డిఫరెంట్ కంటెంట్, కాన్సెప్ట్ చిత్రాలను చూసేందుకు ఇష్టపడుతున్నారు. కొత్త పాయింట్‌ను ప్రేక్షకులు కోరుకుంటున్నారు. అలాంటి ఓ కొత్త పాయింట్‌తో ఫీల్ గుడ్ ఎమోషనల్ లవ్ స్టోరీగా 'డియర్ ఉమ' చిత్రం తెరకెక్కింది. తెలుగమ్మాయి అయిన సుమయ రెడ్డి హీరోయిన్‌గా, నిర్మాతగా, రచయితగా చేసిన ఈ చిత్రం ప్రస్తుతం ఆడియెన్స్ ముందుకు రానుంది. అలా మల్టీ టాలెంటెడ్ తెలుగమ్మాయి సుమయ రెడ్డి ఈ మూవీని సుమ చిత్ర ఆర్ట్స్ బ్యానర్ మీద నిర్మించారు. ఇందులో సుమయ రెడ్డి, పృథ్వీ అంబర్ జంటగా నటించారు. ఈ మూవీకి నిర్మాతగా సుమయ రెడ్డి.. లైన్ ప్రొడ్యూసర్‌గా నగేష్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా నితిన్ రెడ్డి వ్యవహరించారు. ఇక ఈ సినిమాకు సాయి రాజేష్ మహాదేవ్ స్క్రీన్ ప్లే, మాటలు, దర్శకత్వ బాధ్యతలు నిర్వర్తించారు. ఇక ఎన్నో చిత్రాలకు అద్భుతమైన విజువల్స్ అందించిన రాజ్ తోట కెమెరామెన్‌గా, బ్లాక్ బస్టర్ చిత్రాలకు మ్యూజిక్ అందించిన రదన్ సంగీత దర్శకుడిగా పనిచేశారు. ఇప్పటికే డియర్ ఉమ నుంచి వచ్చిన పోస్టర్లు, గ్లింప్స్, పాటలు, టీజర్ సినిమా మీద అంచనాలు పెంచేసిన సంగతి తెలిసిందే. ఓ ఫీల్ గుడ్ ఎమోషనల్ లవ్ స్టోరీని చూడబోతోన్నామని ఇప్పటి వరకు వచ్చిన కంటెంట్ చెబుతోంది. మరి ఈ ప్రేమ కథను చూసే టైం వచ్చింది. ఈ చిత్రానికి సంబంధించిన రిలీజ్ డేట్‌ను మేకర్లు తాజాగా ప్రకటించారు. ఫీల్ గుడ్ లవ్ స్టోరీతో పాటు చక్కని సందేశాన్ని ఇవ్వబోతోన్న ఈ చిత్రాన్ని ఏప్రిల్ 18న రిలీజ్ చేయబోతోన్నారు. హై టెక్నికల్ స్టాండర్డ్స్‌తో ఈసినిమాను లవ్, ఫ్యామిలీ, యాక్షన్ డ్రామా ఇలా అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా తెరకెక్కించారు. 18న ఈమూవీని భారీఎత్తున విడుదల చేయనున్నారు. ఈ చిత్రంలో కమల్ కామ రాజు, సప్తగిరి, అజయ్ ఘోష్, ఆమని, రాజీవ్ కనకాల, పృథ్వీ రాజ్, రూప లక్ష్మీ.



# 'హృదయ కాలేయం' 11వ యానివర్సరీ మీట్

హృదయ కాలేయం సినిమాతో బర్నింగ్ స్టార్‌గా ప్రేక్షకుల అభిమానం పొందారు సంపూర్ణేష్ బాబు. దర్శకుడు సాయి రాజేశ్ రూపొందించిన ఈ సినిమా 11 ఏళ్లకిందట రిలీజై సూపర్ హిట్ అందుకుంది. ఈ సినిమా 11వ యానివర్సరీ సందర్భంగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హీరో సంపూర్ణేష్ బాబు మీడియా మిత్రులతో మాట్లాడారు. బర్నింగ్ స్టార్ సంపూర్ణేష్ బాబు మాట్లాడుతూ, సినిమా కల సాకారం చేసుకునేందుకు వందలాది మంది ప్రయత్నిస్తుంటారు. వారిలో నాకు ఒకరిగా అవకాశం, గుర్తింపు దక్కడం అదృష్టంగా భావిస్తున్నా. నరసింహా చారిగా చిన్న పల్లెటూరి నుంచి వచ్చిన నన్ను హృదయకాలేయం సినిమాతో సంపూర్ణేష్ బాబుగా మార్చారు సాయి రాజేశ్ అన్న. ఆయనకు రుణపడి ఉంటాను. సాయి రాజేశ్ అన్న, ఆయన అమృత ప్రొడక్షన్స్ నాకు ఎప్పుడూ అండగా ఉంటాయి. సాయి రాజేశ్ అన్న కొంత టైమ్ పట్టినా నాతో మూవీ చేస్తా అన్నారు. హృదయ కాలేయం రిలీజ్ టైమ్‌లో దర్శకులు రాజమౌళి చేసిన ట్వీట్ వల్ల నాకు ఎంతో గుర్తింపు దక్కింది. ఎప్పుడు కలిసినా రాజమౌళి సంపూ ఎలా ఉన్నావు అని పలకరిస్తారు. ఆయన సినిమాలో అవకాశం వస్తే అంతకంటే కావాల్సింది ఏముంది. హృదయ కాలేయం టైమ్‌లో సందీప్ కిషన్ అన్న, మారుతి, తమ్మారెడ్డి భరద్వాజ ఎంతో సపోర్ట్ చేశారు. 11 ఏళ్లయినా ఇప్పటికీ హృదయ కాలేయం సినిమా గురించి ప్రేక్షకులు మాట్లాడుకోవడం సంతోషంగా ఉంది. ఈ 11 ఏళ్లలో హీరోగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా పలు చిత్రాల్లో నటించాను. త్వరలో సోదరా అనే మూవీతో మీ ముందుకు రాబోతున్నా. ఈ సినిమా ఈ నెల 25న రిలీజ్ కు వస్తోంది. మరో రెండు సినిమాలు రిలీజ్‌కు ఉన్నాయి. కామెడీతో పాటు సీరియస్ క్యారెక్టర్స్ కూడా చేయాలని అనుకుంటున్నా. బిగ్ బాస్ నుంచి బయటకు వచ్చినప్పుడు చాలామంది ఆ షోలో ఉంటే బాగుండేది కదా అన్నారు.కానీ నా లైఫ్ స్టైల్ కు అక్కడి పరిస్థితికి సరిపోక ఉండలేకపోయాను. నా సంపాదనలో కొంత ఛారిటీకి ఇవ్వడం ఎంతో సంతృప్తిని కలిగిస్తోంది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండను. ఎవరైనా విమర్శించినా వాటిని సీరియస్‌గా తీసుకోను. కనీసం కారులో తిరగగలనా అని అనుకున్న నన్ను హృదయ కాలేయం సినిమా, సాయి రాజేశ్ అన్న ఇచ్చిన అవకాశంవల్ల ఫ్లైట్స్‌లో తిరిగాను. త్వరలో మరిన్ని మంచి మూవీస్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నా అన్నారు.



# విటమిన్ సి పుష్కలంగా ఉండే పండ్లు



శరీరానికి సి-విటమిన్ ఎంతో అవసరం. కణాల అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ముఖ్యంగా తెల్ల రక్తకణాల సంఖ్యను పెంచి.. వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించే గుణం సి-విటమిన్‌కు ఉంది. ఇంతకీ ఏయే పండ్లలో సి-విటమిన్ ఎక్కువ దొరుకుతుందో తెల్సుకుందాం. వందగ్రాముల నారింజలో 53 మిల్లీ గ్రాముల సి-విటమిన్ ఉంటుంది. గుప్పెడు నల్లద్రాక్ష తింటే 181 మి.గ్రా సి.విటమిన్ లభ్యమవుతుంది. అంటే నారింజ పండ్లకంటే మూడు రెట్లు ఎక్కువ. కివి పండ్లలో మినరల్స్, ఫైబర్ కంటెంట్ ఎక్కువ. వంద గ్రాముల కివి పండ్లలో 93 మి.గ్రా. విటమిన్-సి దొరుకుతుంది. స్ట్రాబెర్రీస్‌లో అధికంగా ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. కనీసం వందగ్రాముల స్ట్రాబెర్రీలను తింటే 58 గ్రామలు సి- విటమిన్ శరీరానికి అందుతుంది.

# మధురం శ్రీరామనామం


పవిత్రతకు సీతాదేవి
సోదర మైత్రికి లక్ష్మణుడు
వినయానికి భరతుడు
విశ్వాసానికి గుహుడు
స్నేహానికి సుగ్రీవుడు
భక్తికి శబరి, హనుమంతుడు
ఇలా ఎన్నో మహోన్నత
విలువలతో కూడిన
రమణీయమైన రామ కథను
ఎన్ని సార్లు విన్నా తనివి తీరదు
శ్రీరామ నామం ఎంతో మధురం
శ్రీరాముని జన్మదినం
లోకానికంతటికీ పర్వదినం
సీతారాముల కళ్యాణం
సర్వజనులకు ఆనంద దాయకం.

- కాయల నాగేంద్ర

# జుట్టురాలకుండా ఉండేందుకు

**నల్లని ఒత్తైన పొడవాటి జుట్టు ఉండాలని అమ్మాయిలంతా కోరుకుంటారు. కానీ ఆ ఆశ అందరికీ నెరవేరడం లేదు. వాతావరణ కాలుష్యం, పోషకాహార లోపం, ఒత్తిడి, ఆందోళన, నిద్రలేమి, రక్తహీనత వంటి కారణాల వల్ల యువతులు, మహిళలు జుట్టురాలే సమస్యను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు పాటించాల్సిన జాగ్రత్తలు..**

**పోషకాహారం :** జుట్టు రాలడానికి ప్రధాన కారణం వెంట్రుకల కుదుళ్ల బలహీనమవడమే. కుదుళ్ల బలంగా ఉండాలంటే విటమిన్లు, మినరల్స్, ప్రొటీన్లు ఉండే పోషకాహారం తీసుకోవాలి. రోజు ఆకుకూరలు, గుడ్లు, చేపలు, నట్స్, మొలకలు, పండ్లు ఉండేలా డైట్ ప్లాన్ చేసుకోవాలి.



**మసాజ్ :** వెంట్రుకల కుదుళ్లు బలంగా ఉండేందుకు వాటికి తగినంత రక్త ప్రవాహం అందేందుకు మాడుమీద మసాజ్ చేసుకోవాలి. ప్రతీ రోజూ కనీసం పదిహేను నిమిషాలు కొబ్బరినూనెతో తలమీద సున్నితంగా మర్దన చేసుకోవాలి. దీని వల్ల కుదుళ్లు ఉత్తేజితమై శిరోజాలు ఆరోగ్యంగా ఉంటాయి.

**గుడ్లు :** జట్టు రాలడాన్ని అరికట్టి వెంట్రుకలకు పోషణ అందించడంలో గుడ్లు ప్రముఖ పాత్ర పోషిస్తాయి. ఒక గిన్నెలో కోడిగుడ్డు తెల్లసొన వేసి నురుగు వచ్చేలా బాగా గిలక్కొట్టాలి. దీనిని వెంట్రుకల కుదుళ్లకు చేరేలా తలకు పట్టించాలి. కనీసం ఇరవై నిమిషాలు ఆరనివ్వాలి. తర్వాత గోరువెచ్చని నీటితో కడిగి మైల్డ్ షాంపుతో తలస్నానం చేయాలి. ఇలా వారానికి ఒకసారి చేస్తే జుట్టు ఒత్తుగా పెరుగుతుంది.

**కొబ్బరి పాలు :** కొబ్బరి పాలలో క్యాల్షియం, ఐరన్, పాస్పరస్, విటమిన్లు, ప్రొటీన్లు సమృద్ధిగా ఉంటాయి. తాజా కొబ్బరి పాలను తలకు పట్టించి అరగంట ఆరనివ్వాలి. తర్వాత తలస్నానం చేయాలి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే జుట్ట రాలడం తగ్గుతుంది. వెంట్రుకలకు కాల్సిన తేమ పోషణ అందుతాయి.

**కలబంద :** కలబంద గుజ్జును తలకు పట్టించి గంట సేపు ఆరనివ్వాలి. తరవాత గోరువెచ్చని నీటితో కడగాలి. కలబంద గుజ్జు తలలోని పీహెచ్ లెవల్స్‌ని సమతుల్యం చేస్తోంది. చుండ్రును నివారిస్తుంది.

**గ్రీన్ టీ :** ముందుగా గ్రీన్ టీ తయారు చేసుకుని చల్లార్చి పక్కన పెట్టండి. తలస్నానం పూర్తయిన తరువాత ఈ టీని తల వెంట్రుకలకు పట్టిస్తే కండిషనర్‌లా చేసి వెంట్రుకలకు మెరుపు నిస్తుంది.

# కమనీయం, రమణీయం సీతారాముల కల్యాణం

శ్రీరామనవమి హిందువులకు ముఖ్యమైన పండుగ. శ్రీరాముడు వసంత ఋతువులో చైత్ర శుద్ధ నవమి, గురువారము నాడు పునర్వసు నక్షత్రపు కర్కాటక లగ్నంలో సరిగ్గా అభిజిత్ ముహూర్తంలో అంటే మధ్యాహ్నం 12 గంటల వేళలో త్రేతాయుగంలో జన్మించాడు. ఆ మహనీయుని జన్మదినమును ప్రజలు పండుగగా జరుపుకుంటారు. హిందూ మతంలో శ్రీరామ నవమికి ఎంతో ప్రాధాన్యత ఉంది. హిందూ మతాన్ని విశ్వసించే వారందరూ శ్రీరామ నవమి పండుగ రోజున శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు. అదే విధంగా శ్రీరాముని ఆలయాలు, ఆంజనేయుని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో శ్రీరాముని ప్రాముఖ్యత, శ్రీ సీతారాముల కళ్యాణ విశిష్టత, పూజా విధానా లేంటో తెలుసుకుందాం.



**శ్రీరాముని ప్రాముఖ్యత:** రామాయణంలో శ్రీరాముడికి వశిష్ట మహర్షి నామకరణం చేశారు. ఇందులో రమంతే యోగినో యత్ర రామ అని ఒక అర్థం అంటే.. యోగీశ్వరులు ఏ దేవుడి నుంచి ఆస్వాదన చెందుతారో వారే రాముడు అని అర్థం. శ్రీరామ నవమి రోజున రామ నామ స్మరణ చేయడం వలన అనేక పుణ్య ఫలం లభిస్తుందని చాలా మంది నమ్ముతారు. శ్రీరామ నవమి రోజే సీతారాముల కళ్యాణం జరిగిందని, పట్టాభిషేకం కూడా ఇదే రోజు జరిగిందని చెబుతారు. అందుకని తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా సీతారాముల కళ్యాణం నిర్వహిస్తారు. శ్రీరామ నవమి నాడు ప్రత్యేక పూజలు చేయడం, కళ్యాణం నిర్వహించడం, రామ మంత్రాలు జపించడం వల్ల వెయ్యి రెట్ల ఫలితం కలుగుతుందని విశ్వసిస్తారు. అంతేకాకుండా రామనామాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో జపించడం వల్ల అనేక సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుందని పండితులు అంటారు.

శ్రీరామచంద్రుడు అయోధ్య రాజు దశరథుని కుమారుడిగా అవతరించాడు, అతను ఇక్ష్వాకుల మహారాజు వంశానికి చెందినవాడు. దశరథుడికి ముగ్గురు భార్యలు. కౌసల్య, కైకేయి, సుమిత్ర, కానీ అతనికి పిల్లలు లేరు. మహర్షి వశిష్టుని సలహా మేరకు రాజు పుత్రకామేష్ఠి యాగం చేస్తాడు. ఫలితంగా, ముగ్గురు భార్యలకు కుమారులు జన్మిస్తారు. కౌసల్యకు రాముడు, కైకేయికి భరతుడు, సుమిత్రకు లక్ష్మణుడు, శత్రుఘ్నుడు.

శ్రీరాముని జీవితం, కార్యకలాపాలను మహర్షి వాల్మీకి రామాయణంలో వివరించారు. శుకదేవ గోస్వామి పరీక్షిత్ మహారాజుకు చెప్పిన రామాయణం యొక్క సంగ్రహరూపం శ్రీమద్‌భాగవతం (భాగవత పురాణం) తొమ్మిదవ స్కంధంలో చేర్చబడింది. శ్రీరామనవమి అనేది హిందూ మతం ప్రకారం చైత్ర మాసం తొమ్మిదవ రోజున రాముడి జన్మదినాన్ని జరుపుకునే ఒక హిందూ పండుగ. రాముడు అయోధ్య రాజు దశరథుడు, కౌసల్య దంపతుల మొదటి కుమారుడు, హిందూ దేవుడు విష్ణువు యొక్క ఏడవ అవతారంగా నమ్ముతారు. రాముడు కేవలం ఒక సాధారణ యువరాజు కాదు. అతను విశ్వాన్ని సంరక్షించే భగవంతుడు విష్ణువు అవతారమని నమ్ముతారు. భూమి నుండి చెడును తొలగించి ధర్మాన్ని స్థాపించడానికి భువికి దిగివచ్చాడు. అందువల్ల, అతని జననం అయోధ్య ప్రజలు, స్వర్గంలో దేవతలు జరుపుకునే ఒక చిరస్మరణీయ సందర్భం.

**పూజా విధానం:**

శ్రీరామ నవమి రోజున సూర్యోదయం కంటే ముందే నిద్రలేవాలి. ఇంట్లో మామిడాకుల తోరణాలు కట్టాలి, కొబ్బరికాయను కలశంపై ఉంచాలి. శ్రీ సీతారాములకు ధూపం, దీపం, పండ్లు, పువ్వులు, వస్త్రాలు, ఆభరణాలు సమర్పించాలి. రాములోరికి తీపి పదార్థాలను నైవేద్యంగా సమర్పించాలి. పూజ పూర్తయిన తర్వాత విష్ణు సహస్రనామం పఠించి హారతి ఇవ్వాలి. సామర్థ్యం మేరకు అన్నదానం చేయాలి.

**రామ జపం విశిష్టత:**

రామ అనే రెండక్షరాలను జపించడం వల్ల మనలో ఏకాగ్రత పెరిగి ఆధ్యాత్మికతపై ఆసక్తి పెరిగేలా చేస్తుంది. అంతేకాదు ఈ ఒక్క నామంతో దుష్ఫలితాలను పోగొట్టుకోవచ్చు. ఈ మంత్రాలను పఠించడానికి ముందు భగవంతుని విగ్రహం ముందు దీపం వెలిగించాలి. ఇలా చేయడం వల్ల శుభ ఫలితాలొస్తాయని పండితులు చెబుతున్నారు. శ్రీరాముని అనుగ్రహం కోసం శ్రీరామ నవమి రోజున రాముని విశిష్టత తెలిపే ఈ శ్లోకాలను కూడా మీ పిల్లలతో చదివించండి.. వారు రాముని జీవితం ఆదర్శంగా తీసుకునేలా తీర్చిదిద్దండి.

**ఆపదా మపహార్తారం దాతారం సర్వసంపదామ్।**
**లోకాభిరామం శ్రీరామం భూయో భూయో నమామ్యహమ్॥**
**దక్షిణే లక్ష్మణస్య వామేచ జనకాత్మజాపురతో**
**మారుతిర్యస్యతం వందే రఘునందనమ్**
**కూజంతం రామ రామేతి మధురం మధురాక్షరం**
**ఆరుహ్యా కవితా శాఖాం వందే వాల్మీకి కోకిలమ్**

ఈ శ్లోకాలను పఠించడం వల్ల శ్రీరాముని అనుగ్రహం తప్పకుండా లభిస్తుందని నమ్ముతారు. సుందరకాండ పఠించాలి. శ్రీరామనవమి రోజున రామ భక్తులందరూ విధిగా శ్రీరాముడిని స్మరించుకోవాలి. సంతోషకరమైన వైవాహిక జీవితం కోసం శ్రీ సీతారాములను పూజించాలి. జీవితంలో కష్టాల నుంచి విముక్తి పొందడానికి గంగా జలాన్ని లేదా ఏదైనా పవిత్ర నది నీటిని ఒక పాత్రలో తీసుకుని ఓం హ్రీం క్లీం రామచంద్రాయ శ్రీ నమః అనే మంత్రాన్ని 108 సార్లు జపించాలి. దాన ధర్మాలు చేయాలి.

శ్రీరామ నవమి రోజున రామాలయంలో పసుపు రంగు వస్త్రాలను సమర్పించాలి. అదే విధంగా సామర్థ్యం మేరకు పేదలకు అన్నం, బట్టలు తదితర వస్తువులను దానం చేయాలి. తండ్రి మాటను జవదాటని తనయుడిగా, సోదరులను అభిమానించిన అన్నగా, భార్య దూరమైనా నిరంతరం ఆమె కోసం పరితపించే భర్తగా, ప్రజల సంక్షేమం కోసమే వారి మాటకు విలువిచ్చిన రాజుగా ఎక్కడా ధర్మం తప్పకుండా మనిషి అనేవాడు ఇలా జీవించాలని చూపించినవాడు శ్రీరాముడు. ధర్మానికి ప్రతీక శ్రీరామచంద్రుడు. త్రేతాయుగంలో శ్రీమహావిష్ణువే లోక కళ్యాణం కోసం రాముడిగా అవతరించి, దుష్ట శిక్షణ చేశాడని రామాయణం తెలుపుతుంది. తండ్రి ఇచ్చిన మాట కోసం కట్టుబడి అరణ్యాలకు వెళ్లిన రాముడు ఇప్పటికీ ఎప్పటికీ ఆదర్శ మూర్తే. రామాయణంలో రాముడి లక్షణాలు గురించి వర్ణిస్తూ షోడశ మహాగుణాలు ఆయనలో ఉన్నట్లు తెలిపారు. అయితే రాముడితోపాటు సీత, లక్ష్మణుడు, హనుమంతుడు కూడా కొన్ని ధర్మాలకు ప్రతీకలుగా నిలిచారు. అయితే రాముడిలోని పదహారు గుణాలే మహోన్నత వ్యక్తిగా తీర్చిదిద్దాయి. గుణ వంతుడు, వీర్యవంతుడు, ధర్మా త్ముడు, కృతజ్ఞతాభావం కలిగిన వాడు, సత్యం పలికేవాడు, దృఢమైన సంకల్పం కలిగిన వాడు, చారిత్రం కలిగిన వాడు, సకల ప్రాణుల మంచి కోరేవాడు, విద్యా వంతుడు, సమం ర్థుడు, ఎన్నిసార్లు చూసినా ఇంకా చూడాలనిపించే సౌందర్యం కలిగినవాడు, ధైర్య వంతుడు, క్రోధాన్ని జయిం చినవాడు, తేజస్సు కలిగిన వాడు, ఎదుటివారిలో మంచిని చూసేవాడు, అవసరమైనప్పుడు కోపాన్ని తెచ్చుకోగలిగినవాడు.



శ్రీరామ నవమిని వివిధ ఆచారాలు, ప్రార్థనలు, ఉత్సవాలతో జరుపుకుంటారు. చాలా మంది భక్తులు రామనవమి నాడు ఉపవాసం ఉండి తపస్సుద్ధిని సాధిస్తారు. వారు ఆహారం తినకుండా ఉండి, శాంతి, శ్రేయస్సు, కోరికలు నెరవేరాలని శ్రీరాముని ఆశీస్సులు కోరుతూ ప్రార్థనలు చేస్తారు. కొంతమంది భక్తులు రామాయణం నుండి శ్లోకాలు పఠించడంలో లేదా రాముడి జీవితం, బోధనల ప్రాముఖ్యతను ప్రతిబింబించే ఆధ్యాత్మిక ప్రసంగాలలో పాల్గొంటారు. కొన్ని ప్రాంతాలలో రాముడు, సీత, లక్ష్మణుడు, హనుమంతుడి అలంకరించబడిన విగ్రహాలతో ఊరేగింపులు సంగీతం, మంత్రోచ్చారణలు, నృత్యాల మధ్య నిర్వహించబడతాయి. ఈ ఊరేగింపులు రాముడి దైవిక అవతారం యొక్క ఆనందకరమైన వేడుక, చెడుపై మంచి విజయాన్ని సూచిస్తాయి. శ్రీరాముడు ఆశీర్వదించిన దైవిక నైవేద్యం వలె పండ్లతో కూడిన ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేస్తారు. రామ నవమి సమయంలో భక్తులు ఇతరుల పట్ల తమ కృతజ్ఞత, కరుణను వ్యక్తం చేయడంతో పేదలకు ఆహారం పెట్టడం, దానధర్మాలు కూడా సర్వసాధారణం. శ్రీరామ నవమి అనేది ఆధ్యాత్మికతకు ప్రతిబింబం, భక్తి, వేడుకల సమయం, శ్రీరాముని దైవిక ఆదర్శాలైన నీతి, ప్రేమ, కరుణ భక్తులను ఏకం చేస్తుంది. ధర్మం యొక్క శాశ్వత సూత్రాలను, భక్తి యొక్క శాశ్వత శక్తిని గుర్తు చేస్తుంది.

- రేపాక రఘునందన్

# కొత్త ఆర్థిక సంవత్సరంలో.. సర్కార్‌కు నిధుల సవాల్

**ఆర్థిక ప్రణాళికపై కేంద్రం ఆంక్షల ప్రభావం**

**సొంత ఆదాయంపైనే ఎక్కువ ఆధారం**

**కీలకం కానున్న హామీల అమలు**

**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త** కొత్త ఆర్థిక సంవత్సరం 2025-26లో తెలంగాణ సర్కార్‌కు నిధులు పెద్ద సవాల్ కానున్నాయి. అప్పులను సమకూర్చుకునే విషయంలో కేంద్ర ఆర్థిక ఆంక్షలు, గ్రాంట్లలో కోత వంటి వాటి ప్రభావం రాష్ట్ర ఆర్థిక ప్రణాళికపై చూపించనుంది. ఇచ్చిన హామీలను విధిగా అమలు చేయడం తప్పనిసరి పరిస్థితుల్లో అందుకు అవసరమైన నిధుల సమీకరణపై ప్రభుత్వం మల్లగుల్లాలు పడుతోంది. అసలే తెలంగాణ ఖజానా లోటుతో కష్టాల్లో కొట్టుమిట్టాడుతోంది. ఆదాయ, వ్యయాలు మధ్య వ్యత్యాసం భారీగా ఉండటంతో అభివృద్ధి, సంక్షేమానికి నిధుల కొరత ఏర్పడింది. నెలవారీ ఆదాయం మరో రూ.4వేల కోట్లు పెరిగితే తప్ప ఆర్థిక పరిస్థితి మెరుగు పడేలా కనిపించడం లేదని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల ప్రకటించడం విశేషం. ఆర్థిక శాఖ లెక్కల ప్రకారం తెలంగాణలో ప్రస్తుతం నెలకు రూ.18వేల 500కోట్ల ఆదాయం వస్తోంది. అయితే. తెచ్చిన అప్పుల కిస్తీలు, వడ్డీలు, ప్రభుత్వ ఉద్యోగుల జీతాలకే ప్రతి నెలా రూ.13వేల కోట్లు ఖర్చవుతోంది. మిగిలిన రూ.5 వేల కోట్లతోనే సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేయాల్సిన పరిస్థితి తప్పడం లేదు. ఈ నేపథ్యంలోనే ఈ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.3,04,965 కోట్లతో వార్షిక అంచనా బడ్జెట్‌ను తీసుకొచ్చింది. ఇందులో ఆరు ఎన్నికల హామీల అమలు కోసం రూ.56,000 కోట్లకు పైగా అవసరం ఉండగా, బహిరంగ మార్కెట్ రుణాల ద్వారా రూ.64,000 కోట్లు సేకరించాలని భావిస్తోంది. మరో పక్క రాష్ట్ర బకాయిలు రూ. 4.51 లక్షల కోట్లకు పైగా (ఎఫ్ఆర్‌బిఎం రుణాలు) ఉన్నాయి మరియు వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఇది రూ. 5 లక్షల కోట్లకు పైగా పెరుగుతుందని అంచనా వేసింది. 2025-26లో సొంత పన్ను ఆదాయం రూ.1,45,420 కోట్లుగా బడ్జెట్‌లో అంచనా వేయబడింది. ఇదే సమయంలో బడ్జెట్ వెలుపల రుణాల సమస్యను పరిష్కరించడానికి, రుణ ఖర్చులను తగ్గించడానికి మరియు ఈ రుణాలకు సంబంధించిన తిరిగి చెల్లించే కాలాలను పొడిగించడానికి రాష్ట్రం ఆర్థిక సంస్థలతో చురుకుగా చర్చలు జరుపుతోంది, ఈ పరిస్థితుల్లో అప్పుల విషయంలో కేంద్ర ఆర్థిక నియంత్రణ చర్యలు సర్కార్‌ను ఇబ్బందులపాల్చేసేవిగా ఉన్నాయి. కేంద్రం నుండి ఇప్పటి వరకూ ఆశించిన గ్రాంట్లు రానప్పటికీ మరోమారు 64 వేల కోట్ల రూపాయలను అంచనా బడ్జెట్‌లో పేర్కొంది. కీలకమైన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు ఎన్నికల హామీలలో మహిళలకు నెలకు రూ.2,500, రూ.500 కి గ్యాస్ సిలిండర్, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతు భరోసా కింద రైతులు మరియు కౌలు రైతులకు ఎకరానికి రూ.15,000 ఉన్నాయి. ఇక గృహ జ్యోతి కింద అన్ని గృహాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు కింద ఇంటి స్థలం మరియు ఇల్లు లేని వారికి ఐదు లక్షలు, యువ వికాసం కింద విద్యార్థులకు రూ.5 లక్షలు, చేయు పథకం ప్రకారం నెలకు రూ.4 వేల సామాజిక భద్రతా పెన్షన్ అమలు చేయడం ప్రభుత్వానికి సవాల్‌గా మారనుంది. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖకు రూ.24,439 కోట్లు కేటాయించగా, ఇందులో రైతు భరోసా నిమిత్తం ఎకరానికి ఏటా రూ.12,000 పెట్టుబడి మద్దతు, రైతుల నుండి సేకరించిన సన్న రకం వరికి క్వింటాలుకు రూ.500 అదనపు ప్రోత్సాహకం చెల్లించాల్సి ఉంది. వీటన్నింటికీ పెద్ద ఎత్తున నిధులు కావాల్సి ఉంది. అలాగే కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి, సమ్మక సాగర్ తదితర సాగు నీటి ప్రాజెక్టుల పనులను కొంత వరకూ అయినా చేపట్టాల్సి ఉంటుంది. మరోపక్క పీఆర్సీ అమలు చేయాలని విద్యుత్ ఉద్యోగులు, ఆర్టీసీ ఉద్యోగులు ప్రభుత్వంపై వత్తిడి తెస్తున్నారు. దీంతో పాటు కొత్త ఉద్యోగుల రిక్రూట్‌మెంట్ వల్ల శాలరీ బడ్జెట్ పెరగనుంది. దీనికి ఒకట్రెండు పెండింగ్ డీఏలు తోడైతే ఆ మేరకు అదనపు నిధులు కావాలి. పైగా గత ఏడాదితో పోలిస్తే అప్పుల కిస్తీలు, వడ్డీల మొత్తం కూడా పెరగనుంది. నేపథ్యంలో అందుకు అనుగుణంగా నిధులను సమకూర్చు కోవడంపై దృష్టిసారించింది.

# రాష్ట్రంలో పెరుగుతున్న పులుల సంఖ్య

**13 జిల్లాల్లో నమోదైన కదలికలు - అమ్రాబాద్ టైగర్ రిజర్వ్**

**అత్యధికంగా 33 పులులు ఉన్నట్లు నిర్ధారణ**

**- కవ్వాల్ టైగర్ రిజర్వ్ వెలుపల ఐదారు తిరుగుతున్నట్లు గుర్తింపు**

**హైదరాబాద్,ఏప్రిల్ 5, ప్రభాత వార్త :** తెలంగాణలో పెద్ద పులుల సంఖ్య పెరుగుతోంది. రాష్ట్రంలోని రెండు పులుల అభయారణ్యాలైన అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ (ఏటీఆర్), కవ్వాల్ టైగర్ రిజర్వ్ (కేటీఆర్)లలోనే కాకుండా కొత్త ప్రదేశాల్లోనూ పులులు కనిపిస్తున్నట్లు సమాచారం. కొన్నిచోట్ల 30, 40 ఏళ్ల తర్వాత వాటి కదలికలు రికార్డవుతున్నట్లు తెలిసింది. టైగర్ రిజర్వ్‌లలో పులుల సంఖ్య పెరుగుదలకు అనుకూల పరిస్థితులు ఉండటంతోపాటు పొరుగునే ఉన్న మహారాష్ట్రలోని తిప్పేశ్వర్, తడోబా, ఛత్తీస్ గఢ్ లోని ఇంద్రావతి అభయారణ్యాల్లోంచి రాష్ట్రంలోకి పులుల వలసలు క్రమంగా పెరుగుతున్నాయి. దీనికి ప్రధాన కారణం తెలంగాణలో మెరుగైన అటవీ విస్తరణ, వేటకు తగిన సంఖ్యలో జంతువులు, నీటివనరులు, గడ్డి భూములు ఉన్నాయి. దీంతో పులులు ఇక్కడకు తరలి వస్తున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలోని మొత్తం 33 జిల్లాలకుగాను 13కుపైగా జిల్లాల్లో పులుల కదలికలను అధికారులు ఇటీవల గుర్తించారు. ఒక పులి స్వేచ్ఛగా తిరుగుతూ తన జీవనాన్ని సాగించేందుకు 50 చ.కి.మీ. అడవి అవసరమవుతుంది. దీన్నిబట్టి తెలంగాణలోని అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ రిజర్వ్‌లతో కలుపుకుంటే దాదాపు 5 వేల చ.కి.మీ. అటవీ ప్రాంతం అందుబాటులో ఉంది. ఇది సుమారు 100 పులులు జీవించేందుకు, స్థిరనివాసం ఏర్పరచుకోవడానికి అవకాశం ఉందని పర్యావరణ నిపుణులు చెబుతున్నారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ప్రస్తుతం రాష్ట్రంలోనే అత్యధికంగా 33 పులులు ఉన్నట్లు తాజా నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఇక కవ్వాల్లో కోర్ ఏరియాలో కొంతకాలంగా ఒక్క పులి కూడా స్థిరనివాసం ఏర్పరచుకోలేదంటున్నారు. అయితే మహారాష్ట్ర తెలంగాణ (ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా) టైగర్ కారిడార్, సరిహద్దు ప్రాంతాల్లో ఐదారు పెద్ద పులులు సంచరిస్తున్నట్లు తాజా ఉదంతాలు స్పష్టం చేస్తున్నాయి. ఇటీవల కాలంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే మనుషులపై పులుల దాడులు, ఒకరి మృతి, మరొకరు తీవ్రంగా గాయపడటం, పలుచోట్ల పశువుల సంహారం వంటివి చోటుచేసుకుంటున్న విషయం తెలిసిందే. దాదాపు 10 నుంచి 15 ఏళ్ల కిందట టైగర్ టెరిటరీగా ఉన్న అడవులు కొన్నిచోట్ల ఆక్రమణలతో పొలాలు, పత్తి చేన్లుగా మారిపోయాయి. మళ్లీ పులులు అక్కడకు చేరుకొనేటప్పటికి పత్తిచేన్లు మూడున్నర, నాలుగు అడుగుల మేర ఏపుగా పెరగడం, కిందకు వంగి పత్తి ఏరే కూలీలను వెనక నుంచి చూసి పులులు ఎరగా పొరబడి దాడులకు పాల్పడుతున్నాయనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. మహారాష్ట్రలో సంతానానికి జన్మనిచ్చిన తర్వాత పెద్ద పులులు ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్న క్రమంలో సరైన ఆవాసం దొరకకపోవడంతోపాటు ఆహారాన్వేషణలో దాడులు జరుగుతున్నాయని అధికారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పులులు ఒకే మార్గంలో కాకుండా 3, 4 దిశల నుంచి వస్తుండటం వల్ల వాటి కదలికలను అంచనా వేయడం కష్టంగా మారుతోందన అధికారులు చెబుతున్నారు. కొన్నేళ్లుగా పెద్ద పులులు కనిపించని భూపాలపల్లి, ఏటూరునాగారం, కిన్నెరసాని, పాకాల, మంచిర్యాల, ఇచ్చోడ, బోథ్, పెద్దపల్లి వంటి చోట్ల ఇటీవల కాలంలో పులుల కదలికలు నమోదయ్యాయి. రాష్ట్ర పర్యావరణానికి సంబంధించి దీన్ని ముఖ్యమైన పరిణామంగా పర్యావరణ నిపుణులు చెబుతున్నారు. దేశవ్యాప్తంగా మొత్తం 54 పులుల అభయారణ్యాలు ఉండగా వాటిలో 2 వేల చ.కి.మీ. పైబడి అటవీ వైశాల్యమున్న కొన్నింటిలో ఏపీలోని నాగార్జునసాగర్‌శ్రీశైలం టైగర్ రిజర్వ్ (ఎన్ఎస్ఈఆర్) 3,728 చ.కి.మీ.లలో. తెలంగాణలోని అమ్రాబాద్ 2,611 చ.కి.మీ.లలో, కవ్వాల్ టైగర్ రిజర్వ్ 2,016 చ.కి.మీ.ల విస్తీర్ణంలో విస్తరించి ఉన్నాయి. పులికి హాని జరగకుండా సంరక్షించుకుంటే దాని ద్వారా ఇతర జంతువులకూ రక్షణ లభిస్తుంది. పర్యావరణ వ్యవస్థ, జీవవైవిధ్యం కూడా పులితోనే ముడిపడి ఉంది. అడవులు, ముఖ్యంగా పులుల అభయాణ్యాల నుంచే వర్షపునీరు కిందకు ప్రవహించి నదుల్లోకి చేరుతోంది. వాననీటితోపాటు బురద, ఇసుక వంటివి నదుల్లోకి సిల్ట్ రూపంలో చేరకుండా అడవులు అడ్డుకుంటాయి. పండ్లు, ఫలాలతోపాటు అడవుల్లోని ఔషధ మొక్కల ద్వారా మనకు మందులు లభిస్తున్నాయి.



# కుటుంబాల్లో చిచ్చురేపుతున్న వివాహేతర సంబంధాలు

**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** వివాహేతర సంబంధాలు అనేక కుటుంబాల్లో చిచ్చురేపుతున్నాయి. పెళ్లయి ఐదేళ్ల అంతకన్నా ఎక్కువ సంవత్సరాలు గడిచి ఇద్దరు, ముగ్గురు పిల్లలు వున్న తరువాత కూడా దంపతుల్లో ఒకరు దారితప్పుతూ అక్రమ సంబంధాల బాటన పయనించడంతో పాటు తమ జీవిత భాగస్వాములు లేదా పిల్లలను చంపుతున్న ఘటనలు ఇటీవల కాలంలో ఎక్కువవుతున్నాయి. గడచిన నెలన్నర రోజుల వ్యవధిలో రాష్ట్రంలోని నాలుగు వేరు వేరు ప్రాంతాలలో జరిగిన ఘటనల్లో మూడు చోట్ల భర్తలు హత్యలకు గురికాగా ఒకచోట ముగ్గురు చిన్నారులు అసువులు బాశారు. నాలుగు ఘటనల్లోనూ భార్యలతో పాటు వారి ప్రియులు, కిరాయి హంతకులు నిందితులుగా వుండడం గమనార్హం. కొన్ని రకాల సినిమాలు, సీరియళ్లు సోషల్ మీడియా ప్రభావం వల్ల ఇటువంటివి పెరిగాయని పోలీసులు చెబుతున్నారు. ఇటీవల కాలంలో దంపతుల మధ్య తలెత్తుతున్న చిన్నపాటి గొడవలు, మనస్పర్థలు వివాహేతర సంబంధాలకు దారితీస్తూ చివరకు పగలు, ప్రతీకారాల వరకు వెళుతూ జీవిత భాగస్వాముల హత్యలకు దారితీస్తోంది. ఇందులో మొదటగా వరంగల్ జిల్లా హనుమకొండలో ఫిబ్రవరి నెలలో జరిగిన యువ వైద్యుడు సుమంత్ రెడ్డి హత్య రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది. ఆసుపత్రి నుంచి కారులో వస్తున్న అతన్ని గుర్తు తెలియని దుండగులు దాడిచేసి తలపై సుత్తితో కొట్టడం తెలిసిందే. ఈ దాడి లో తీవ్రంగా గాయపడ్డ అతను ఎనిమిది రోజుల పాటు మృత్యువుతో పోరాడి మరణించాడు. దీనిపై విచారణ చేబట్టిన పోలీసులు ఈ దారుణానికి వైద్యుడి భార్య ఫ్లో రా మారియా, ఆమె ప్రియుడు శామ్యూల్, వారి సహచరుడు సైబరాబాద్‌లో ఏ ఆర్ కానిస్టేబుల్‌గా వున్న రాజ్‌కుమార్‌లు కారణమని తేలింది. వైద్యుడి భార్య శామూ్యల్‌తో వున్న అక్రమ సంబంధం కారణంగా వైద్యుడు హత్యకు గురయ్యాడు. దీని తరువాత మహబూబాబాద్ జిల్లా శనిపురంలో వారం రోజుల క్రితం హెల్త్ సూపర్ వై జర్ పార్థసారథి హత్య ఈ కోవలోకే వస్తుంది. ఇతని భార్య స్వప్న తన ప్రియుడు టీచర్‌గా వున్న విద్యాసాగర్‌తో కలిసి మరో ఇద్దరు కిరాయి హంతకులను నియమిం చుకుని భర్తను చంపేసి ఏమీ ఎరగనట్లు నటించగా పోలీసుల విచారణలో బండారం రట్టయ్యింది. ఈ ఘటనలో ఐదేళ్ల లోపు వున్న ఈ దంపతుల ఇద్దరు పిల్లలు అ నాథలయ్యారు. దీని తరువాత నిజామాబాద్ జిల్లా బాన్సువాడలో విఠల్ రెడ్డి అనే రైతును అతని భార్య కాశవ్వ ప్రియుడితో కలిసి హత్య చేసింది. ఈ దంపతులకు ముగ్గురు అమ్మాయిలు కాగా ఒకరికి వివాహం జరిగింది, మరో ఇద్దరిరి వివాహం కుదిరిన దశలో తల్లి ఇలాంటి నీచానికి దిగింది. ఈ ఘటన తరువాత విఠల్ రెడ్డి కుటుంబం పరువు ప్రతిష్టలు ఊళ్లో మంటకలిశాయి. దీని తరువాత తాజాగా సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో రచిత అనే మహిళ ప్రియుడి మోజులో 12, 10, ఎనిమిదే ళ్ల ముగ్గురు పిల్లలను గొంతు నులిమి చంపేసింది. ఈ కేసులో ట్విస్ట్ ఏమిటంటే రజిత కంటే ఆమె భర్త 20 ఏళ్ల పెద్దవాడు. మొదటి భార్య చనిపోవడంతో రజితను రె ండవ వివాహం చేసుకున్నాడు. వీరికి పెళ్లయి 14 ఏళ్లయ్యింది. 15 ఏళ్ల క్రితం పదవ తరగతి చదివిన వారు గెట్ టు గెదర్ పార్టీ చేసుకుంటే నాటి స్నేహితుడు కలవ గానే అతనితో గతంలో వున్న పాత జ్ఞాపకాలను నెమరువేసుకుని అతనితోనే కలిసి జీవించాలని అనుకుంది. దీని తరువాత ప్రియుడు చెప్పినట్లు ముగ్గురు పిల్లలను రజి త చంపేసింది. తరువాత భర్తను హత్య చేసేందుకు అన్నంలో విషం కలిపింది. అయితే ఆ అన్నం అతను తినక పోవడంతో బతికిపోయాడు. దీని తరువాత తనకు ఫు డ్ పాయిజన్ అయ్యిందని నాటకం ఆడింది. అయితే పోలీసుల విచారణలో అన్ని విషయాలు వెలుగు చూడడంతో ప్రియుడితో కలిసి కటకటాల పాలయ్యింది. అంతకు ముందు జరిగిన మూడు ఘటనల్లోనూ నిందితులు అరెస్టయ్యారు. ఇక ఈ ఘటనలతో పాటు వరంగల్ జిల్లా నర్సం పేట్‌లో బ్యాంకు ఉద్యోగి ధరావత్ సుమన్‌పై జరి గిన హత్యా యత్నం కేసును పోలీసులు చేధించారు.



# వికసిత్ భారత్ దిశగా ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు

కొత్త పంబన్ బ్రిడ్జ్ – రామేశ్వరంలో నిర్మించిన భారతదేశపు మొట్టమొదటి నిలువుగా పైకి లేచే సముద్రం మీద బ్రిడ్జ్



**రాష్ట్రానికి సగర్వంగా సమర్పిస్తున్నాం**

## కొత్త పంబన్ బ్రిడ్జ్

- 2.08 కి.మీ. పొడవైన ఈ బ్రిడ్జ్ ద్వారా ప్రతి సంవత్సరం రామేశ్వరం సందర్శించే 25 లక్షల మంది పర్యాటకులకు ప్రయోజనం లభిస్తుంది
- అత్యాధునిక మెటీరియల్ మరియు తుప్పు-పట్టని సాంకేతికతతో నిర్మించబడింది
- 72.5 మీ. లిఫ్ట్ స్పాన్‌తో 17 మీ. అత్యధిక క్లియరెన్స్ అందించడం ద్వారా భారీ నౌకల ప్రయాణానికి అనుమతించి, సముద్ర కనెక్టివిటీపెంచుతుంది
- స్థానిక పర్యాటకానికి మరియు సోషియో-ఎకానమీ అభివృద్ధికి తోడ్పడుతుంది

**NH-332 మీద విల్లుపురం-పుదుచ్చేరి సెక్షన్‌లో 4-లైన్ల నిర్మాణం..**
**NH-32 మీద పూండియాకుప్పం-సట్టనాథపురం సెక్షన్‌లో 4-లైన్ల నిర్మాణం.**
**NH-36 మీద చోళపురం-తంజావూర్ సెక్షన్‌లో 4-లైన్ల నిర్మాణం.**

- విశాలమైన రోడ్లతో ట్రాఫిక్ లేని ప్రయాణంతో పాటు ప్రయాణ సమయం మరియు ఇంధన ఖర్చులు తగ్గుతాయి
- ప్రధాన పోర్టులు మరియు కీలక తీరప్రాంత జిల్లాల మధ్య అనుసంధానం పటిష్టమవుతుంది

**జెండా ఊపి ప్రారంభించేవారు**

## రామేశ్వరం మరియు తాంబరం (చెన్నై) మధ్య కొత్త రైలు

- తమిళనాడులోని డెల్టా ప్రాంతంలో కనెక్టివిటీ మెరుగవుతుంది, స్థానిక ఆర్థిక వ్యవస్థలు వృద్ధి చెందుతాయి
- మతపరమైన మరియు పర్యాటక గమ్యాలకు ప్రయాణ సదుపాయం మెరుగవుతుంది

**పునాది రాయి వేసి, ప్రారంభించేవారు**

## వాలాజాపేట/రాణీపేట-తమిళనాడు/ఆంధ్రప్రదేశ్ సరిహద్దులోని NH-40 సెక్షన్లో 4-లైన్ల నిర్మాణం

- ఆధ్యాత్మిక మరియు మెట్రోపాలిటన్ నగరాల మధ్య వేగవంతమైన రోడ్డు కనెక్టివిటీ
- యాత్రికులు, పర్యాటకులు మరియు రోజువారీ ప్రయాణీకుల కోసం డైరెక్ట్ ప్రయాణ ఎంపిక

**రాష్ట్రానికి సమర్పిస్తున్నారు మరియు రూ.8500 కోట్ల విలువైన ప్రాజెక్టుల ప్రారంభానికి పునాదిరాయి వేస్తున్నారు**

# నరేంద్ర మోడీ

ప్రధాన మంత్రి

**కార్యక్రమంలో పాల్గొనే అతిథులు**

**ఆర్.ఎన్. రవి**
గవర్నర్, తమిళనాడు

**ఎం.కె. స్టాలిన్**
ముఖ్యమంత్రి, తమిళనాడు

**నితిన్ జైరామ్ గడ్కరీ**
కేంద్ర రోడ్డు రవాణా మరియు హైవేల శాఖ మంత్రి


**అశ్వినీ వైష్ణవ్**
రైల్వేలు, సమాచార మరియు ప్రసార మరియు ఎలక్ట్రానిక్స్ మరియు సమాచారా సాంకేతికత శాఖ మంత్రి

**Dr.L.మురుగన్**
కేంద్ర సమాచార మరియు ప్రసార మరియు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి

**తంగమ్ తెన్నరసు**
ఫైనాన్స్ మరియు పర్యావరణ మార్పు శాఖ మంత్రి, తమిళనాడు ప్రభుత్వం

**ఆర్. ఎస్. రాజకన్నప్పన్**
మిల్క్ అండ్ డయిరీ డెవలప్‌మెంట్‌శాఖ మంత్రి, తమిళనాడు ప్రభుత్వం

ఆదివారం 6 ఏప్రిల్, 2025 | రామేశ్వరం, తమిళనాడు | మధ్యాహ్నం 12.45 గం.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.